# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారం, డిసెంబరు 15, 2010

13 వ శా. స. VI సమావేశం, వాల్యూం -- VIII నంబరు -- 5

శక సంవత్సరం – 1932, అగ్రహాయణం – 24

## WEDNESDAY, THE 15th DECEMBER, 2010

**13 L.A. VI SESSION, VOL—VIII No. - 5**

***24 - Agrahayan, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ పి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్<br>శ్రీ ఎల్. తిరుమలరావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయరాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామనరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ : )

(6వ సమావేశము : ఐదవ రోజు)

బుధవారం, డిసెంబరు 15, 2010

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. సభా కార్యక్రమం

నిబంధన 365 గురించి ప్రస్తావన

3. సభా కార్యక్రమం

ప్రశ్నోత్తరాల సమయం వాయిదా గురించి

4. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం –1)

5. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

6. ప్రభుత్వ బిల్లు

2010, ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంత బోర్డు బిల్లు (ప్రతిపాదించబడినది)

7. సంతాప ప్రతిపాదనలు

8. లఘుచర్చ

ఇటీవలి వరదలు, భారీ వర్షాల మూలంగా రైతులు ఎదుర్కొన్న సమస్యల గురించి

9. లఘుచర్చ

ఇటీవలి వరదలు, భారీ వర్షాల మూలంగా రైతులు ఎదుర్కొన్న సమస్యల గురించి (కొనసాగింపు)

-----------

ఉ.9.00

## (సభ ఉ. 9.00 గంటలకు సమావేశమైనది)

## ( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.DEPUTY SPEAKER: I have received Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Smt. B.Sobha Nagi Reddy garu and others regarding the need to reduce the increase in sales tax on petrol and diesel is disallowed.

2. Adjournment Motion given notice of by Sri G.Mallesh garu and others regarding need to release the life prisoners on the eve of Republic day is disallowed.

3. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding the need to discuss on the hike in prices of petrol and essential commodities is disallowed.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): పెట్రోల్, డీజల్‌పై ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అలవ్ చేయండి సార్. చాలా ముఖ్యమైనది.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (నగరి): రైతు సమస్యలపై చర్చను కొనసాగించండి. నిన్న అసంపూర్తిగా చర్చ ముగిసింది.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి) : రైతులు సమస్యలతో చనిపోతున్నారు. కాబట్టి రైతు సమస్యలపై చర్చను కొనసాగించండి.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి(వనపర్తి): రైతు సమస్యలపై చర్చ జరగకపోవడం చాలా దారుణం సార్. ప్రస్తావిస్తున్న ప్రతిపక్షపార్టీల గొంతులను నొక్కుతోందీ ప్రభుత్వం సార్.

(ప్రతిపక్షపార్టీ సభ్యులైన సర్వశ్రీ పి.అశోక్ గజపతి రాజు, గాలి ముద్దుకృష్ణమ నాయుడు, మోత్కుపల్లి నర్సింహులు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, కె.ఇ.ప్రభాకర్, పి.మహేందర్‌రెడ్డి, కె. హరీశ్వర్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరియు తదితరులు, రైతు సమస్యలపై చర్చను కొనసాగించాలని, క్వశ్చన్ అవర్‌ను పోస్ట్‌పోన్ చేయాలని నినాదాలు చేశారు).

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please, ఒక నిమిషం చెప్పేది వినండి. ఏమిటంటే, If all of you are unanimous in your opinion that we should suspend the Question Hour, you have the power. The Chair normally does not have the power. There has to be unanimity in the House for suspension of Rule No. 38. ఈ సమావేశాల్లో ఒకరోజు కూడా మనం క్వశ్చన్ అవర్‌ను జరుపుకోలేదు కాబట్టి, strictly we will take up the Question Hour and let's finish the Question Hour in an hour. But the choice is yours.

(అంతరాయం)

I can take the opinion of all the Floor Leaders. If all of you are unanimous in your opinion that we should suspend the Question Hour, then I can make a decision. Now, I will take the opinion of Floor Leaders. తీసుకున్నాక నా నిర్ణయం చెబుతాను. కిషన్ రెడ్డి గారు చెప్పండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. సామాన్య మానవునిపై పెనుభారం పడుతోంది. దానివల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడాపెరిగేటటువంటి అవకాశం వుంది. కాబట్టి ప్రభుత్వం తరఫున ఒక స్టేట్‌మెంట్‌ను సభకు ఇప్పించండి. అంతేగాకుండా ప్రభుత్వం పెంచిన ధరలపై మరల సేల్స్ ట్యాక్స్‌ను కూడా సామాన్యునిపై వేస్తోంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు తమ స్థానాల్లో నిలబడి క్వశ్చన్ అవర్‌ను పోస్ట్‌పోన్ చేసి రైతు సమస్యలపై చర్చను కొనసాగించాలని కోరారు).

MR.DEPUTY SPEAKER: Yes, all the adjournment motions are disallowed. దయచేసి కూర్చోండి. Please sit down. I have disallowed the adjournment motions. దయచేసి కూర్చోండి. అశోక్ గజపతి రాజు గారు, give your opinion on the point as to whether we should take up the Question Hour or not?

(అంతరాయం)

శ్రీ పి.అశోక్ గజపతి రాజు(విజయనగరం) : సార్, రైతు సమస్యలకు ఒక ప్రాధాన్యత రావాలనే ఉద్దేశంతో మొదటి రోజున జరిగిన బి.ఎ.సి.లో తమరికి మా ఓపీనియన్‌ను ఎక్స్‌ప్రెస్ చేశాం. క్వశ్చన్ అవర్‌ను పోస్ట్‌పోన్ చేసి రైతు సమస్యలను చర్చకు తీసుకోమని చెప్పాం. అయితే కొన్నాళ్లు అసెంబ్లీ నడిచింది. కొన్నాళ్లు నడవలేక పోయింది. అయితే రైతు సమస్యలకు ప్రాధాన్యత రావాలంటే క్వశ్చన్ అవర్‌ను వెనక్కి వేస్తే బాగుంటుందనేది. That's our request and that is our demand Sir. So, it will be in the fitness of things to bring the farmers' problems to the fore.

MR. DEPUTY SPEAKER: Kanna Babu garu from the P.R.P. whether we should have Question Hour or not మాట్లాడతారా? చిరంజీవి గారు మీరు మాట్లాడతారా?

శ్రీ కె.చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, క్వశ్చన్ అవర్ అనేది లేకుండా సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజున రైతు సమస్యలను ప్రస్తావించి దానిపైన చర్చను పెడదామనుకున్నాం. కానీ, రెండు, మూడు రోజుల నుంచి సభ సజావుగా జరగలేదు. ఆఖరికి ఈరోజు కూడా క్వశ్చన్ అవర్ లేకుండా రైతు సమస్యలతో

పాటు ఎన్నో ప్రజా సమస్యలను కూడా సభలో ప్రస్తావించి ప్రభుత్వం ద్వారా సమాధానాలు రాబట్టాలనే దిశగా చాలా మంది గౌరవ సభ్యులు ఉన్నారు. మనకు అన్ని సమస్యలకు కూడా పరిష్కారం కావాలి. వాటికి సమాధానాలను ప్రభుత్వం ద్వారా రాబట్టాలి. కాబట్టి క్వశ్చన్ అవర్ అనేది ఉండాలని మేము అనుకుంటూ, అదే విధంగా రైతుల సమస్యల మీద ప్రభుత్వం ఇచ్చే సమాధానాన్ని బట్టి ఆ తరువాత దానిమీద మా యొక్క స్పందన కూడా ఉంటుంది. కాబట్టి అన్నీ సజావుగా జరగాలని కోరుకుంటున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు(సిద్ధిపేట): అధ్యక్షా, క్వశ్చన్ అవర్ లేకుండా ప్రధానంగా రైతు సమస్యలనే చర్చకు తీసుకోవాలని మా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

## సభా కార్యక్రమం

## నిబంధన 365 గురించి ప్రస్తావన

SRI AKBARUDDIN OWAISI (Chabdrayanagutta): Sir on this, I will air my view later on. But one thing which I want to bring to your kind notice is about the yesterday's incident that has happened in this House.

MR.DEPUTY SPEAKER: On that, we will come back.

SRI AKBARUDDIN OWAISI: I just want to quote the rules.

MR.DEPUTY SPEAKER: Like most of us have felt, we shall have a meeting on that.

SRI AKBARUDDIN OWAISI: I just want to quote one rule and I want a ruling on that.

MR.DEPUTY SPEAKER: Mr.Owaisi, what I am saying is that we will definitely sit down and talk about that. But now, it is specifically on question hour.

SRI AKBARUDDIN OWAISI: I would like to bring to your notice one thing Sir. It is a matter of dignity of the House. You have to come to the rescue of this House.

MR.DEPUTY SPEAKER: We will come back.

SRI AKBARUDDIN OWAISI: I will leave it to your wisdom to decide. But as a responsible legislator, it is my responsibility to bring it to your notice. Later on, it is your decision. I just want one clarification. I would like to quote Rule 365 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

***Rule 365:***

"When a Member deliberately causes damage to the property of the House, the value thereof as determined by the Speaker or an Officer authorised by him shall be recovered from the Member."

Sir, I would like to know as to whether you are going to act upon this rule because yesterday we have seen that deliberately the suspended Members were

kicking the benches and the chairs have been broken and mikes were pulled. If such a thing happens and we are going to ignore it and keep quiet, it is really very sad Sir. I humbly submit to you Sir to kindly prepare the list of all those Members who deliberately damaged the property of this House and the amounts should be recovered from them and not only that, for the yesterday's behaviour those Members should be suspended for the remaining days of the Session also.

(అంతరాయం)

## సభా కార్యక్రమం

## ప్రశ్నోత్తరాల సమయం వాయిదా గురించి

శ్రీ కె.సాంబశివరావు(కొత్తగూడెం): సార్, అసెంబ్లీ సమావేశ కాలాన్ని ఆరు రోజులకే పరిమితం చేయడమనేది అప్రజాస్వామిక చర్య. అందువల్లే సమయం అతి తక్కువగా ఉన్న కారణానే ప్రజా సమస్యలపై చర్చించే సమయం లేక ఈ ఇబ్బందులు రావడమనేది జరిగింది. ఈ గొడవలు జరగడానికి అదే ప్రధాన కారణం. ఈ సందర్భంగా పాలక పక్షంగా వున్నటువంటి ఈ ప్రక్కన కూర్చొన్నవారిపైన అత్యంత బాధ్యతాయుతంగా ఉండవల్సిన బాధ్యత వారిపైన ఉంది. మీరు స్పీకర్‌గా ఎంత ఓపికగా వున్నప్పటికి కూడా స్పీకర్‌గా మీ పాత్రలో సభకు మీరు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికి కూడా ప్రతిపక్షాలు ఏమైనా ఆవేశంతో, ఆవేదనతో ఆందోళన చేసిన, బాధను వ్యక్తం చేసిన, లేదా ఆవేశంతో ప్రజా సమస్యలపట్ల తీవ్రంగా స్పందించినా ఆ విధంగా వాళ్లను అకామడేట్ చేసుకోవాల్సిన అవకాశం, బాధ్యత పాలక పక్షానికి ఉంది. అలాగాకుండా వాళ్లు ఆవేశపడితే మేము కూడా ఆవేశపడతామనే చెప్పే పద్ధతులతో ఒకరిపై ఒకరు మాట్లాడుకోవడం వల్ల ఇక్కడ సభలో కూర్చొన్న సభ్యులందరు కూడా అక్కడ ప్రజల్లో అవమానానికి గురికావాల్సి వస్తోంది. ఈ బ్యాక్ గ్రౌండ్‌లో ఇవాళ మీరు అడుగుతున్న ప్రశ్నపై క్వశ్చన్ అవర్ వుండాలా, వద్ద అనే విషయమై, సమయం అతి తక్కువగా ఇచ్చారు, కేవలం ఆరు రోజులే సమయం ఇచ్చారు కాబట్టి రైతాంగం సమస్యలపై తీవ్ర స్థాయిలో చర్చించడానికి అవకాశం లభించలేదు కాబట్టి ఖచ్చితంగా ఇవాళ, రేపు కూడా క్వశ్చన్ అవర్‌ను పోస్ట్‌పోన్‌చేసి రైతు సమస్యలపై చర్చను కొనసాగించాలనేదే మా ఓపినీయన్.

ఉ.9.10

అసెంబ్లీలో కూర్చొన్న అందరు సభ్యులకు ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తున్నాయి. ఆరు రోజుల పాటే సభ నడపడానికి నిశ్చయించారు. మీరు సమయం అతి తక్కువ ఇచ్చారు.. కాబట్టి, రైతాంగ సమస్యలపైన తీవ్ర స్థాయిలో చర్చించడానికి అవకాశం లేదు. కాబట్టి, ఈ రోజు క్వశ్చన్ అవర్‌ని సస్పెండ్‌చేసి రైతాంగ సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. నిన్న జరిగిన సంఘటన....

MR.DY.SPEAKER : I will give an opportunity for all the Members one more time. మీరు ఓపిక పట్టండి.

శ్రీ కె. సాంబశివరావు :(మైక్ లేకుండా ప్రస్తావించారు) : మేము నిన్న డెమాక్రెటిక్ మ్యానర్‌లో అడగడానికి వస్తే అవమానకరంగా మీరు మాట్లాడారు. వారు అప్రజాస్వామికంగా ఆందోళనచేస్తున్నప్పుడు మీరు సభ్యులందర్ని కన్‌విన్స్ చేయాలి. వినకపోతే సస్పెండ్ చేసే అధికారం మీకు ఉంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, శీతాకాల సమావేశాలను మనం ఆరు రోజులు మాత్రమే నిర్వహించుకొంటున్నాం. ప్రజలకు సంబంధించిన అనేక అంశాలు చర్చకు రావాల్సి ఉంది. రాష్ట్రంలో అనేక రకాలైన సమస్యలు ఉన్నాయి. సమస్యల గురించి మేము ఇక్కడ ప్రస్తావించకపోతే మరెక్కడ ప్రస్తావించాలని అడుగుతున్నాను. ప్రభుత్వం ఎక్కడా సరిగా పనిచేయడం లేదు. ప్రభుత్వం ఉందో లేదో అన్న అనుమానం గత రెండు సంవత్సరాల నుండి మనం వ్యక్తం చేస్తున్నాం. ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రతి రోజూ తీసేస్తే ఇబ్బందౌతుంది. ఖచ్చితంగా క్వశ్చన్ అవర్ పెట్టండి. ప్రశ్నలన్నింటినీ పూర్తి చేసి, వీలైతే రాత్రి వరకు సమావేశాన్ని జరిపి రైతాంగ సమస్యలపై చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, ఇప్పటికే చాలా సమయం వృధా అయింది. క్వశ్చన్ అవర్‌ని క్యాన్సిల్ చేసి రైతాంగ సమస్యలపై మనం చర్చిద్దాం. రైతాంగ సమస్యల విషయం తీసుకోకుండా మరో సబ్జక్ట్ చేపట్టవద్దని తెలియజేస్తున్నాను. పాలక, ప్రతిపక్ష సభ్యులకు మనవి చేసేదేమంటే, సబ్జక్ట్ డీవియేట్ కాకుండా, రైతులకు న్యాయం చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఏ రకంగా రైతులను ఆదుకోవాలి, అనే సబ్జక్ట్‌కే పరిమితమై మాట్లాడ్డం మంచిదని తెలియజేస్తున్నాను. గతంలో వారి ప్రభుత్వం ఉండగా ఏం చేశారు, ప్రస్తుతం ఏమి చేస్తున్నారన్న ఆరోపణలు, ప్రత్యారోపణలు లేకుండా రైతుల సమస్యలపై చర్చించాలని కోరుతున్నాను. ప్రభుత్వం రైతులను ఆదుకొనే విధంగా, వారికి సరైన న్యాయం చేసే విధంగా ముందుకు వచ్చి సరైన నిర్ణయాలను ప్రకటిస్తారని ఆశిస్తున్నాను.

డా. జయప్రకాష్‌నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ఈ సభ నుండి వస్తుంది. సభ విశ్వాసం ఉన్నంత వరకే ప్రభుత్వం సభకి జవాబుదారిగా ఉంటుంది. ఈ సభకి జవాబుదారితనం ఉండాలంటే, ప్రభుత్వాన్ని, ఈ సభని శాసించాలంటే నాలుగే మార్గాలు ఉన్నాయి. ఒకటి, క్వశ్చన్ అవర్. అది సాక్రోశ్యాంక్ట్. రెండవది, బడ్జెట్. బడ్జెట్ చర్చలు అందుకే ప్రాధాన్యతను సంతరించుకొంటాయి. మూడవది, శాసన నిర్మాణం. ఈ సభ శాసనాలను చేయక పోతే ప్రభుత్వం నడవడమే కష్టమౌతుంది. నాలుగవది, అవిశ్వాస తీర్మానం. ప్రభుత్వంపై విశ్వాసం లేకపోతే, దింపేయాలి. కాబట్టి ఈ నాలుగింటి తరువాత మిగతా అంశాలపై ఆలోచించాలి. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలన్నా, జవాబుదారిగా ఉండాలన్నా క్వశ్చన్ అవర్ ఈజ్ శ్యాక్రోశ్యాంక్ట్. ఇప్పటికే నాలుగు రోజుల విలువైన సభా సమయాన్ని కోల్పోయాం. నిన్న మాత్రం క్వశ్చన్ అవర్‌ని తీసేయమని చెప్పాం. రైతుల సమస్యలపై ఒక్క రోజు చర్చించాలని అనుకొన్నాం. కానీ నాలుగు రోజులు అయిపోయింది. రైతుల విషయం చాలా కీలకమైంది. దాంట్లో అనుమానం లేదు. ఈ రోజు ప్రశ్నోత్తరాలపై చర్చించిన తరువాత కూడా మూడు గంటల సమయం ఉంటుంది. ఇప్పటికే మూడు ప్రధాన పార్టీల వారు వారి వారి ప్రసంగాలు ముగించారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు వారి వారి అభిప్రాయలు ఇప్పటికే చెప్పారు. అలాగే, పి.ఆర్.పి. మరియు కాంగ్రెస్ పార్టీ వారు కూడా మాట్లాడారు. వ్యవసాయ రంగంలో సమస్యలు చాలా తీవ్రమైనవి. లోతైనవి. సవివరంగా చర్చించాలి. దానికి సరైన సమయం ఉంది. మీరు మూడు గంటల సమయాన్ని ఇచ్చినా, ఇంకా ఆరు గంటల సమయం చర్చించడానికి ఉంది. అవసరమైతే సభా సమయాన్ని మరింత సేపు పొడిగించుకోవచ్చు. ఖచ్చితంగా ప్రశ్నోత్తరాల సమయం ఉండాల్సిందే అని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబు(శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి): అధ్యక్షా, రైతుల సమస్యల విషయంలో సభ్యుల ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏకీభవిస్తోంది. రైతు సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరించాలని మా అధికార యంత్రాంగం పనిచేస్తోంది. రైతుల సమస్యలతోబాటు, రాష్ట్రంలో ఉన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రశ్నల రూపంలో అన్ని పార్టీలకు చెందిన శాసన సభ్యులు తెచ్చేందుకు ప్రయత్నించారు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : అధ్యక్షా, సభలో ఐదుగురు మంత్రులు, పది మంది కాంగ్రేస్‌పార్టీకి చెందిన ఎమ్.ఎల్.ఏ.లు మాత్రమే ఉన్నారు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, కౌన్సిల్ సమావేశాలు కూడా జరుగుతున్నాయి. వారు సీనియస్ సభ్యులు. ఏ విధంగా సభా కార్యక్రమాలు నడుస్తాయో వారికి తెలుసు. క్వశ్చన్ వేసిన వారు సభలో ఉంటారు. క్వశ్చన్స్‌కి సంబంధించిన సమాధానాలు చెప్పడానికి మంత్రులు సభలో ఉంటారు. ఇతర శాఖల మంత్రులు అఫీషియల్ రెవ్యూలపైన ఉంటారు. వారు కూడా మంత్రిగా చేశారు. వారికి తెలియనివి కాదు. క్వశ్చన్ అవర్‌ని సస్పెండ్ చేయరాదన్నది జనరల్ మూడ్ ఆఫ్ ది హౌస్‌గా ఉంది. ఈ రోజు పట్టింపులకు పోకుండా, సభా సమయాన్ని వృధా చేయకుండా చూడాలి. ఇప్పటికే 20 ని.లు గడిచిపోయింది. మీకుచిత్త శుద్ధే ఉంటే ఈపాటికే క్వశ్చన్స్ ద్వారా మూడు ప్రశ్నలకు మా నుండి సమాధానలను మీరు రాబట్టగలిగేవారు. ఆ అవకాశం కూడా ఉపయోగించుకోవడం లేదు. ఈనాడు ప్రభుత్వం చేపట్టాల్సిన అనేక కార్యక్రమాల విషయంలో ప్రతిపక్షాలకు సంబంధించిన సభ్యులు ప్రభుత్వం నుండి జవాబు తీసుకోవాల్సిన అవసరం ఉండేది. కానీ ఆ అవకాశం కూడా వారు ఉపయోగించుకోవడం లేదు. జయప్రకాష్‌నారాయణ్ గారు చెప్పినట్లు, క్వశ్చన్ అవర్ ఈజ్ శాక్రోశాంక్ట్. ఈ విషయంలో మా గౌరవ సభ్యుల పక్షాన నేను కూడా అప్పీల్ చేస్తున్నాను. ఇప్పుడు క్వశ్చన్ అవర్ తీసుకొందాము. ప్రశ్నోత్తరాల సమయాన్ని కరెక్టుగా పది గంటలకు క్లోజ్ చేసి, అనంతరం రైతుల సమస్యలపై చర్చను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం) :అధ్యక్షా, రైతుల సమస్యలపై బి.ఏ.సి.లో మేము స్పష్టంగా డిమాండ్ చేశాం. అలాగే అధికార పక్షం కూడా ఆ రోజు రైతుల సమస్యలపై చర్చించడానికి అభ్యంతరం లేదని చెప్పింది. క్వశ్చన్ అవర్ లేకుండానే మీరు డెరెక్టుగా చర్చించడానికే ఒప్పుకొన్నారు. ఇక సభలోకి వచ్చిన తరువాత, విద్యార్థులపై పెట్టిన కేసుల విషయం ప్రస్తావనకు వచ్చింది. మేము సహకరించాలన్న ఉద్దేశ్యంతో చర్చకు పట్టుపట్టాం.. దానికి మూడు రోజుల సమయం పట్టింది.

ఉ.9.20

నాలుగవ రోజున పదకొండు పన్నెండు గంటల సమయంలో మీరు ఆ ఇస్యూను తీసుకున్నారు. మేం మాట్లాడాము. సాయంత్రం మీరు రెగ్యులర్ బిజినెస్ తీసుకున్నారు. ఇక్కడ మనం ఆలోచించాల్సింది రెగ్యులర్ బిజినెస్ ఏవైతే జరిగాయో అవి పోస్ట్‌పోన్‌మెంట్ /వాయిదా వేసుకోవడానికి అవకాశముండే బిజినెస్సే తప్ప అత్యవసరంగా ఏదో ప్రభుత్వానికి ప్రమాదమొచ్చే పరిస్థితి లేదు. మైక్రో ఫైనాన్స్ ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. అది కొనసాగుతోంది. అమలులో ఉంది. కావాలంటే ఎక్స్‌టెండ్ చేసుకోవచ్చు. ఇవన్నీ ఉన్నాయి. ఇక్కడ మేం అదే డిమాండ్ చేశాం. చర్చను మేం సీరియస్‌గా తీసుకొని ముగ్గురం మాట్లాడాము. మొత్తం ఈ ఇస్యూపై దిగులుగా చూస్తున్నారు. చాలా బాధపడుతూ ఆందోళనతో, ఆవేదనతో, నిరాశానిస్పృహలతో కొట్టుమిట్టాడుతూ

ఈ హౌస్ పైపు చూస్తున్నారు. ఇంకొకపక్క ఆలోచిస్తే ..... ఒకటీ రెండూ కాదు అధ్యక్షా, చాలామంది..... ఆగిన కొలు రైతుల గుండెలు.... ఒకే రోజు ఎనిమిది మంది ఆత్మహత్య చేసుకున్నారు. హార్ట్ అటాక్‌తో చనిపోతున్నారు. ఎందుకంటున్నానంటే ఈ రోజు ఎమ్ఎస్‌పి రావడం లేదు. ధాన్యం బాగా తడిసిపోయింది. మొలక వచ్చింది. ఎన్యుమరేషన్ సరిగా తీసుకోవడం లేదు. అధ్యక్షా, ఈ విషయాలు మనం మాట్లాడకపోతే చాలా బాధాకరంగా ఉంటుంది. ఈ రోజు చాలా మంది తెలంగాణా ప్రాంతంలోని రైతులు పోయిన సంవత్సరం రు. 1600లకు బిపిటి ధాన్యం అమ్మితే ఈ సంవత్సరం రు. 900లకు అమ్మారు. ఎంత ఆవేదన ఉంటుందో మనం అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఇక్కడ ఒక విషయం మీ దృష్టికి తీసుకొస్తున్నాము. మనందరం రాజ్యాంగ పరిధిలో పని చేస్తున్నాము. పార్లమెంటులో టూజీ స్పెక్ట్రమ్‌పై వన్ మంత్ చేశారు. అయినా ఏ మాత్రం జరిగిన పరిస్థితి లేదు. కర్నాటకలో బీజేపీ గవర్నమెంటు ఉంది. అక్కడ గనులకు సంబంధించిన అంశంపై ఐదు రోజుల పాటు కాంగ్రెస్ సభ్యులు హౌస్‌లో పట్టు పడుతున్నారు. ఇక్కడ పార్టీ పేరు కూడా చెప్పాల్సిన అవసరముంది. నిన్న ఒరిస్సాలో....... మీరు కూడా టీవీల్లో చూసి ఉంటారు...... ఒక ఇస్యూ గురించి పోడియం మీద ఉండే స్పీకర్ డెస్క్ మీద స్పీకర్ ఉండగానే పడుకున్నారు. ఒక్కొక్క పార్టీ విధానం ఒక్కొక్క రాష్ట్రంలో ఒకే విధంగా ఉండదు. మీకు గాని మాకు గానీ రాజ్యాంగపరంగా చట్టబద్ధమైన హక్కులొస్తాయి. ఒవైసీ గారు చాలా బాగా చెప్పారు. ఐ అప్రీషియేట్ హిమ్. మీ ద్వారా నేను ఒవైసి గారిని అడుగుతున్నాను. మీరే చెప్పండి ఒవైసి గారూ, అక్కడ ఒరిస్సాలో వాళ్లు చేయడం రైట్.... ఇక్కడ మేం చేయడం తప్పు...... కర్నాటకలో వాళ్లు చేయడం రైట్...... ఇక్కడ మేం చేయడం తప్పు. పార్లమెంటులో టూజీ స్పెక్ట్రమ్ పైన ఒక నెల చేసిన తరువాత నేను మీ ద్వారా వారినడిగేది ప్రజా స్వామ్యంలో ఒక ఇస్యూ వచ్చినప్పుడు ప్రజలకు కలిగే ఇబ్బందుల్ని బట్టి ప్రవర్తిస్తాము తప్ప మాకు వ్యక్తిగత అజెండా ఏముంటుంది అధ్యక్షా? ఈ హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ వారికి గాని, మాకు గానీ వ్యక్తిగత అజెండా ఏదైనా ఉంటే బయట డిసైడ్ చేసుకుంటాము. ఏదైనా ఉంటే అక్కడ మాట్లాడుకుంటాము. ఇక్కడ అవసరం లేదు. ప్రజా సమస్యలు వచ్చినప్పుడు మేం గవర్నమెంటుపైన ఒత్తిడి తీసుకురావడానికి అనేక విధాలుగా ప్రయత్నం చేస్తాము.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం మీకు చెప్పాలి. ఈ ఇస్యూ గురించి హౌస్‌లో చర్చకు రాకపోతే ఒక రోజు మేమందరం కూడా గన్ పార్క్ దగ్గర ధర్నా చేశాము. రెండవ రోజు ఎన్టీఆర్ ఘాట్ నుంచి అసెంబ్లీ వరకు పాదయాత్ర చేశాము. మూడవ రోజు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం దగ్గర్నుంచి ధర్నా చేసుకుంటూ ఇక్కడకు వచ్చాము. ఈ ఇస్యూపైన రైతులంతా ఇక్కడికి వస్తే, వాళ్లని ఉన్నపళంగా మీరు అరెస్ట్ చేశారు. ఇది అసెంబ్లీ కాబట్టి వాళ్లు ఇక్కడకు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తారు. బాధలు చెప్పుకోవడానికే అసెంబ్లీ ఉంది తప్ప ఏదో మీకుఅధికారం ఉందని మార్షల్స్‌ను పిలిపించడానికి అసెంబ్లీ లేదు. వీళ్లకు ఏదైతే అధికారముందనుకుంటున్నారో అది ప్రజలు ఇచ్చిన అధికారం. ప్రజలు ఇచ్చిన అధికారం ప్రజలకోసం ఉపయోగించాలి తప్ప వ్యక్తిగత కక్షల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే మళ్లీ ఆ ప్రజలే నిర్ణయించుకుంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు క్వశ్చనవర్ టేకప్ చేయాలా వద్దా అనే దాన్ని గురించి మాట్లాడండి......

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: ఆ రోజు మమ్మల్ని ఎన్నో ఇబ్బందులు పెట్టారు. ఉదాహరణకు రైతులంతా ఇక్కడికి వచ్చారు. నాయకులు వచ్చారు. సరే లోపలికి రావడానికి పర్మిషన్ రాలేదు. మేం అక్కడికి

పోదామనుకున్నాము. అంతలోనే మా ఎమ్మెల్యేలను అరెస్ట్ చేశారు. మావాళ్లను ఎందుకు అరెస్ట్ చేశారని నేనడిగాను. నన్ను అరెస్ట్ చేసి తీసుకుపోయి గోషా మహల్ పోలీస్ స్టేషన్‌లో పెట్టారు.

(అది మీ కర్మ అన్న మాటలు అధికార పక్షం వైపు నుంచి వినిపించాయి)

ఎవరి కర్మో పబ్లిక్ డిసైడ్ చేస్తారు.నాకేమీ అబ్జెక్షన్ లేదు. ఈ రోజు నేను మిమ్మల్ని కోరేది ఒకటే. మీరు మూడ్ ఆఫ్‌ది హౌస్ అన్నారు. కావాలంటే ఓటింగ్ పెట్టండి. మాకేమీ అబ్జెక్షన్ లేదు. మూడ్ ఆఫ్ ది హౌస్ అలా ఉందని ఎవరైతే లెజిస్టేటివ్ అఫేర్స్ మినిస్టర్ చెప్పారో ఆయన అన్న మాట ప్రకారం చెప్పాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ, ఒక్క నిమిషం వినండి . The rule is very clear that question hour can be suspended only if the House unanimously agrees.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: నిర్ణయం మీదే అధ్యక్షా ......

MR.DEPUTY SPEAKER: What I can do is I will adjourn the House for ten minutes. I request all the Floor Leaders to come in. If all of them agree, absolutely I have no problem.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: మీరు అలాగే పిలవండి అధ్యక్షా .....

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అధ్యక్షా ......

MR.DEPUTY SPEAKER: Are you making an appeal for question hour?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి(రెవెన్యూశాఖామంత్రి): అధ్యక్షా, ఇప్పుడు క్వశ్చనవర్ తీసుకోవాలా వద్దా అనే దాని మీద మీరు అభిప్రాయం అడిగారు. చాలా మంది వారి వారి అభిప్రాయాలు చెప్పారు. అశోక్ గజపతి రాజు గారు కూడా మాట్లాడారు. అందరూ మాట్లాడిన తరువాత మీరు గౌరవ ప్రతిపక్షనాయకులకు అవకాశమిచ్చారు. ఇక్కడ మాకు అర్థమైనదేమిటంటే ఎంత డిఫెన్స్‌లో పడ్డారంటే వాళ్ల ప్రవర్తనను సమర్థించుకోవడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారు పాపం. అధ్యక్షా, పార్లమెంటులో బీజేపి వాళ్లకు స్ఫూర్తి. ఒరిస్సాలో కాంగ్రెస్ పార్టీ స్ఫూర్తి. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ స్ఫూర్తి. ఢిల్లీలో బీజేపి స్ఫూర్తి. ఒకప్పుడు ఎన్టీరామారావు గారు స్ఫూర్తి. నిన్నటి రోజున బల్లలు విరగ్గొడితే, మైకులిరగ్గొడితే, అద్దాలు పగలగొడితే, స్పీకర్ గారి మీద పేపర్లు చించి విసిరి వేస్తే అదీ స్ఫూర్తి. నాకు అర్థం కావడం లేదు. అసలు ఏమి మాట్లాడుతున్నారు? ఏమి మాట్లాడదలచుకున్నారు మీరు?

(తెలుగుదేశం పక్ష సభ్యులచే అంతరాయం)

MR.DEPUTY SPEAKER: I request all the Floor Leaders to come to my Chambers.

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 9.27 a.m. for ten minutes)

ఉ.10-20

( The House reassembled at 10-34 am. with the Hon'ble Deputy Speaker in the Chair.)

## సభా కార్యక్రమం

## ప్రశ్నోత్తరాల సమయం వాయిదా గురించి

( Interruptions)

SRI G. MUDDUKRISHNAMA NAIDU ( Without mike) Sir, It is already 10-30 a.m.

MR. DEPUTY SPEAKER: Please sit down. I have to inform the House that during the meeting of the Floor Leaders, we could not reach an unanimous decision whether we should have the Question Hour or not. So in order to move on the business of the House, we have only one option which is to have the questions postponed or deemed to have been answered.

So, with all your consent, we will move in that direction.

( Interruptions )

Unanimity has not come from across all the parties and we could not resolve the situation. I have only one choice.

Dr JAYAPRAKASH NARAYAN: Sir, I am on a Point of Order. Rule 38 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly says that " Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available for the asking and answering of questions."

ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమన్నది ట్రెజరీ బెంచెస్ యొక్క ప్రధాన బాధ్యత . ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలంటే, వాళ్లు చేస్తున్న తప్పులు బయటపెట్టాలంటే, విధానాలలో మార్పు రావాలంటే, ప్రభుత్వం ఈ సభకు జవాబుదారీగా ఉండాలంటే రాజ్యాంగం చెప్పినట్లుగా ప్రశ్నోత్తరాల సమయం అత్యంత కీలకమైనది. Unanimity లేదు కాబట్టి క్వశ్చన్ అవర్ వద్దంటే భారతదేశంలో ఏరోజు కూడా క్వశ్చన్ అవర్ జరగదు. నిర్ణయం మీరు తీసుకుంటే దానికి మేము పూర్తిగా శిరోధార్యంగా ఉంటాం, కానీ ఈ సాంప్రదాయం మంచిది కాదు. గంట సేపు జరిగే క్వశ్చన్ అవర్‌కి దాదాపు రెండు గంటల సేపు క్వశ్చన్ అవర్ జరగాలా వద్దా అని చర్చించుకున్నాం . చిన్న పిల్లల ఆటగా ఉందా? సభ నడిపించే తీరు ఇది కాదు అధ్యక్షా! చాలా ఆవేదనతో నేను ఈమాట చెబుతున్నాను. క్వశ్చన్ అవర్ జరపాలనుకుంటే గంటన్నరలో పది ప్రశ్నలు పూర్తి చేయవచ్చు. ఈప్రశ్నోత్తరాల సమయం ద్వారా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్రంలో కోట్లాది మంది ఆశిస్తుంటే, ఈరోజు మిత్రులు అక్బరుద్దీన్.. వందలాది మందికి అన్యాయం జరుగుతోందని వస్తే, కోటి మందికి మంచినీళ్ల

కోసం తెలంగాణా ప్రాంతంలో లక్ష ఎకరాలకు నీళ్లు రాకుండా అన్యాయం చేసి అసంబద్ధమైన పథకాన్ని హైదరాబాదు నగరానికి తీసుకొస్తుంటే దానికి ప్రత్యామ్నాయం కావాలని మేము ప్రశ్న వేస్తే – ఇలాంటి ప్రశ్నలన్నీ మీరు వాయిదా వేస్తే ఇక ఈ సభ ఎందుకు అధ్యక్షా?

MR. DEPUTY SPEAKER: J.P. garu, I completely sympathise with your feelings. All of us have tried.

డా . జయప్రకాశ్ నారాయణ్ః ఈ సభ ద్వారా నా ఆవేదనను చెప్పుకునే అవకాశం నాకు కావాలి అధ్యక్షా! ఎలాగూ ప్రశ్నలకు సమాధానాలు మీరు రానీయడం లేదు. ఇక్కడ చర్చ జరపడం కోసం సభ ఉన్నదా లేక చర్చలు లేకుండా ఏదో రకంగా అర్థాంతరంగా, గందరగోళంగా చేయడం కోసం సభ ఉన్నదా? ప్రజలను అవమానించడం కోసం సభ ఉన్నదా? అందుకోసమే ఎన్నికలు జరిగాయా? లేకపోతే ప్రజల సమస్యల మీద చర్చ కోసం సభ ఉన్నదా? ప్రభుత్వం మీద జవాబుదారీతనం ఉంచడం కోసం సభ ఉన్నదా? లేకపోతే ప్రభుత్వాన్ని వదలేయడం కోసం సభ ఉన్నదా? ప్రశ్నలకు సమాధానాలు చెప్పే అవసరం లేకపోతే మంత్రులకు చాలా సంతోషంగా ఉంటుంది, మంత్రులకు, అధికారులకు చాలా పండగ, చాలా హాయిగా ఉంటుంది. శాసనసభ సమావేశాలు ఇక అక్కర్లేదు. ఇప్పటికే మొక్కుబడిగా సమావేశాలు పెడుతున్నారు. కనీసం 140 రోజుల్లో ఒక్కసారైనా సమావేశాలు జరపాలని రాజ్యాంగంలో చెప్పారు కాబట్టి పెడుతున్నారే తప్ప, ఐదు రోజులకు, మూడు రోజులకు మొక్కుబడిగా పెడుతున్నారే తప్ప, ఈ సభ సభగా నడవడం లేదు. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయాన్ని తీసేస్తారు, రేపొద్దున బడ్జెట్ తీసేస్తారు లేకపోతే ఎల్లుండి చట్టాలను తీసేస్తారు, ఆవలెల్లుండి నో కాన్ఫిడెన్స్ మోషన్ తీసేస్తారు. ఇక సభ ఎందుకు అధ్యక్షా? సంఖ్యాబలం ఉందని ఆవిధంగా వ్యవహరిస్తే ఇక సభ్యులకు ఏమి బాధ్యతలు ఉంటాయి, సభ్యులకు అధికారమేముటుంది? సభలో ప్రజలకు ఎలా ప్రాతినిథ్యం వహిస్తారు? అందుచేత చాలా ఆవేదనపూర్వకంగా చెబుతున్నాను, తీవ్ర నిరసన తెలియజేస్తున్నాను. మీ నిర్ణయం శిరోధార్యం కాబట్టి పాటిస్తాం కానీ నిరసన మాత్రం చాలా తీవ్రంగా తెలియజేస్తున్నాను. కీలకమైన ప్రశ్నలున్నాయి. ఆ ప్రశ్నలకు ఈ సమావేశాలలోనే ఈవేళ కాకపోతే రేపైనా ఖచ్చితంగా సమాధానాలు ఇవ్వడానికి సమయం ఇస్తారని ఆశిస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker, Sir, The Rule clearly says that if there is an unanimity and if all the political parties are unanimous for the Question Hour not being taken up and then going up for any other debate, then only the Question Hour can be cancelled. Here few political parties raise for the Question Hour and few political parties raise for cancellation of the Question Hour.

Sir, we really do agree that farmers are in trouble, we need to debate on that and it is an important issue. There are two political parties in this House viz. M.I.M. and Lok Satta which want two of our questions to be taken up. As far as my question is concerned, my question is coming from 2007 and always it is getting either postponed or deemed to have been answered. For the last 3 days also, it is coming. To accommodate the mood of the House and particularly the Opposition, my humble submission to the Chair is that you are the final authority and if all the political parties agree, tomorrow we can take both of our questions as an S.N.Q. and at the same time, discussion on the flood can be continued. May I request you….

MR. DEPUTY SPEAKER: May I interrupt you here, in the B.A.C. on 9th of this month, we had decided that there will not be any S. N. Qs in this Session. If your request has to be acceded to , we have to definitely call for another B.A.C. and pass a resolution again. If all the parties agree, I have no objection.

SRI AKBARUDDIN OWAISI: We need not call for the B.A.C. You can just call for the opinion of the Political Parties straight away now itself. If all the political parties agree and say that we can have tomorrow one S.N.Q of M.I.M. and one S.N.Q. of Lok Satta, then the Chair can take up the S. N. Qs. At the same time, we can have the flood discussion also. I request all the Hon'ble Leaders of Opposition parties and the Minister for Legislative Affairs to come to the rescue of the House.

ఉ.10.40

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర)ః అధ్యక్షా, క్వశ్చన్ అవర్ ఉండాలా, లేదా అనేది గంటన్నర డిస్కస్ చేశాము. ఈ రోజు రైతుల సమస్యలపై వ ాట్లాడాలని, వారి సమస్యలన్నీ పరిష్కరించాలని సభలో సభ్యులందరూ ఆలోచిస్తున్నారు. సభా సాంప్రదాయాల ప్రకారం ట్రెజరీ బెంచెస్ సభ్యులే కాకుండా మిగతా రాజకీయ పార్టీలు కూడా క్వశ్చన్ అవర్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని, తరువాత రైతుల సమస్యల గురించి మాట్లాడాలని అందరం అనుకున్నాము. అలాగే బిఎసిలో డిస్కస్ చేశాము. క్వశ్చన్ అవర్‌లో అతి ముఖ్యమైనవి కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించి పోలవరం, ప్రాణహిత, చేవెళ్ల అనేది జాతీయ ప్రాజెక్టుగా తీసుకోవాలని , ఈ ప్రాంతంలో ఉన్న రైతుల కోసం, వారి అభివృద్ధి కోసం ఆ ప్రశ్నను డా.ఎన్.జనార్థన్‌రెడ్డిగారు అడిగారు. దాని ద్వారా ప్రభుత్వానికి కొంత సమాచారం వస్తే ఉపయోగపడుతుందనే ఆలోచన, ఆశ అందరికీ ఉంటుంది. ఇది కూడా రైతులకు సంబంధించిన అంశమే. క్వశ్చన్ అవర్‌లో ఉన్న వాటిని పూర్తి చేసుకుని తిరిగి రైతుల కోసం సమగ్రంగా చర్చించుకుందాము. రైతుల గురించి టిడిపి వారు మాట్లాడిన తరువాత సిపిఐ, సిపిఎమ్, పిఆర్‌పి మొదలైన అన్ని పార్టీల వారు మాట్లాడాలి. అందరికీ అవకాశం ఇవ్వాలి. క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుని ముందుకు వెళదాము.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం –1)

MR. DEPUTY SPEAKER: That is exactly what I am doing. I think the mood of the House is such that the Chair will make final decision. All the Questions except the Question Nos. 3243 and 3257 are deemed to have been answered. Q.Nos. 3243 and 3257, as per the request of the Hon'ble Members and the mood of the House, I will try to accommodate them for tomorrow's meeting.

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

1. A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 20009-2010, as required under Section 619-A of the Companies Act, 1956.

2. A copy in each of the Notifications issued in G.O.Ms.Nos. 1051, 881 & 882, Revenue (Excise-III) Department, dated 21.08.2008, 23.08.2010 & 21.08.2009 respectively and G.O.Ms.Nos. 629, 719, 1039, 117, 1070, 118,

225 452, 453 & 1315, Revenue (Excise-II) Department, dated 01.05.2008,, 05-06.2008, 18.08.2008, 05.02.2009, 15.10.2009, 06.02.2010, 20.03.2010,15.05.2010, 15.05.2010, & 25.10.2010 respectively, as required under Section 72(4) of the Andhra Pradesh Excise Act, 1968.

3. A copy of the Notification issued in G.O.Ms.No. 102, Industries & Commerce (Mines-I) Department, dated 28.09.2010, as required under Section 28(3) of Mines & Minerals (Regulation and Development) Act, 1957.

4. A copy of the Audit Report of the Andhra Pradesh Infrastructure Authority for the year 2009-2010, as required under Section 13(4) of the Andhra Pradesh Infrastructure Development Enabling (Terms and conditions etc. of the Member of the Infrastructure Authority) Rules, 2003.

## ప్రభుత్వ బిల్లు

**2010, ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంత బోర్డు**

**(ప్రతిపాదించబడినది)**

SRI KOMATIREDDY VENKAT REDDY (MINISTER FOR INFRASTRUCTURE & INVESTIMENT, PORTS, AIRPORTS & NATURAL GAS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Maritime Board Bill, 2010".

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Maritime Board Bill, 2010".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

We have three Condolence Motions, after which we will go into the short discussion on Farmer's immediately.

## సంతాప ప్రతిపాదనలు

# సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ దండు శివరామ రాజు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

శ్రీ దండు శివరామ రాజు గారు 1989-94, 1998 - 99 మరియు 1999-2003 సంవత్సరాల కాలంలో పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మంత్రివర్గంలో దేవాదాయ శాఖామాత్యులుగా పని చేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2010వ సంవత్సరము నవంబర్ 14వ తేదీన మరణించారు.

# సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఆర్. డీ. ఎస్. సూర్యనారాయణ రాజు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

శ్రీ ఆర్. డీ. ఎస్. సూర్యనారాయణ రాజు గారు 1972-1978 సంవత్సరాల కాలంలో విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2010వ సంవత్సరము డిసెంబర్ 1వ తేదీన మరణించారు.

# సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ మొగిలిగిద్ద శ్రీనివాస రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

శ్రీ మొగిలిగిద్ద శ్రీనివాస రావు గారు 1978-1983 సంవత్సరాల కాలంలో మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు డా. మర్రి చెన్నారెడ్డి గారి మంత్రివర్గంలో విద్యాశాఖామాత్యులుగా పనిచేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2010వ సంవత్సరము డిసెంబర్ 1వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాం.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి(సూర్యాపేట)ః ప్రశ్న నెం . 3161 పోలవరం, ప్రాణహిత, చేవెళ్లకు సంబంధించిన ప్రశ్నను రేపు పోస్ట్ చేయాలని కోరుతున్నాను. ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. దీనిని జాతీయ ప్రాజెక్ట్‌గా చేయాలని ఆంధ్రరాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రశ్నను రేపు పోస్ట్ చేయాలని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: You need to request Mr. Janardhan Reddy to do that.

## లఘు చర్చ

## ఇటీవలి వరదలు, భారీ వర్షాల మూలంగా రైతులు ఎదుర్కొన్న సమస్యల గురించి

శ్రీ కె. సాంబశివరావుః గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రరాష్ట్ర ంలో అనేక విపత్తుల బారినపడి ఎవరూ ఆదుకోలేని స్థితిలో అన్నదాతలు వరుసగా ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి చూస్తున్నాము. రైతులు 2009వ సంవత్సరంలో దాదాపు 1000కి పైగా మండలాలలో పూర్తి స్థాయి కరువు వచ్చింది. ఆ తరువాత కృష్ణ వరదలు వచ్చాయి. అప్పుడు కృష్ణ, మహబూబ్‌నగర్, గుంటూరు, ప్రకాశం జిల్లాలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయి. ప్రభుత్వం రూ.12వేల కోట్ల నష్టం జరిగిందని అంచనా వేసింది. ప్రధాని మన్మోహన్ సింగ్‌గారు వచ్చి చూసి తక్షణం జాతీయ విపత్తుగా పరిగణిస్తూ తక్షణం రూ.1000 కోట్లు రిలీజ్ చేస్తామన్నారు. చివరికి రూ.600 కోట్లు ఇచ్చారు. అవి ఎక్కడ అందాయో, ఎక్కడ అందలేదో పూర్తి సమాచారం లేదు. కరువు తరువాత కృష్ణ వరదలు, తరువాత లైలా తుఫాను, జల్‌తుఫాను, వాయుగుండం వచ్చింది. వీటివల్ల 25 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని చెబుతున్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఒకసారి ఒక ప్రాంతానికి, ఇంకోసారి ఇంకో ప్రాంతానికి నష్టం జరిగింది. అందువల్ల రాష్ట్రంలో ఉన్న వ్యవసాయం మొత్తం కుదేలైంది. ప్రతి రైతు కుటుంబం ఈ వరదలు, కరువుల ఇతర విపత్తుల బారిన పడడం జరిగింది.

ఉ.10.50

అధ్యక్షా, ఈ రెండు సంవత్సరాలలో ప్రభుత్వం కించిత్ అయినా రైతులను ఆదుకోడానికి ప్రయత్నం చేసిందా అని అడుగుతున్నాను. రోశయ్య గారు వరద సహాయక చర్యల కోసం వెళ్లి వరద బాధితులను ఆదుకోవలసిందిపోయి, వరద బాధితుల గోడు గురించి పత్రికా విలేఖరులు అడుగుతుంటే "ఇదేమైనా అన్న సంతర్పణా అందరికీ అన్నాలు పెట్టుకుంటూ పోవడానికి అని" అన్నారు. మన కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన యంగ్ అండ్ డైనమిక్, ఆయన సొంత నిర్ణయాలు చేయగలుగుతారని అనుకున్నాము. ఆయన వెళ్లారు, వచ్చారు. వెళ్లిన ప్రభావం ఏమిటి? ఏమి జరిగిందో మాకు అర్థం కాలేదు. ఒక్క రోజు పర్యటనకు వెళ్లారు. వెళ్లిన తరువాత ధైర్యంగా ఈ రైతాంగానికి నేను ఇది చేస్తానని, ఆత్మవిశ్వాసం

పెంపొందించే విధంగా, వారికి విశ్వాసం కలిగే విధంగా అనలేదు. అసలు ఏమి జరుగుతుంది? రైతాంగాన్ని పట్టించుకునే వాడు ఉన్నాడా లేడా? వారిని ఆదుకునే నాథుడు ఉన్నాడా లేడా? బహుశ మన దేశానికి స్వాతంత్రం వచ్చి అరవై ఏళ్లు అయ్యింది. ఈ అరవై సంవత్సరాలలో రైతుల సమస్యల పైన ఇటువంటి డిబేట్స్ జరుగుతున్నాయి కాని సమస్యకు పరిష్కారం లభించలేదు. మరలా ఇది ఒక డిబేట్‌గా మారిపోయే ప్రమాదం ఉంది తప్ప ఆ సమస్యలకు పూర్తిగా పరిష్కారం లభిస్తుందని నేను విశ్వసించడం లేదు. రైతులంటే మొక్కుబడి వ్యవహారం అయిపోయింది. మామూలుగా అన్ ఆర్గనైజ్డ్ సంఘంలో ఉన్నటువంటి వాళ్లు, కాంట్రాక్ట్ కార్మికులనుకున్న వాళ్లు, మామూలు ఉద్యోగస్తులైన వారికి, కరువు భత్యం పెరిగితే పెరిగిన కరువు భత్యం మాకు పెంచుతారా లేదా అని పోట్లాడగలిగే శక్తి ఉంది. వాళ్లు కళ్లు ఎర్రజేస్తే గజగజ వణికేటువంటి ప్రభుత్వాలివి. పేరుకు చెబుతారు రైతే ఈ దేశానికి వెన్నెముక అని. దేశానికే వెన్నెముక విరిగినా సరే రైతు బాధ పట్టించుకోవడం లేదు. ఇక్కడ కూర్చునే వారికి బాధ తెలియదు. ఇక్కడు కూర్చున్న వాళ్లకు మంచి ఆదాయాలున్నాయి.

(ఈ దశలో "మంత్రులు లేరంటూ' తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె. సాంబశివరావు : ఇక్కడ మనం రైతాంగ పరిస్థితుల పట్ల .....

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ ఉన్నారు కదా.

శ్రీ డి. నరేంద్రకుమార్ (మైక్ లేకుండా)(పొన్నూరు) : అగ్రికల్చర్ మినిస్టర్ లేరు, రెవెన్యూ అండ్ రిలీఫ్ మినిస్టర్ లేరు. ఎవరికి చెప్పాలి మేము.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, సీనియర్ శాసనసభ్యులు ఈ విధంగా మాట్లాడడం సబబు కాదు. అక్కడ కౌన్సిల్ జరుగుతోంది. ఇదే ఫ్లడ్స్ పైన జవాబు చెప్పే ప్రక్రియలో భాగంగా మన వ్యవసాయ శాఖా మంత్రి గారు, రెవెన్యూ మినిస్టర్ గారు అక్కడికి వెళ్లారు. 12 మంది మంత్రులు ఇక్కడ ఉన్నారు. మొదటిసారి ఎన్నికైన సభ్యులు అంటే ఒక మీనింగ్ ఉంది. వీరు సీనియర్ సభ్యులు. నోట్ చేసుకోడానికి ఇంత మంది ఉన్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Leave it at that. It will lead to un-necessary cross section of discussions again. దయచేసి మీరు కూర్చోండి. Please don't interrupt the Member when he is speaking.

శ్రీ కె. సాంబశివరావు : అధ్యక్షా, వాస్తవంగా అందరి కోరిక మేరకు, ఈ సమస్య ప్రాధాన్యత దృష్ట్యా, మిగిలిన అంశాలను పక్కనబెట్టి రైతుల సమస్యల పరిష్కరించుటకు మేము మిమ్మల్ని రిక్వస్ట్ చేసాము. మీరు కూడా పెద్ద మనసుతో అంగీకరించారు. మాకు సమయం కేటాయించారు. వ్యవసాయ శాఖా మంత్రి గారు ఇక్కడ ఉండాలి. వారు అక్కడ ఉంటే, రెవెన్యూ మంత్రి అయినా ఇక్కడ ఉండాలి. ముఖ్యమంత్రి గారు ఎక్కడున్నారో తెలియదు. ప్రాధాన్యత కలిగిన డిబేట్ పై చర్చించే పెద్ద వేదిక ఇది. ఆషామాషీగా చర్చల సరళి కొనసాగితే కష్టం. ఈ అరవై సంవత్సరాల క్రమంలో జరిగిన ఘటనలు పునరావృతం అవుతాయి తప్ప విప్లవాత్మకమైన మార్పులు రావు. కొద్దిగా అవసరమనుకుంటే డిబేట్‌లో ఎక్కువ సేపు పాల్గొనడానికి సమయాన్ని

పెంచమని కోరుతున్నాను. ఎవరు మాట్లాడినా చేసే సూచనలను పరిగణనలోకి తీసుకొని, ఈ వేదిక ద్వారా మంచి నిర్ణయాలు చే యాలి. ఈ అరవై ఏళ్ల కాలం నుండి రైతాంగం ఈ విధమైన బాధకు గురువుతున్నటువంటి విధానల మార్పుకు అనుగుణంగా, అవసరమైతే అసెంబ్లీలో తీర్మానం చేసి తద్వారా కేంద్రప్రభుత్వంతో దెబ్బలాడి నిబంధనలను సరళీకృతం చేయాలి. కొత్త మార్పుల కోసం డిబేట్ చేయవలసిన అత్యున్నత వేదిక ఇది. ఈ వేదికలో ఇవ్వాళ వారు లేరనే భావన వారితోబాటు నాకు కూడా కలుగుతుంది. ఇప్పటికైనా సరే ఎవరైనా ఒకరు వస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను. పాలసీ మ్యాటర్స్ గురించి ఇప్పటికప్పుడు డిసైడ్ చేయలేమనుకుంటే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపించాలి. ధరల నియంత్రణకు సంబంధించి, ధరల నిర్ణయాల కమిటీకి సంబంధించి, అధిక ధరల బాధ ఉన్నప్పుడు, ధరల సహాయక నిధికి సంబంధించిన అంశాలపై ఇవ్వాళ అసెంబ్లీలో మనం చేసే తీర్మానాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం ద్వారా కేంద్రప్రభుత్వం ఇందులో ఇన్‌వాల్వ్ చేయడం ద్వారా శాశ్వత పరిష్కారానికి అవకాశం లభిస్తుంది. కేవలం చర్చల్లో పాల్గొని మీరు వినీవినకుండా, రాసుకొని రాసుకోకుండా , మొక్కుబడిగా సమాధానం చెప్పడం వల్ల సమస్యకు పరిష్కారం దొరకదు.

అధ్యక్షా, 2009 సంవత్సరం ఖరీఫ్‌లో వెయ్యి మండలాలలో దుర్భిక్షం వచ్చింది. మా ప్రాంతంలో ఒక్క రైతుని కూడా ఆదుకోడానికి, కరవు సహాయం గాని, బీమా ద్వారా కాని మరొక పద్ధతిలో కాని ఒక్క రూపాయి కూడా రైతుకు అందలేదని తీవ్రంగా విచారం వ్యక్తం చేస్తున్నాను. ఈ రైతులను ఎవరు కాపాడాలి? ఉద్యోగస్తులకు సంఘులున్నాయి, వారు పోట్లాడతారు, వారు డిమాండ్లను సాధించుకుంటారు. రైతులను కాపాడే దిక్కు లేదు. ఒక్క ఎకరానికి ఇరవై అయిదు వేల నుండి లక్ష రూపాయల పెట్టుబడి పెడుతున్నారు. ప్రకృతి కరుణించకపోతే, ప్రకృతికి కోపం వస్తే, పంటలు పోతే ఆ డబ్బు తిరిగి వాళ్లకు ఎలా వస్తుందో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎం.ఎల్.ఏలకు నలభై అయిదు వేల రూపాయల సాలరీ వస్తుంది. బయట ఉద్యోగులకు మంచి మంచి సాలరీస్ వస్తున్నాయి. ఈనాడు లక్ష రూపాయలు కూడా సాలరీ వస్తుంది. రైతు రెండు లక్షల రూపాయలు, మూడు లక్షల రూపాయలు అప్పు చేసి వ్యవసాయంలో పెడితే, వ్యవసాయంలో దెబ్బతిన్న రైతు ఏమి చేస్తాడో ఆలోచించాలి. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అంటే, ఆత్మహత్యల్ని మీరు ప్రేరేపిస్తున్నారా అని ఒకాయన అంటున్నాడు. ఆత్మహత్యలు వద్దని చెప్పి ధైర్యం చెప్పినా, రెండు లక్షల రూపాయలు, మూడు లక్షల రూపాయల పెట్టుబడితో సంవత్సరం పంట దెబ్బతింటే కోల్పోయిన రైతు ఏమి చేస్తాడో ఆలోచించాలని కోరుతున్నాను. ఈ పది సంవత్సరాల కాలంలో దాదాపు రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేస్తుకున్నారు. ఈ ఆత్మహత్యలకు కారణం ఎవరో ఆలోచించాలని కోరుతున్నాను. ఈ ఆత్మహత్యలకు సంబంధించి అవహేళన చేసిన వారు కొంతమంది ఉన్నారు. ఏదో అప్పుల్లో మునిగిపోయి, భార్యాభర్తల దెబ్బలాటలు పెట్టుకొని, తాగుడికి అలవాటు పడి, చచ్చిపోయారని అవహేళన చేసిన వారున్నారు. ఏ సమస్యలున్నా ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పుడే అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఆ క్రమంలోనే చనిపోయారు. ఒక మనిషి హత్య చేస్తే 14 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తున్నారు. రెండు లక్షల మంది రైతులను, దాదాపు అవి పేరుకు ఆత్మహత్యలైనా సరే • ఙఙ

ఉ.11.00

---

• Expunged as ordered by the Chair.

ఈ ప్రభుత్వం అంటే ముఖ్యంగా ఇక్కడ అధికారంలో ఉన్నదీ, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రెండూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వాలే. అరవయ్యేళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో దాదాపు 45, 50 సంవత్సరాలు అక్కడ గాని, ఇక్కడ కానీ పరిపాలన చేసింది కాంగ్రెస్ పార్టీయే. రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే దానికి ప్రధాన బాధ్యత వహించాల్సింది కాంగ్రెస్ పార్టీయే. అవి ఆత్మహత్యలు కావు,

• ఞఞ మీద్వారా ప్రభుత్వాన్ని అభిశంసిస్తున్నాను. ఞఞవిధించాలి? ఇపుడు మీరు అధికారంలో ఉన్నారు, అంతకు ముందు మరొకరు అధికారంలో ఉన్నారు. టోటల్‌గా ఈ కాంగ్రెస్ పార్టీయే ప్రధాన బాధ్యత వహించాలి. ఞఞ

(అంతరాయం)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, మిత్రులు మాట్లాడుతూ ఞఞ

(అంతరాయం)

అధ్యక్షా, ఞఞ అది చాలా అన్యాయం. అది సరైన భాష కాదు, భావం కాదు. అది తప్పు. గతంలో అనేకమంది ఆత్మహత్యలు చేసుకొన్న మాట వాస్తవం. వారి కష్టాలన్ని తొలగించి వారికి మెరుగైన జీవితం అందించడంకోసం మేం ప్రయత్నంచేశాం. దాని పట్ల సానుకూలంగా స్పందించి అభినందించాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ, ఞఞ వాటిని రికార్డుల నుంచి తొలగించాలి. I am seriously objecting to it. మీరు రికార్డుల నుంచి తొలగించాలి లేదా వారైనా విత్‌డ్రా చేసుకోవాలి.

MR.DEPUTY SPEAKER: Yes, we will give an opportunity to the Member to reconsider his wording.

శ్రీ కె.సాంబశివరావు: అధ్యక్షా, అందులో నేను అన్‌పార్లమెంటరీ పదాలు వాడలేదు. ఖచ్చితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీయే, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రభుత్వాలే దానికి బాధ్యత వహించాలి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, నేను అన్‌పార్లమెంటరీ పదాలని అనలేదు. వాస్తవాలు చెప్పాలని అంటున్నాను.

శ్రీ కె.సాంబశివరావు: అధ్యక్షా, రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే. ఈ రెండు చోట్ల 45, 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించింది. కాబట్టి ఆ హత్యలన్నింటికీ బాధ్యత వహించాల్సింది కాంగ్రెస్ పార్టీయే. ఎక్కువ కాలం అధికారంలో ఉన్నది మీరే కాబట్టి అలా చెప్పడం తప్పు లేదని నేను భావిస్తున్నాను. అలా అనడంలో అన్‌పార్లమెంటరీ పదం లేదని నేను భావిస్తున్నాను. దానికి వారే బాధ్యత వహించాలని ఘంటాపథంగా నేను చెబుతున్నాను.

(చీఫ్ విప్ శ్రీ మల్లు భట్టివిక్రమార్క నుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: అటువంటి పదాలు వాడకూడదు. Why are you casting aspersions on them?

---

• Expunged as ordered by the Chair.

(అంతరాయం)

శ్రీ మల్లు భట్టివిక్రమార్కః అధ్యక్షా, మీద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారు అన్‌పార్లమెంటరీ పదాలు వాడారని నేను అనలేదు. వారు చెప్పినది సత్యదూరమైనవి. వారు అవాస్తవాలు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీపైన, ప్రభుత్వం మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఇది సరైనది కాదని చాలా స్పష్టంగా చెబుతున్నాను. దయచేసి వారు ఆ పదాలను విత్‌డ్రా చేసుకోవాలి లేదా మీరైనా రికార్డులనుంచి తొలగించాలి.

MR.DEPUTY SPEAKER: I will examine the records. If anything objectionable is found, I will take appropriate action on that. సాంబశివరావుగారూ, కంటిన్యూగా డిబేట్ ఉంది. Kindly conclude.

(అంతరాయం)

శ్రీ కె.సాంబశివరావుః అధ్యక్షా, ఆత్మహత్యలు రైతులు చేసుకొన్నవి కాదు. ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారు? ఆత్మహత్యలకు ఎవరు బాధ్యత వహించాలి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః అటువంటి పదాలు మీరు వాడకూడదు. అలా వాడితే ఎట్లా?

శ్రీ కె.సాంబశివరావుః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ విధానాలే అందుకు కారణం. భారతదేశాన్ని ఎంతో కాలం పరిపాలించింది కాంగ్రెస్ పార్టీయే. రాష్ట్రాన్ని కూడా ఎక్కువ కాలం పరిపాలించింది కూడా ఆ పార్టీయే. ఈ విధానాల వల్లే.............

MR.DEPUTY SPEAKER: You don't want to listen to me. You do not even listen to the Chair when it is addressing you.

శ్రీ కె.సాంబశివరావుః నేను మీతోనే మాట్లాడుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః దయచేసి మీరు అటువంటి పదాలు వాడకుండా మాట్లాడండి. Please continue a healthy debate. Why are you making allegations and counter allegations? దయచేసి అట్లా చేయవద్దు.

శ్రీ కె.సాంబశివరావుః అధ్యక్షా, నేను వాడినదాంట్లో అన్‌పార్లమెంటరీ పదాలు ఉన్నాయా? నేను మాట్లాడిన దాంట్లో అన్‌పార్లమెంటరీ పదాలు ఉంటే చెప్పండి, విత్‌డ్రా చేసుకుంటాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మీరు కంటిన్యూ చేయండి. I have already given a ruling stating that I will examine the records and will take an appropriate decision. I have already told that. The matter would be dealt with in same way as decided by the Chair.

శ్రీ జి.మల్లేశ్ (మైక్ లేకుండా) (బెల్లంపల్లి) ః చీఫ్ విప్ సభకు సహకరించాలి గానీ ఇలా సభకు అడ్డు రాకూడదు.

శ్రీ కె.సాంబశివరావుః అధ్యక్షా, నేను విధానపరంగా మాట్లాడుతున్నాను. ఈ సభలో జరుగుతున్న చర్చను అధికారపక్షం చాలా స్పోర్టివ్‌గా తీసుకోవాల్సిన అవసరముంది. అలా స్పోర్టివ్‌గా తీసుకొని అల్టిమేట్‌గా చర్చలలోని సారాంశాన్ని సంగ్రహించి తద్వారా మంచి నిర్ణయాలు ఈ సభలో తీసుకొని, తీర్మానాలు చేయాలని, సీరియస్‌గా ఎంఫసిస్ చేసి కారణాలు చెబుతున్నాను తప్ప ఎవరినీ వ్యక్తిగతంగా నిందించాల్సిన అవసరం లేదు. రైతులను కాపాడవలసింది ప్రభుత్వమా, లేక వ్యక్తులు కాపాడతారా? ప్రభుత్వాలు రైతాంగాన్ని కాపాడలేని ఈ విధానాల వల్లనే రైతాంగానికి ఇటువంటి స్థితి దాపురించింది. ఇవాళ పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. నిన్ననే పెట్రోలు ధర లీటరుకు రూ.2.85 నుంచి రూ.3.00 కు పెంచారు. ఈ నెలలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగడం ఇది మూడవసారి. యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పెట్రోలు రేట్లు పెరగడం 16వ సారి. ఈ నెలలో ఇప్పటికి ఆరు సార్లు పెట్రోలు ధరలు పెంచారు. మిగిలినవారు వారి ధరలను పెంచుతారు. వ్యాపారులకు ధరలు పెంచుకోవడానికి స్వేచ్ఛ ఇస్తారు, పరిశ్రమలకు వారు తయారుచేసిన వస్తువులకు వారిష్టం వచ్చినట్లుగా పెంచుకోవడానికి స్వేచ్ఛ ఇస్తారు. కానీ రైతుకు వారు పండించిన పంటకు తనకు ఇంత ఖర్చు అయింది కాబట్టి ఆ ఖర్చుకు అనుగుణంగా ధరను నేనే నిర్ణయించుకుంటానని అనే అవకాశం రైతులు కల్పిస్తారా అని ప్రభుత్వాలను నేను మీద్వారా అడుగుతున్నాను. అదే విధంగా ధరల నిర్ణాయక కమిటీలున్నాయి. వీటిలో రైతుల పాత్ర ఉంటే రైతులను అందులో భాగస్వాములను చేస్తే ఖచ్చితంగా ఆ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎంత ఉంటే దానిని నిర్ణయించుకొనే హక్కు, అవకాశం లభిస్తుంది. పరిశ్రమలకు ఉన్న హక్కులు వ్యవసాయ రంగంలోని రైతులకు లేదని చెప్పడం ఇక్కడ నా భావన.

పంటలకు బీమా పథకం ఉంది. మామూలుగా మోటార్‌సైకిల్ యాక్సిడెంట్ అయితే ఇంటికి డబ్బులు పంపిస్తాయి బీమా కంపెనీలు. ట్రాక్టరు యాక్సిడెంట్ అయితే ఇంటికి డబ్బులు పంపిస్తాయి. పరిశ్రమల్లో ఏ చిన్న పార్టు దెబ్బతిన్నా పరిశ్రమలకు బీమా కంపెనీలు పరిహారం చెల్లిస్తాయి. ఇంతకు ముందు ఈ విషయంలో చాలా సుదీర్ఘంగా, తగినంతగా చర్చ జరిగింది కాబట్టి నేను లోతుల్లోకి వెళ్లను. ఇప్పటికే సమయం తక్కువగా ఉంది. బీమా పథకాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ఎవరి మీద ఉంది? చర్చ జరిగితే అన్ని పార్టీలు వారి అభిప్రాయం చెబుతాయి, తర్వాత మీరేదో చెబుతారు. కానీ దానిని మార్చవలసిన బాధ్యత మీది కాదా? మీకు లేదా? ప్రజలు అధికార ఇచ్చింది మీకు కాదా? బీమా పథకంలో as to how the industries are getting benefited.. ప్రోత్సాహం పొందుతున్నాయో అదే పద్ధతుల్లో వ్యవసాయ రంగానికి కూడా ప్రోత్సాహం ఉండేవిధంగా బీమా పథకాన్ని ఎందుకు మార్చలేదని అడుగుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ అంటున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ అంటే ఏమిటి? గతంలో 600 రూపాయలుంటే మేం 1800 రూపాయలకు రాజశేఖరరెడ్డిగారు పెంచారని నిన్న మాట్లాడుతూ చెబుతున్నారు. సంతోషమే. పెరిగిన డబ్బు విలువను బట్టి పెరుగుతుంది. కానీ అది సరిపోతుందా అని అడుగుతున్నాను. ఎకరానికి లక్ష రూపాయలవరకు రైతులు నష్టపోతున్నారు. పత్తి లాంటి పంటలకు 40, 50 వేల రూపాయలపైన ఖర్చు అవుతుంది, వరి పంటకు 25 వేల రూపాయలవరకు ఖర్చు అవుతుంటే, పంటలు నష్టపోయిన రైతులకు మీరిచ్చే 1800 ఇన్‌పుట్ సబ్సిడీ ఏమి సరిపోతుంది? కాబట్టి దానిని మార్చవలసిన అవసరం ఉందా, లేదా? దానిపైన ఇక్కడ చర్చించుకోవలసిన అవసరం ఉందా, లేదా? అందుకోసమే మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ తీసివేయండి. రైతుకు ఎంత నష్టం వస్తే అంత మొత్తం ప్రభుత్వంనుంచి ఇవ్వాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. రైతు కుటుంబానికి నెలకు 15 వేల రూపాయలు ఇస్తే, సంవత్సరానికి 1800 కోట్ల రూపాయలు అవుతుంది. ఆ మొత్తం కేటాయిస్తే ప్రతి రైతు కుటుంబానికి నెలకు 15 వేల రూపాయలు

ఇవ్వవచ్చు. కానీ బడ్జెట్‌లో అతి తక్కువ పర్సంటేజ్ అయినా ఆ మొత్తాన్ని రైతులకోసం కేటాయించలేకపోయారు. పంటలు దెబ్బతిన్నవారికి పూర్తి నష్టపరిహారం ఇవ్వడానికి ఏర్పాటు చేయండి. పంటల ధరలు నిర్ణయించే దానిలో రైతు సంఘాల పాత్ర ఉండేలా చేయండి. బీమా పథకానికి సంబంధించి రైతులకు నేరుగా ప్రయోజనం పొందేవిధంగా చేయాలని కోరుతున్నాను.

ఉ.11.10

తరువాత ఈ పంటలకు సంబంధించి గిట్టుబాటు ధరలున్నాయి. ఆ గిట్టుబాటు ధరలకు సంబంధించి పేరుకు మాత్రమే మీరు ప్రకటనలు చేస్తారు. ఇవాళ ఒక తవుడు బస్తా మార్కెట్‌లో రూ.1250 వుంటే, వడ్ల బస్తా రూ.600 నుండి 700 లు మాత్రమే వుంది. ఈ వివక్షత ఎలా నడుస్తుంది, దానికి బాధ్యత ఎవరిది? ప్రభుత్వంది కాదా? ప్రభుత్వం దాన్ని చూడాల్సిన బాధ్యత లేదా? ఎవర్ని ఎవరు నిందిస్తారు. అందువల్ల జరుగుతున్న ప్రతి తప్పుకీ ఈ ప్రభుత్వందే బాధ్యత. కాబట్టి, కొన్ని అంశాలపై ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఖచ్చితంగా ఇక్కడ తీర్మానం చేయవలసిన అవసరముందని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఖచ్చితంగా ఇన్‌పుట్ సబ్సిడీ పేరు తీసేసి, సబ్సిడీ అనే పేరు తీసేసి మొత్తంగా ఎంత నష్టం జరిగితే, అంత నష్టం రైతులకిచ్చే విధంగా చూడాలి. అది కేంద్రమన్నా ఇవ్వాలి, కేంద్రమిచ్చేది చాలకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే విధంగానైనా ఇక్కడ ఒక తీర్మానాన్ని చేసి కేంద్రానికి పంపించాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా బీమాకి సంబంధించి కూడా ఇక్కడ ఒక తీర్మానం చేసి పంపించాలని కోరుతున్నాను.

అదేవిధంగా ధరల నిర్ణాయక కమిటీలో ఖచ్చితంగా రైతుల పాత్ర కూడా వుండే విధంగా ఇక్కడ ఒక తీర్మానం చేసి పంపించాలని కోరుతున్నాను. అదే పద్ధతిలో ఇటువంటి విపత్తులు వచ్చినప్పుడు, రైతాంగాన్ని ఆదుకోవడం కోసం జాతీయ విపత్తు నిధి ద్వారా అక్కడ ఇచ్చే మొత్తం చాలడం లేదు కాబట్టి, అదేవిధంగా ధరల్లో ఫ్లక్చువేషన్స్ వచ్చినప్పుడు ధరల స్థిరీకరణ నిధి పేరుతో ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధిని ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. ఈ విధంగా మీరు కొన్ని అంశాలపై ఇంకా సభ్యులందరూ మాట్లాడిన తరువాత ఆ అంశాలపైన చక్కగా తీర్మానం ఒకటి చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. ఇవాళ నేను లాంగ్ రన్‌కి సంబంధించిన విషయాలు మాట్లాడాను. ఇవాళ తక్షణం మీరు ఎంతో కొంత ఎకరాకి నష్టపరిహారం చెల్లించాలని కొన్ని డిమాండ్స్ పెట్టడం జరిగింది. వాటి విషయంలో అంత లోతుగా నేను వెళ్లడం లేదు. వాటిల్లో ఒకటి కనీసం 5 వేల నుంచి 10 వేలైనా సరే నష్టపరిహారం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాతైనా సరే, రేపు అసెంబ్లీకి చివరి రోజు కాబట్టి, రేపే ఒక మంచి ప్రకటన చేస్తారని కోరుతూ, అంతిమంగా ఆ వైపు మీరు కృషి చేయకపోతే రైతులు రోడ్డు మీద వున్నారు, అదే రైతులకు ఆగ్రహం వస్తే, ఆ ఆగ్రహం ఉద్యమాల క్రింద మారితే, ఆ ఉద్యమాలలో నుండి అనేకమంది ఉద్యమకారులు పుడతారు.

అదే విధంగా లాల్‌బహదూర్ శాస్త్రి గారు చెప్పిన ఒక అంశాన్ని ఇక్కడ గుర్తు చేస్తున్నాను. జై జవాన్- జై కిసాన్ పేరుతో లాల్‌బహదూర్ శాస్త్రి గారు చెప్పారు. అంటే అక్కడ జవాన్ దేశాన్ని రక్షిస్తాడు, ఇక్కడ కిసాన్ దేశానికి తిండి పెడతాడు. దేశ ప్రజలకు తిండి పెట్టేటువంటి కిసాన్‌ని మనం కాపాడలేకపోతున్నాం. దేశాన్ని రక్షించే జవాన్లు ప్రాణాలు కోల్పోతుంటే, వాళ్లకిచ్చిన భూముల్లో కూడా కుంభకోణాలు జరుగుతుంటే కాపాడలేనటువంటి పరిస్థితుల్లో వున్నాం. అందువల్ల, మన బాధ్యతగా రైతాంగాన్ని కాపాడటానికి అవసరమైన

విప్లవాత్మకమైన మంచి మార్పులు తీసుకొద్దాం. ఆ విధంగా మార్పులు తేవడం ద్వారా వ్యవసాయం దండగ కాదు, వ్యవసాయం పండగ అనేలా, వ్యవసాయమనేది ఒక చిన్న క్షేత్రం కాదు, ఇది సువిశాల క్షేత్రమనే భావన కలిగేలా చూద్దాం. ఖార్ఖానాల్లో వంద మందికో, వెయ్యిమందికో ఉద్యోగాలుంటాయి, కానీ ఈ వ్యవసాయ రంగాన్ని మనం లాభసాటిగా మార్చుకోగలిగితే కొన్ని కోట్ల మందికి ఉపాధి కల్పించే రంగమౌతుంది అనే విధంగా, ఆ వైపుగా మంచి ఆలోచన చేసి, మంచి తీర్మానం చేయడం ద్వారా, ఈ అసెంబ్లీలో నిన్నా మొన్న చిన్న చిన్న ఘటనలు జరిగినప్పటికీ వాటి విషయంలో మీరు సోర్టివ్‌గా వున్నారు. అదే సోర్టివ్‌నెస్‌తో ఆ ఘటనలన్నీ పక్కన పెట్టేసి ఒక మంచి సందేశంతో మనం బయటకు వెళదాం. రైతాంగానికి సంబంధించిన సమస్యలపై ఇదిగో ఇన్ని రోజులు చర్చించామని చెప్పడానికి గాని, రైతాంగ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం ద్వారా మా కన్‌సర్న్ మీరు ఫీలయ్యారు, తద్వారా మాకు ఒక మంచి ఫలితం వచ్చే విధంగా నిర్ణయాలు మీరు చేశారనేటటువంటి ఒక మంచి మెసేజ్‌తో బయటకు వెళదామని మీ ద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేస్తూ, మీకు నమస్కారాలు తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

SRI MOHD. VIRASAT RASOOL KHAN(Nampally): Sir, first of all, let me thank you for giving me this opportunity to speak on the heavy rains and loss suffered by the farmers across the State.

Sir, I do not want to repeat the things about which a mention had already been made by the Hon'ble Members who preceded me during the course of the discussion. Sir, here in this House, the Ministers are getting annoyed whenever criticism was levelled against the Government. But Sir, I stand here not to make criticism for the sake of criticism but to offer a constructive criticism, which in fact would help the Government. Sir, it seems that the Revenue Minister, Agriculture Minister or the Finance Minister are not present in the House to note down the points made in my speech.

MR. DEPUTY SPEAKER: Finance Minister is here. He will note it down.

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Thank you Sir. I hope he will also release the necessary funds as early as possible.

Sir, I think that the Minister's Statement was drafted in haste and found to be very sketchy. It only talks about piece-meal action.

Sir, firstly, district wise details about the losses, were not given. Sir, it was also a fact that apart from farmers many people have also been affected due to the heavy rains. Weavers, Tribals, Urban slum dwellers to say a few, have also been affected and were forced to face hardships due to heavy rains. Therefore Sir, we have to look after other people who also got affected due to heavy rains.

Mr. Deputy Speaker Sir, Central Government had not extended the needed assistance under NDRF. A team from the Central Government side had already been sent to the State to visit the affected areas and to make the necessary assessment. The assessment had already been made and a report to this effect was already been presented to the Central Government. Sir, after YSR's helicopter crash, only the Chief Minister and the concerned Minister have made the aerial survey to assess the damage caused due to heavy rains but no other minister during the time of heavy rains had ventured to do so.

Sir, the statement presented by the Minister for Revenue to the House, explains the steps taken by the Government during the cyclone period, but had no mention with it about the steps being taken by the Government counter the damage occurred after cyclone. Sir, thousands of people have been affected, houses have been damaged and farmers are committing suicides.

Sir, I am speaking about such an important issue. Please listen to me Sir.

The Revenue Minster's Statement is not addressing the steps being taken by the Government to counter the post cylone damage. Sir, myself and my MIM Party want to know the steps initiated by the Government in this regard. Sir, the Central Government funds have so far not come, though the team sent by the Central Government had already submitted its report. Sir, our Chief Minister met our Prime Minister Sri Manmohan Singh and appealed to him to extend the needed help. But so far, nothing has been materialized.

Sir, fortunately or unfortunately, both at the State and Central Levels we got Congress Party ruled Governments. But I do not understand as to why the funds were so far not released by the Central Government. Sir, this is a very important matter. Funds have to be released to extend help not only to the farmers but also to the tribals, weavers, slum dwellers and other marginal sections of the society.

جناب محمد وراثت رسول خاں: ڈپٹی اسپیکر صاحب! میں ایک بات ہمارے ریونیو منسٹر صاحب کو بتانا چاہ رہا ہوں کہ حیدرآباد آندھرا پردیش کا capital ہے۔ Twin Cities میں ماضی میں کئی floods آئے ،لیکن یہاں ان میں سے ایک کا بھی ذکر نہیں ہے۔ ساری سڑکیں خراب ہوگئیں، نالے ٹوٹ گئے، کئی علاقوں سے لوگوں کا تخلیہ کر کے انہیں دوسری جگہوں پر منتقل کیا گیا، کئی لوگ مر گئے، لیکن اس Statement میں Twin Cities کے بارے میں ایک paragraph بھی نہیں ہے۔ Twin Cities میں بھی سیلاب آئے ،پچھلے اٹھارہ ،بیس سال کے بعد سیلاب آئے ، اور آپ کو معلوم ہے کہ حیدرآباد میں دس سال کے بعد عثمان ساگر اور حمایت ساگر کے دروازے کھولے گئے۔ پانی اتنا آیا کہ پورے Twin Cities اوراطراف کے علاقے، HMDA اور GHMC کے علاقے کی پوری سڑکیں اور پورے نالے خراب ہوگئے، لوگوں کا گھروں سے تخلیہ کروایا گیا ،مگر ہمارے ریونیو منسٹر صاحب نے اس اسٹیٹمنٹ میں ایک جملہ بھی Twin Cities of Hyderabad and Secunderabad میں آئے سیلاب کے بارے میں نہیں کہا۔

جناب ڈپٹی اسپیکر صاحب: رسول خاں صاحب! یہ بحث کسانوں کے بارے میں ہے اور کھیتی باڑی میرے خیال سے تو حیدرآباد میں کہیں بھی نہیں ہے۔

جناب محمد وراثت رسول خاں: ڈپٹی اسپیکر صاحب! دیکھئے ہمارے پاس بھی کسان ہیں۔ کیا GHMC کے علاقے میں کسان نہیں ہیں؟ بہت افسوس کی بات ہے۔ آپ کہہ رہے ہیں کہ میں کسانوں کی بات نہیں کر رہا ہوں۔ میں آپ سے کہہ رہا ہوں کہ یہ cylclone کی وجہ سے farmers, weavers, slum dwellers, tribals, SCs, STs وغیرہ سارے لوگ متاثر ہوئے۔ کیا GHMC اور HMDA کے علاقہ میں کسان نہیں ہیں؟

جناب ڈپٹی اسپیکر صاحب: رسول خاں صاحب! آپ نے حیدرآباد کہا تھا، اس لئے میں نے آپ کو یاد دلایا تھا، HMDA کے علاقے میں تو کسان ضرور ہیں۔

جناب محمد وراثت رسول خاں: ڈپٹی اسپیکر صاحب! مجھے اتنی تو عقل ہے صاحب۔ میں بھی ایک کسان ہوں۔ میں آپ سے گزارش کر رہا ہوں کہ آپ حکومت سے کہیں کہ وہ GHMC کو فوراً کم سے کم سو کروڑ روپئے جاری کرے تا کہ وہ سڑکوں اور نالوں کی مرمت کر سکے اور متاثر لوگوں کو یہاں سے مختلف جگہوں پر منتقل کر سکے۔ ہمارے Finance Minister صاحب نوٹ کر رہے ہیں، میں امید کرتا ہوں کہ وہ مذکورہ رقم جاری کریں گے۔ آپ لوگوں نے کسانوں کی مدد نہیں کی، سیاسی گڑبڑیوں میں اتنے مصروف رہے کہ آپ

نے اپنے چیف منسٹر کو تبدیل کر دیا، اور منسٹروں کے قلمدانوں میں بھی تبدیلی کی۔ حالیہ عرصہ میں کسانوں کی بہت تباہی ہوئی۔ آپ کو معلوم ہونا چاہئے کہ غربت اور price rise کا آج کیا عالم ہوگیا ہے۔ آج پیاز Rs.45/- فی کیلو ہوگئی، لہسن Rs.40/- فی کیلو ہوگیا، بھینڈی Rs.30/- فی کیلو ہوگئی، شکر Rs.140/- ہوگئی، اس کے لئے کون ذمہ دار ہیں؟ آپ نے کسانوں کی مدد نہیں کی، اس لئے آج اضلاع سے شہروں میں کوئی ترکاری نہیں آرہی ہے۔ رتیو بازار چل کر دیکھئے کہ وہاں ہر مال سڑا ہوا ہے، پیاز، آلو وغیرہ سب سڑے ہوئے ہیں، اور ان کی قیمتیں آسمان کو چھو رہی ہیں۔ اس سلسلہ میں ایک اور خوشخبری یہ ہے کہ کل آپ کی حکومت نے پٹرول پر ساڑھے تین روپے اور ڈیزل پر ڈھائی روپے کا اضافہ کردیا۔ آج جو پیاز Rs.45/- فی کیلو ہے، وہ کل جاکر ساٹھ روپے ہو جائے گی، بھینڈی Rs.30/- سے جاکر Rs.45/- ہو جائے گی، لہسن Rs.40/- سے بڑھ کر Rs.80/- ہو جائے گا، دال Rs.40/- سے بڑھ کر Rs.60/- ہو جائے گی۔ ایسی صورت میں لوگ کیا کھانا اور کیا طریقہ اختیار کرنا؟ کیا اب شہر کے لوگ بھی خودکشی کرلینا؟

جناب ڈپٹی اسپیکر: رسول خاں صاحب! آپ بزرگ ہیں، آپ ویسی بات مت کیجئے۔

جناب محمد وراثت رسول خاں: صاحب میں حکومت کو criticize نہیں کر رہا ہوں۔ میں آپ کے سامنے لوگوں کی تکلیفیں پیش کر رہا ہوں۔ لوگ جو پریشانیاں اٹھا رہے ہیں، خصوصاً Lower Class, Middle Class, Higher Middle Class کے سب لوگ اس سے متاثر ہیں۔ تو برائے کرم میں حکومت سے اپیل کرتا ہوں کہ وہ مرکز سے funds لائے، کسانوں کو دے، cyclone کے problems دور کرے اور ہمارے GHMC کے لئے بھی کم سے کم سو کروڑ روپے جاری کرے۔ اس طرح سے آپ کی شاندار گاڑی بھی سڑکوں پر صحیح طرح سے چل سکے گی۔ آج دونوں شہروں کی سڑکوں کی اتنی بری حالت ہے کہ ان پر لوگوں کی گاڑیوں کے Shock Absorbers خراب ہو رہے ہیں، Back-Bones خراب ہو رہے ہیں اور ان کی ہڈیاں ٹوٹ رہی ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے اپیل کرتا ہوں، چیف منسٹر صاحب صبح سے یہاں پر نہیں ہیں، وزیر اقلیتی بہبود تو یہاں پر ہیں، لیکن وہ بیچارے کیا کر سکتے ہیں؟ وہ صرف ''لکھ کر دے دو'' کہتے ہیں؟ میں چیف منسٹر صاحب سے اپیل کرتا ہوں کہ وہ غریبوں کی مدد کریں، اس لئے کہ آپ نے غریبوں کی مدد کے لئے حکومت قائم کی ہے۔ مجھے امید ہے کہ میری جانب سے اٹھائے گئے یہ مسائل حل ہوں گے۔ شکریہ۔

శ్రీ టి. హరీష్ రావు ః అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో వరుస తుఫాన్లు వర్షాలతో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా తయారైపోయింది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతమైన నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో కూడా వర్షాలు బాగా కురవడం వల్ల దాదాపు లక్ష హెక్టార్లకు పైగా వరి, ప్రత్తి మొదలగు పంటల నష్టం జరిగింది. అయితే తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, వర్షాలు పడి పంటలు మునిగిపోయినవి కొన్ని జిల్లాలైతే,

ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని ఇతర జిల్లాల్లో కూడా గమనించినట్లయితే, భారీ వర్షాలు పడకపోయినాగానీ పంట చేతికి వచ్చే సమయంలో అంటే కోతకొచ్చిన పంటలు, కోత కోసిన పంటలు, అలాగే మొక్కజొన్న వంటి పంటలు వర్షాలు బాగా కురవడం వల్ల ఆ ధాన్యం యొక్క రంగు మారిపోయింది. రంగు మారిన ధాన్యాన్ని కొనేటటువంటి పరిస్థితి తెలంగాణా ప్రాంతంలో లేదు.

వరికి మద్దతుధరగా రూ.1,030 ప్రభుత్వం ప్రకటిస్తే, రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో ఎక్కడా కూడా రూ.1,030 రావడం లేదు. అందుకు రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఎఫ్‌సీఐ వాళ్లు కొనుగోలు కేంద్రాలను పెట్టకపోవడం, రెండు గోడౌన్లు ఖాళీలు లేవు కాబట్టి మేం కొనేటటువంటి పరిస్థితి లేదని చెప్పడం. అలాగే, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ వారు ఈ సంవత్సరం అసలు ధాన్యాన్ని కొనేటువంటి ప్రయత్నం చేయలేదు. ఇకపోతే ఎక్కడైనా మార్కెట్లలో మహిళలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటే, అక్కడ 17 శాతం కంటే తేమ శాతం ఎక్కువగా ఉంది కాబట్టి, మేం కొనే పరిస్థితి లేదంటున్నారు. అక్కడ ఎలక్ట్రిక్ డ్రైయ్యర్స్ లేవు, ప్లాట్‌ఫామ్స్ లేవు, రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో తొమ్మిది వందలు, తొమ్మిది వందల ముప్పయి రూపాయలకు అమ్ముకుంటున్నారు. ఎక్కడా కూడా ఈసారి మద్దతు ధర రైతాంగానికి లభించిన పరిస్థితి లేదు. ప్రభుత్వం కూడా ప్రతిసారి ఏం చేస్తున్నారంటే, తెలంగాణా ప్రాంతంలోని పంటలు దాదాపు ముప్పయి నుండి నలభై రోజుల ముందే కోతకు వచ్చేటువంటి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఏ విధానపరమైన నిర్ణయం తీసుకున్నాగానీ, తెలంగాణా ప్రాంతపు రైతులు నష్టపోయిన తరువాత వారి చేతి నుండి పంట అమ్ముడు పోయిన తరువాత నిర్ణయం తీసుకోవడం ద్వారా తెలంగాణా ప్రాంతానికి చెందిన రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. ఇప్పుడు ప్రభుత్వం రంగు మారిన ధాన్యాన్ని కొంటామని నిర్ణయించినా కూడా, ఇప్పటికే తెలంగాణా ప్రాంతంలో ఆ రంగు మారిన ధాన్యం మొత్తం అమ్మేసుకున్న పరిస్థితి, రైతుల చేతుల్లో ధాన్యం లేనటువంటి పరిస్థితి, రైతులు నష్టపోయిన పరిస్థితి ఉంది. అందువల్ల నిర్ణయాలు ఏమి తీసుకున్నా, ప్రభుత్వం కొంచెం ముందు చూపుతో తీసుకోవాలి. అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం యొక్క నిర్ణయం ఉండేలా చూడాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యంగా చెరుకు రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. తెలంగాణా జిల్లాలైన మెదక్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని చెరుకు రైతులకు గిట్టుబాటు ధర ఎంతనేది ఇంత వరకు నిర్ణయమే జరగలేదు. ఒకవైపు క్రష్షింగ్ ప్రారంభమైయ్యింది. పోయిన సంవత్సరం చెరుకు రూ.2,250 గిట్టుబాటు ధరనిచ్చారు. ఈసారి కనీసం రూ.3 వేలైనా ఇవ్వాలని రైతులు కోరుతుంటే, ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటు వారు కేవలం రూ.19 వందలు ఇస్తామంటున్నారు. అంటే పోయిన సంవత్సరం ఉన్న ధరలో రూ.350 తగ్గిస్తామంటున్నారు. ఒక వైపు పెట్టుబడి పెరిగింది, కూలీ పెరిగింది, ట్రాన్స్‌పోర్టేషన్ పెరిగింది, డీజిల్ ధరలు పెరిగాయి, కాని ధర విషయంలో మాత్రం రూ.350 తగ్గిస్తామనే పరిస్థితి ఈరోజు ఉంది. దయచేసి, చక్కెర శాఖకు సంబంధించిన మంత్రిగారు కూడా సభలో ఉన్నారు, వారి నియోజక వర్గంలో కూడా చెరుకు రైతులు 30 రోజుల నుండి నిరాహార దీక్షలు, ధర్నాలు చేస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలోని చెరుకు రైతులందరూ ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే దీని మీద ఒక నిర్ణయం తీసుకోకపోతే, చెరుకు రైతులు కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉంది. పోయిన సంవత్సరం కూడా గిట్టుబాటు ధర రాకపోవడం వలన దాదాపు ఒక్క మెదక్ జిల్లాలోనే ఆరుగురు చెరుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మరి ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం స్పందించకపోతే, తిరిగి చెరుకు రైతుల ఆత్మహత్యలకు మనమే కారకులమవుతాం, మనమే దానికి బాధ్యత

వహించాల్సి ఉంటుంది. గనుక ప్రభుత్వం వెంటనే రూ.3 వేల మద్దతు ధర చెల్లించాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

అదేవిధంగా సన్న వడ్ల విషయంలో కూడా చాలా అన్యాయం జరిగిపోయింది. పోయిన సంవత్సరం బీపీటీ సన్న రకం వడ్లకు రూ.16 వందలు అనుకుంటే, ఈసారి కేవలం రూ.900 కూడా రానటువంటి పరిస్థితి ఉంది. అసలు ఎంత దుర్మార్గం అంటే, ఈరోజు దుడ్డు వడ్లు వేసుకుంటే ఒక ఎకరానికి అయిదు పుట్లు వస్తాయి, సన్న వడ్లు వేసుకుంటే ఎకరాకు కేవలం మూడు పుట్లు మాత్రమే వస్తాయి. అంటే సగమే వస్తాయి. కాబట్టి, సన్న వడ్లకు డబల్ ధర ఉండాలి. కానీ దుడ్డు వడ్లు సన్న వడ్లకంటే కూడా తక్కువ ధరకే వచ్చాయి. అక్కడ కూడా తెలంగాణా వారికి అన్యాయం జరిగింది. కారణమేమంటే, ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, సన్న వడ్లకు ఎక్స్‌పోర్టుకు బయటకు తీసుకుపోవడానికి పర్మిషన్ ఇచ్చినటువంటి సమయానికి తెలంగాణా ప్రాంతంలోని ధాన్యాన్నంతా రైతాంగం అమ్మేసుకున్నారు. ఆ తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఆ నిర్ణయం వలన కూడా తెలంగాణా ప్రాంతానికి చెందిన రైతులకు ఎటువంటి న్యాయం జరగలేదు. అందువల్ల ప్రభుత్వాన్ని మేం కోరేదేమిటంటే, ఏ నిర్ణయం తీసుకున్నాగాని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల రైతులకు అనుకూలంగా సరియైన సమయంలో నిర్ణయం తీసుకుంటేనే, రాష్ట్రంలోని రైతులకు ఉపయోగపడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తుఫానులు, కరువులు వచ్చినప్పుడు ఆదర్శ రైతుల వ్యవస్థ మీద ప్రభుత్వం ఆధారపడింది. ఎన్యూమరేషన్ విషయంలో ఆదర్శ రైతులు ఇళ్లల్లో కూర్చొని రాసుకోవడం... వాళ్ల సొంత పార్టీకి సంబంధించిన వారికి రాయడం వల్ల చాలా మంది న్యాయంగా పరిహారం పొందాల్సిన రైతులు నష్టపరిహారం పొందలేని పరిస్థితి ఉంది. దీని పైన కూడా క్రాస్ చెక్ ఉండాలి. ఆదర్శ రైతులెవరైనా తప్పు రాస్తే వారిని తీసేయడం గానీ, లేదా ప్రభుత్వం యంత్రాంగామే ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఇన్వాల్వ్ అయ్యి, నిజంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేవిధంగా ఎన్యూమరేషన్‌లో కూడా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నేను తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా వ్యవసాయ రంగంలో కూడా తెలంగాణా ప్రాంతానికి ఎందులో చూసినాగానీ అన్నింటిలో అన్యాయం జరుగుతోంది. ప్రత్యేకంగా కొన్ని ఉదాహరణలు చెబుతాను. కనీసం వ్యవసాయ శాఖా మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి వారి రిప్లైలో ఈ జరుగుతున్న అన్యాయాలను సవరిస్తూ, తెలంగాణాకి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ మధ్యనే ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్సుకు సంబంధించి ఒక జీఓను తీసుకువచ్చారు. జీఓ నెం.875 తేది.01.07.2010 వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్‌కు సంబందించిన జీఓ. ఆ జీఓలో చూస్తే రెడ్ చిల్లీ క్రాప్ ఇన్ వరంగల్ జిల్లాకు సమ్ అష్యూర్డ్ రూ.20 వేలు పెట్టారు. రెడ్ చిల్లీ ఇన్ గుంటూరు జిల్లాకు సమ్ అష్యూర్డ్ రూ.30 వేలు పెట్టారు. మా వరంగల్ జిల్లాలో నాసిరకం మిర్చి పండుతుందా? వరంగల్ జిల్లాకు రూ.20 వేలు పెట్టారు. గుంటురు జిల్లాకు రూ.30 వేలు పెట్టారు. ఈ రకమైన వివక్ష ఎందుకు తెలంగాణా ప్రాంతం మీద చూపిస్తున్నారు. తెలంగాణా జిల్లాలకు కూడా రూ.30 వేలు పెట్టండి. మా దగ్గర కూడా మంచి రైతాంగం ఉంది, మంచి విత్తనాలు వేస్తున్నారు, మంచి పంట పండించే పరిస్థితి ఉంది. ఇటువంటి వివక్షను ఇప్పటికైనా విడనాడాలని, ఇన్సూరెన్స్ అనేది రాష్ట్రమంతా ఒకే విధంగా ఉండేలా చూడాలని, వరంగల్ జిల్లాలో రూ.20 వేలు గుంటూరు జిల్లాలో రూ.30 వేలు ఇన్సూరెన్స్ అనే విధానాన్ని సవరించుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 11.30

అదే విధంగా పంప్‌సెట్లకు సంబంధించి ఈ మధ్యలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ పథకం కింద జిల్లాలకు పంపుసెట్లు పదివేల రూపాయల సబ్సిడీ మీద మంజూరు చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ కూడా ప్రాజెక్టులు, కాలువలు లేవు కనుక మా బ్రతుకంతా బోర్ల మీద, మోటర్ల మీద ఆధారపడి ఉంటుంది. కరెంటును, మోటర్లను నమ్ముకునే మాకు పంపుసెట్లను ఎక్కువ ఇస్తారా లేదంటే ఎక్కడైతే కెనాల్స్ ఉన్నాయో ఎక్కడైతే ఇరిగేషన్ ఉందో ఆ జిల్లాలకు పంపుసెట్లు ఇస్తారో మాకైతే అర్థం కావడం లేదు. తెలంగాణ మంత్రులు పెద్దలు జానారెడ్డిగారు కూడా ఉన్నారు కనుక ఈ వివక్షను ఒకసారి గమనించాలని వారిని కోరుతున్నాను. పంప్‌సెట్ల అలాట్‌మెంట్‌లో ఒక పంప్‌సెట్‌కు పదివేల రూపాయల సబ్సిడీ ఇచ్చే విషయంలో కృష్ణా జిల్లాకు 843 పంప్‌సెట్లు ఇచ్చారు, గుంటూరు జిల్లాకు 742 పంప్‌సెట్లు, నెల్లూరు జిల్లాకు 586 పంప్‌సెట్లు ఇచ్చారు కానీ మా ఆదిలాబాద్ జిల్లాకు వచ్చేసరికి కేవలం 161 పంప్‌సెట్లు ఇచ్చారు, మెదక్ జిల్లాకు 232 పంప్‌సెట్లు, అత్యధిక రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పాలమూరు జిల్లాకు 324 పంప్‌సెట్లు ఇచ్చారు. అంటే నీటి పారుదల ఉన్న ప్రాంతానికి, నీటి పారుదల లేని ప్రాంతానికి ఒకటే రకంగా పెడితే ఎట్లా? తెలంగాణ ప్రాంత ప్రజల బ్రతుకే బోర్లు, మోటర్ల మీద ఆధారపడి ఉంటుంది కనుక వీరికి సబ్సిడీని ఎక్కువగా ఇవ్వాల్సిన అవసరమున్నది.

ఇక ఎరువుల గురించి చెప్పాలంటే ఎరువుల విషయంలో కూడా తెలంగాణ రైతులకు కరువే. తెలంగాణ ప్రాంతంలో ఎరువుల గురించి ప్రతి సంవత్సరం రైతులు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేసి పోలీసులతో లాఠీ దెబ్బలు తిన్న తర్వాతనే రైతుల కళ్లు తుడిచి వారి ఆకలి చల్లారిపోయిన తర్వాత ఎరువులు ఇచ్చే పరిస్థితులుంటాయి. ఎరువుల కొరత అనేది సీమాంధ్ర ప్రాంతాలలో కనబడవు. తెలంగాణ ప్రాంతంలో మొట్ట మొదట పంటలు పెడతారు కనుక తెలంగాణ రైతులకు ఎరువులు కూడా కరువే అవుతున్నాయి. ఈ ప్రభుత్వం ఎందుకు ఎరువుల విషయంలో తెలంగాణ ప్రాంతం రైతాంగం పట్ల ఈ రకమైన వివక్ష చూపుతున్నదని నేను అడుగుతున్నాను. ఇది ఒక సంవత్సరం జరిగిందో లేదంటే ఒక పంటకు జరిగిందో కాదు గత నాలుగైదు సంవత్సరాల నుంచి కూడా ఇదే పద్ధతి కొనసాగుతున్నది. తెలంగాణ రైతాంగానికి ఎప్పుడు కూడా సకాలంలో ఎరువులు రావు. వారికి ఆకలి అయినప్పుడు అన్నం దొరకదన్నట్లుగా పంటకు సరైన సమయంలో ఎరువులు దొరకని పరిస్థితి ఉంటే వాళ్లు పొలంలో పని చేసుకోవాలా లేదంటే ఎరువుల బస్తాల కోసం మార్కెట్లో ఉండాలా అన్నది అర్థం కాని పరిస్థితి. తెలంగాణ రైతులు ఎరువుల బస్తాల కోసం కూడా కాళ్ల చెప్పులు అరిగేటట్లుగా తిరిగే పరిస్థితి ఉన్నది కనుక ఇప్పటికైనా ఈ ఎరువుల కరవును నివారించాలి. తెలంగాణ ప్రాంతంలో కూడా రైతాంగానికి అవసరమైన ఎరువులను ముందే స్టాక్ చేసి రైతులను ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

అదే రకంగా విత్తనాల గురించి చెప్పాలంటే రబీ పంటకు కూడా మా తెలంగాణ ప్రాంతంలో విత్తనాలు దొరకక రైతులందరూ వెళ్లి మార్కెట్ యార్డుల మీద కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, వరంగల్ వంటి ప్రాంతాలలో దాడులు చేసిన సందర్భాలున్నాయి. మా ప్రాంతం వారు రబీ పంటలో వీలైనంత వరకు ఎక్కువగా వరి పంట వేస్తారు. IR 64 గానీ MPU 1010 విత్తనాలుగాని కావాలని రైతులందరూ మార్కెట్ యార్డుల చుట్టూ తిరిగినా కూడా విత్తనాలు దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయి.

స్ప్రింకర్ల కేటాయింపులో కూడా తెలంగాణ జిల్లాలకు నీటి పారుదల అవకాశాలు తక్కువ కనుక మా ప్రాంతంలో స్ప్రింకర్లను ఎక్కువ కేటాయించమంటే, కేటాయించకుండా వివక్ష చూపుతున్నారు.

తెలంగాణ ప్రాంత రైతులకు క్రాప్ లోన్‌ల విషయంలో కూడా అన్యాయం జరుగుతున్నది. Scale of finance నిర్ణయించేటప్పుడు క్రాప్ లోన్‌లలో కూడా తెలంగాణ జిల్లాలకు చాలా తక్కువ కేటాయిస్తున్నారు. మీరు ఒకసారి డాటాను పరిశీలించినట్లైతే ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, గుంటూరుకు సంవత్సరానికి ఎంత క్రాప్‌లోన్ ఇచ్చారు? అదే తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలకు ఇచ్చిన క్రాప్ లోన్‌లు ఎంత అనేది చూడండి. ఇందులో సగానికి సగం తేడా ఉన్నది. క్రాప్ ఇన్సూరెన్స్‌లో కూడా అదే రకమైన వివక్ష ఉన్నది. క్రాప్ లోన్‌లలో అదే రకమైన అన్యాయం జరుగుతున్నది, క్రాప్ ఇన్సూరెన్స్‌లలో కూడా గమనించినట్లైతే గత ఆరు సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రానికి వచ్చిన క్రాప్ ఇన్సూరెన్స్‌లో యనభై శాతం సీమాంధ్ర జిల్లాలకిచ్చారు. తెలంగాణ జిల్లాలకు పది, ఇరవై శాతం కూడా గత ఆరు సంవత్సరాలలో క్రాప్ ఇన్సూరెన్స్‌లలో కూడా న్యాయం జరగడం లేదు.

ఈ ప్రభుత్వం మొన్న ఎన్నికల మ్యానిఫెస్టోలో రెండే విషయాలు చెప్పారు. అవి ఏమింటంటే మేం మళ్లీ అధికారంలోకి వస్తే తెల్ల రేషన్ కార్డుల మీద ఇప్పుడిచ్చే నాలుగు కిలోల బియ్యం ఆరు కిలోలు చేస్తామన్నారు, రెండవది, రైతాంగానికి తొమ్మిది గంటల కరెంటునిస్తామన్నారు. తెలంగాణ రైతాంగమంతా కూడా కరెంటు మీద ఆధారపడి ఉన్నారు కనుక మేం ప్రభుత్వాన్ని ప్రశ్నించేదేమిటంటే మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయింది. రిజర్వాయర్లలో పూర్తి స్థాయిలో నీటి మట్టం ఉవ్వది కాబట్టి కనీసం ఇప్పటికైనా తెలంగాణ రైతులను నిజంగా మీరు ఆదుకోవాలంటే తొమ్మిది గంటలు నాణ్యమైన కరెంట్‌నిచ్చి తెలంగాణ రైతాంగాన్ని కాపాడండి, మీరిచ్చిన మాటను నిలబెట్టుకోమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా, కొన్ని ముఖ్యమైన డిమాండ్లను మీద్వారా ప్రభుత్వం ముందు సూటిగా పెడుతున్నాము. (1) అధిక వర్షాల వల్ల గానీ తుఫాన్‌లవల్ల గానీ ఏ రైతాంగమైతే నష్టపోయిందో ఆ రైతులందరికీ ప్రభుత్వం ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ ఏ మూలకు సరిపోయే పరిస్థితులు లేవు కనుక నష్టపోయిన వరి రైతులకు గానీ కాటన్ రైతులకు గానీ ఒక్కొక్కరికి పదివేల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీనివ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఇన్‌పుట్ సబ్సిడీని కేవలం చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే ఇస్తున్నారు. వారితోబాటు నష్టపోయిన అందరు రైతులకు ఎలాంటి వివక్ష లేకుండా పదివేల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీని అందజేయాలని కోరుతున్నాను.

ఇంకొకటి రంగు మారిన ధాన్యం గాని, తడిసిన కాటన్‌ను కూడా ప్రభుత్వం తప్పనిసరిగా కొనుగోలు చేయాలి, అంతే కాకుండా వారికి కనీస మద్దతు ధర పొందేలా రంగు మారినా, మొలకెత్తినా తడిసిన కాటన్‌ను కూడా ప్రభుత్వం కొనడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలి. ఇక ఏ మాత్రమూ ఆలస్యం చేయొద్దు, ఆలస్యం చేస్తే రైతులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉన్నది. మన పక్క రాష్ట్రాలైన పంజాబ్, తమిళనాడులో వాళ్లు ఏ రకంగా చేస్తున్నారనేది మీరు గమనించండి. తేమ శాతం గురించి తమిళనాడు వారు కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి మూడు, నాలుగు శాతం సడలింపు చేసుకున్నారు. మన దగ్గర కూడా 32 మంది ఎంపీలున్నారు, ఎందుకు కేంద్రాన్ని ఒత్తిడి చేయలేకపోతున్నారు? కేంద్రంలో కూడా మీ ప్రభుత్వమే

ఉన్నప్పుడు తేమ శాతాన్ని సడలింపజేయండని, రంగు మారిన, మొలకెత్తిన మొత్తం ధాన్యాన్ని రైతుల నుంచి ప్రభుత్వమే కొనడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

ఇంకొక ముఖ్యమైన సూచన మేం చేయదల్చుకున్నదేమిటంటే క్రాప్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తెల్ల రేషన్‌కార్డుదారులను ఉచితంగా ఆరోగ్యశ్రీలో చేర్చడం జరిగింది. క్రాప్ ఇన్సూరెన్స్‌లో కూడా మీరు అదే విధంగా ఒక నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వానికి కూడా మంచిది. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రాంతంలో తుఫాను వస్తుంది, ఇంకొక ప్రాంతంలో కరవు వస్తుంది, ప్రభుత్వం నిజంగా రైతులను ఆదుకోలేకపోతున్నది. ఆదుకోవడానికి కూడా చాలా డబ్బు ఖర్చు అవుతున్నది కనుక క్రాప్ ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా మొత్తం రైతులకు ప్రభుత్వమే వర్తింపజేయండి. ఎవరైతే క్రాప్ లోన్‌లు తీసుకుంటున్నారో, బ్యాంకు లోన్‌లు తీసుకుంటున్నారో ఆ రైతులకు ఆటోమేటిక్‌గా క్రాప్ ఇన్సూరెన్స్ కట్ అవుతున్నది. బ్యాంకు లోన్‌లు తీసుకోని రైతులకు కూడా ప్రభుత్వమే వారి తరఫున ఇన్సూరెన్స్ కట్టినట్లైతే శాశ్వతంగా ఈ సమస్య పరిష్కారమవుతుంది. ఇటువంటి విపత్కర పరిస్థితులలో రైతాంగాన్ని మనం ఆదుకోవడానికి అవకాశముంటుంది కనుక ఆరోగ్యశ్రీ మాదిరిగా రైతులకు ఏదైనా ఒక నూతన పథకాన్ని ప్రవేశపెట్టి రైతులందరికీ క్రాప్ ఇన్సూరెన్స్ పథకాన్ని మొత్తంగా వర్తింపజేస్తే కొంత వరకు సమస్య వెసులుబాటు కలిగే అవకాశముంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

అదే విధంగా రబీ పంట వేసుకోవా లంటే మా దగ్గర ఇప్పటికే లో ఓల్టేజీ సమస్య ఉన్నది. నిన్న అల్లీపూర్ అనే గ్రామంలో కరెంట్ సరిగా రావడం లేదు లో ఓల్టేజీ ఉన్నది, వరినార్లు ఎండిపోతున్నాయని రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేసే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడే ఈ రకమైన పరిస్థితి ఉంటే జనవరి, ఫిబ్రవరి మాసాలలో తీవ్రమైన ఇబ్బందులు ఉంటాయి, ఈ సంవత్సరం వర్షాలు బాగా పడినందున బావులలో, బోర్లలో నీళ్లు ఉన్నాయి కనుక కరెంట్ సమస్య చాలా తీవ్రంగా వచ్చే అవకాశముంటుంది. అందువల్ల ప్రభుత్వం తొమ్మిది గంటల నాణ్యమైన కరెంటునివ్వండి. ప్రతి జిల్లాకు వెయ్యి, రెండు వేల అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ముందే స్టాక్ పెట్టి ఎక్కడ లో ఓల్టేజీ వచ్చినా ఆ ట్రాన్స్‌ఫార్మర్లను అందజేసి లో ఓల్టేజీ వల్ల పంటలు ఎండిపోని విధంగా ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహ రించేందుకు అనుకూలమైన, అవసరమైన చర్యలన్నీ తీసుకోవాలని మేం ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

అదే విధంగా రబీ పంటకు అవసరమైన ఎరువులు గానీ విత్తనాలు గానీ వ్యవసాయ పనిముట్లను కూడా ముందే అందుబాటులో ఉంచండి, ప్రతిసారీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఆ విధంగా కాకుండా రబీ పంటకు కూడా అవసరమైన ఎరువులు విత్తనాలను ముందుగానే రెడీ చేయాలని కోరుతున్నాను.

చివరగా, అధిక వర్షాల వల్ల, తుఫానుల వల్ల ఏ రైతాంగానికైతే నష్టం జరిగిందో వారందరూ తీసుకున్న ఋణాలన్నింటిని మాఫీ చేయాలని, తిరిగి వారికి కొత్త ఋణాలను అందజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో పదే పదే ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో వ్యవసాయం లాభసాటిగా లేదనే విషయం, రైతుకు కనీసం గిట్టుబాటు

ధర రాని కారణంగా ఈరోజు రైతులు తమ భవిష్యత్తు ఏ రకంగా ఉంటుందనే ఆందోళనతో ఆంధ్రప్రదేశ్‌లోని రైతుల పరిస్థితులు మనకందరికీ తెలుసు. వ్యవసాయం చేద్దామంటే విత్తనాలు దొరకవు, ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనాలేమో నకిలీవి, చివరకు క్రిమిసంహారక మందులు కూడా దొరకవు. అవి కూడా బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి. అంతే కాకుండా ఎరువుల కోసం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. రైతులు ఎరువుల కోసం క్యూలో నిలబడి పోలీసుల చేతిలో లాఠీ చార్జీలకు గురి కావలసి వస్తున్నది. పెరిగిన రైతుల కూలీల ఖర్చు, రైతు శ్రమ లెక్కించి చూసినట్లైతే రైతులకు ఏ మాత్రం వ్యవసాయం గిట్టుబాటు కాదనే విషయం మనదకందరికీ తెలిసిందే.

ఉ.11.40

పెరిగినటువంటి కూలీల ఖర్చు, రైతుల శ్రమ ఈరోజున లెక్కించి చూసినట్లైతే రైతులకు ఏమాత్రం కూడా వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదనే విషయం మనకందరికి తెలిసిందే. కానీ, పుండు మీద కారం చల్లినట్టు ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు కురియడం, తుఫాన్‌ల వల్ల రైతులు అనేక రకాలుగా నష్టపోవడం, దాంట్లో ప్రధానం డెభై శాతం కౌలు రైతులున్నారు. కౌలు రైతులకు ఋణాల మంజూరీలో గానీ, నష్టం సంభవించినప్పుడు నష్ట పరిహారం చేసి వారిని ఆదుకునేటటువంటి పరిస్థితి కూడా రాష్ట్రంలో ఈరోజున లేని నేపథ్యంలో రాష్ట్ర రైతాంగం ఉన్నది. దురదృష్టమేమిటంటే, చేతికొచ్చిన ధాన్యాన్ని కొంతమంది కోత కోసి కళ్లాల్లో పెట్టారు, మరి కొంత మంది ఇంకో వారంలో పంట కోతను కోసే క్రమంలో వుండి, చేతికొచ్చినటువంటి పంట ఈరోజున వచ్చిన వర్షం కారణాన ఇబ్బందికి గురిచేసినటువంటి పరిస్థితి. కోసిన పంట తిరిగి మొలకెత్తేటటువంటి పరిస్థితి కనబడుతోంది. పూర్తిగా రైతాంగం సర్వస్వం కోల్పోయినటువంటి పరిస్థితి ఉంది. మార్కెట్‌కు పంటను రేపో, మాపో రైతాంగం తరలిద్దామనే పరిస్థితుల్లో ఈ యొక్క భారీ మరియు అకాల వర్షాల కారణంగా మొత్తం ధాన్యమంతా కూడా వర్షానికి తడిసి మరల మొలకెత్తినటువంటి పరిస్థితిని మనం చూస్తున్నాం. దాని కారణంగా మొత్తం ధా న్యం చాలా వరకు మొలకెత్తడమే గాకుండా కొంత వరకు వరద నీటిలో కొట్టుకుపోయింది. పూర్తిగా రంగు మారినటువంటి ధా న్యం మాత్రమే రాష్ట్రంలోని పదిహేను జిల్లాల్లో మనకు మిగిలిన విషయం మనకందరికి తెలిసిందే. నీళ్లల్లో నిండ మునిగి రైతాంగం పూర్తిగా నష్టపోయారు.

అధ్యక్షా, ఇరవైఐదు శాతం రంగు మారిన ధా న్యం కూడా రైతులు పండించినటువంటి పంటలో రైతుకు చేరే పరిస్థితి ఈరోజున కనబడడం లేదు. మనకు తెలుసు, గతంలో కృష్ణా నది ఉప్పొంగినప్పుడు ఐదు జిల్లాల రైతులు ఏ రకంగా నష్టపోయారో కూడా మనం చూశాం. ఆ తరువాత లైలా తుఫాన్ వచ్చింది. అనంతరం ఓషియన్ అనే తుఫాన్ వచ్చింది, మరల జల్ వచ్చింది, ఇప్పుడేమో పూర్తిగా హెల్‌గా మారిపోయింది. పూర్తిగా ఈరోజున రైతాంగం ముందు హెల్ తప్ప ఇంకేమి కనిపించలేనటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో అకాల వర్షాలు సంభవించాయి. రైతాంగాన్ని ఆదుకొని, వ్యవసాయ రంగాన్ని రాష్ట్రంలో నిలబెట్టలేకపోతే భవిష్యత్తు అంధకారమే. ప్రభుత్వం రైతులను ఈరోజున ఉదారంగా ఆదుకొని, వాళ్లకు మేమున్నామనే విధంగా వెన్నుతట్టి ఆదుకోలేని పరిస్థితి లేకపోతే, దేశంలోగానీ, రాష్ట్రంలోగానీ ఈరోజున వ్యవసాయ సంక్షోభం వచ్చేటటువంటి పరిస్థితి వున్నదనే విషయాన్ని కూడా మనం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరముంది. రైతుల గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి. జిల్లా కలెక్టర్ వారి గోడు పట్టించుకుంటాడా, వ్యవసాయ శాఖ

మంత్రిగానీ, ముఖ్యమంత్రిగానీ వారి గోడు పట్టించుకుంటారా, జిల్లా ఇంఛార్జ్ మంత్రి పట్టించుకుంటారా, ఎవరికి గోడు చెప్పుకోవాలో దిక్కులేనటువంటి పరిస్థితిలో ఈరోజున వ్యవసాయ రైతులు వున్నారు. రైతాంగం వున్నది. ఆరకంగా రైతులు తీవ్రమైనటువంటి ఆందోళనలో వున్నారనేటటువంటి విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాల్సినటువంటి అవసరం వుంది. వాళ్లల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాల్సిన టువంటి అవసరముంది. ఈయొక్క శాసన సభ ద్వారా రాష్ట్రంలోని పదిహేను జిల్లాల రైతులకు మీకు మేమున్నామని, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అండగా వుంటుందని, అన్ని రాజకీయ పార్టీల సహకారంతో మిమ్మల్ని ఆదుకుంటామనే భరోసాను, ఒక విశ్వాసాన్ని, కాన్ఫిడెన్స్‌ను రైతాంగానికి కల్గించాలి. అది కూడా ఈ చర్చ ద్వారానే వారికి కల్గించాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈరోజున పంటల బీమా పథకం వుంది. ఈ పథకం పనికి రాకుండా పోయింది. రైతులకు పంటల బీమా పథకంపై విశ్వాసం సన్నగిల్లిన విషయాన్ని కూడా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాల్సినటువంటి పరిస్థితి, అవసరం వుంది. దేశంలోని చాలా రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తుల మీద ఏ రకమైనటువంటి ట్యాక్స్ లేదు. కానీ, మన రాష్ట్రంలో సేల్స్ ట్యాక్స్ మరియు వ్యాట్ పేరు మీద ట్యాక్స్ వసూలు చేస్తోందీ ప్రభుత్వం. అదే దేశంలోని ఇతర రాష్ట్రాలైన పంజాబ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాలను తీసుకున్నా, ఇంకా అనేక రాష్ట్రాల్లో ఏ రకమైన ట్యాక్స్ వ్యవసాయోత్పత్తులపై లేదు. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలోనే ఈరోజున అన్నపూర్ణగా పేరొందినటువంటి మన రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తుల మీద వ్యాట్ విధించడమేదైతే వుందో అది చాలా దుర్భరం. మన రాష్ట్రంలో మార్కెట్ సెస్ మరియు సేల్స్ ట్యాక్స్ వంటివన్నీ వున్నాయి. ఈరోజున రాష్ట్రంలో రైతులు పంటను అమ్మబోతే అడవి, కొనబోతే కొరివిగా మారిపోయినటువంటి పరిస్థితులున్నాయి. ఈరోజున వ్యవసాయదారులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడం కోసం అనేక రకాలుగా ఇబ్బందులకు గురౌతున్నారు. ఒకవైపు మధ్యదళారులు మరొకవైపు మిల్లర్ల మధ్య, రైతులు వాళ్ల యొక్క దయాదాక్షిణ్యాల మధ్య తాము పండించిన ఉత్పత్తులను అమ్ముకోవాల్సినటువంటి పరిస్థితి. ప్రత్తి, మిర్చి, ధాన్యం, పొగాకు పంటను దేన్ని తీసుకున్నా సరే అన్ని రకాలైన రైతులు పండించే ఏ రకమైన వ్యవసాయోత్పత్తి అయినా కూడా అమ్ముకునే సమయంలో అనేక రకాలుగా వారు ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితులను మనం చూస్తున్నాం.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి సహాయాన్ని రాబట్టడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుండె మీద చేయి పెట్టుకుని ఆలోచన చేయాల్సినటువంటి అవసరం వుంది. గత సంవత్సరాలతో పోల్చుకుంటే, 2004వ సంవత్సరం నుంచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా ఎంత మేరకు రాష్ట్రానికి కేంద్రం ద్వారా ఆర్థిక సహాయాన్ని తీసుకువచ్చామనే విషయంపై కూడా ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే కేంద్రంలో కూడా యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలో వుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందన బాధాకరం. కేంద్రం పూర్తిగా మన రాష్ట్రం పట్ల వివక్షత చూపుతున్నది. సవతి తల్లి ప్రేమను చూపిస్తోంది. కక్ష కట్టినట్టుగా వ్యవహరిస్తోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి సహాయాన్ని రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. గత ఆరు సంవత్సరాల కాలం నుంచి కేంద్రాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు 52,553 కోట్ల రూపాయలను సహాయం కోసం మనం అర్థించాం. అందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేవలం 1,994 కోట్ల రూపాయలను మాత్రమే సహాయం క్రింద ఇచ్చింది. అంటే, మనం అడిగిన దాంట్లో నాలుగు నుంచి ఐదు శాతానికి మించి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి సహాయం చేయలేదు. 2004-05వ సంవత్సరంలో కరువొచ్చింది, సునామి వచ్చింది, ఆ కారణంగా

1,407 కోట్ల రూపాయల సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడిగితే, మనకు కేంద్రం ఇచ్చింది కేవలం 118 కోట్ల రూపాయలు. 2005-06వ సంవత్సరంలో రాష్ట్రంలో వరదలు, తుఫానులు వచ్చాయి. అప్పుడు 2,470 కోట్ల మేర సహాయాన్ని అర్థిస్తే, కేవలం 100 కోట్ల రూపాయలను మాత్రమే ఇచ్చింది. 2006-07వ సంవత్సరంలో వరదలు, సైక్లోన్, తుఫానులు వచ్చి, కరువొచ్చిన కారణంగా రాష్ట్రం అతలాకుతలం అయింది. అప్పుడు కేంద్రాన్ని సహాయం క్రింద 4,215 కోట్ల రూపాయలను అడిగితే 200 కోట్ల రూపాయల సహాయాన్ని చేసింది. అదే విధంగా మరల 2007-08వ సంవత్సరంలో రాష్ట్రంలో వరదలు వచ్చాయి. అప్పుడు కూడా కేంద్రం రాష్ట్రానికి ఏమి సహాయం చేయలేదు. 2008-09వ సంవత్సరంలో రాష్ట్రంలో హెవీ రైన్స్ వచ్చిన కారణాన కేంద్రం సహాయం క్రింద 28 కోట్ల రూపాయలనిచ్చింది. 2009-10వ సంవత్సరంలో రాష్ట్రంలోని కర్నూలు జిల్లా ప్రాంతంలోని ఐదు జిల్లాల్లో కృష్ణా నది ఉప్పొంగినప్పుడు 21,814 కోట్ల రూపాయల సహాయాన్ని రాష్ట్రం అర్థిస్తే, కేంద్రం 600 కోట్ల రూపాయల పైచిలుకు ఇచ్చింది. అదే విధంగా ఈమధ్యే రాష్ట్రానికి లైలా తుఫాను వచ్చినప్పుడు 1,357 కోట్ల రూపాయలనడిగితే, కేంద్రం 81 కోట్ల రూపాయల సహాయాన్ని ఇచ్చింది. ఈ రకంగా కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం కష్టాల్లో వున్నప్పుడు ప్రజలను ఆదుకోవడానికి చేయూతనివ్వడం లేదు. చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజల మీద కాంగ్రెస్ పార్టీ చేయి పెట్టి భస్మాసుర హస్తం పెడుతోంది తప్ప చేయూతనివ్వడంలేదనే విషయాన్ని మీరంతా ఆలోచన చేయాల్సిన అవసరముందని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మీద్వారా సభకు ఒక విషయాన్ని తెలియజేయదలచాను. మన రాష్ట్రానికి ప్రక్కనే వున్న కర్ణాటకలో బి.జె.పి. ప్రభుత్వం అధికారంలో వుంది. అక్కడ వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం అక్కడి ప్రజలు ఆ ప్రభుత్వాన్ని అర్థిస్తే, ప్రతి రైతుకు రెండు వందల రూపాయల బోనస్‌ను ఇచ్చింది. ఇక్కడ మన ప్రభుత్వానికి ఏమైంది అధ్యక్షా. మనం కూడా లక్షా పదమూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకున్నాం. అన్నపూర్ణగా పేరొందినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎందుకు బోనస్‌ను రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించదో అర్థం కావడం లేదు. ఆ విషయాన్ని కూడా నేను మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, నేను ఈ నెల ఎనిమిదవ తారీఖున స్వయంగా మా బి.జె.పి. ప్రతినిధి బృందంతో ప్రధాన మంత్రిగారిని వరదల విషయంలో కలిశాను. ఈ మధ్యే మా పార్టీ జాతీయ నాయకులైనటువంటి శ్రీ ఎల్.కె. అద్వాని గారు, పార్లమెంట్‌లో ప్రతిపక్షపార్టీ నాయకురాలైనటువంటి శ్రీమతి సుష్మా స్వరాజ్ గారు, రాజ్యసభలో ప్రతిపక్షనాయకులైనటువంటి శ్రీ అరుణ్ జైట్లీ గారు, శ్రీ యం.వెంకయ్య నాయుడు గారు తదితరులంతా కలిసి వరదలకు సంబంధించి విషయమై, రైతులు నష్టపోయిన కారణంగా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిచాల్సిన అవసరముందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదుకోవాలని బి.జె.పి. హై లెవెల్ కమిటీ ప్రతినిధి బృందం ప్రధాన మంత్రిని, వ్యవసాయ శాఖా మంత్రిగారైన శ్రీ శరద్‌పవార్ గారిని కలిసింది. వ్యవసాయ శాఖా మంత్రితో సుమారు గంటన్నర సేపు చర్చించడం జరిగింది. కానీ వారు ఆ సందర్భంగా ప్రతినిధి బృందానికి చెప్పిందేమిటంటే, ఇంతవరకు ప్రభుత్వం నుంచి రిపోర్టు రాలేదని, రాగానే కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపించి వాళ్లు అంచనా వేసిన తరువాత సహాయం చేయడం కొరకు ఆలోచన చేస్తామని చెప్పడం జరిగింది. అదే విధంగా బియ్యం ఎగుమతి విషయంలో ఆంక్షలను తొలగించాలని కూడా చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రత్తి పంటను ఎక్స్‌పోర్ట్ చేయడానికి కావల్సిన పర్మిషన్ ఇవ్వమని కూడా చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రత్తి పంట ఎక్స్‌పోర్ట్‌ను బ్యాన్ చేయకూడదని కూడా చెప్పడం జరిగింది. ప్రధాన మంత్రి గారు ఆ విషయాల్లో కొంత వరకు సానుకూలంగా స్పందించినా చివరకు ఏమి సహాయం ప్రకటించనటువంటి పరిస్థితుల్లో ఈరోజున కేంద్ర

ప్రభుత్వం వున్నదనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈరోజున అందరం ఆలోచించాలి. రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కాంగ్రెస్ పార్టీని కోరేదొకటే, మంత్రులు వెంటనే ఆ, యా జిల్లాల్లో కూర్చొని రైతులను ఆదుకునే విషయంలో గానీ, రైతులకు సంబంధించిన నష్టాన్ని లెక్కించడంలోగానీ, రైతులకు ధైర్యం కల్పించే విషయంలో గానీ శాసన సభ సమావేశాలు పూర్తికాగానే వెంటనే బయలుదేరాల్సిన అవసరముంది. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా బాధ్యతారహితంగా వ్యవహారిస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం జవాబుదారీ తనంతో వ్యవహారించడం లేదు. కాబట్టి ఆ యొక్క ప్రభుత్వ యంత్రాంగాన్ని గాడిలో పెట్టాల్సినటువంటి బాధ్యత కాంగ్రెస్ పార్టీకి, మంత్రి వర్గానికి కలిపి ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి బాధ్యత అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సహాయ కార్యక్రమాల్లో మంత్రి వర్గ సహచరులుగానీ, ప్రభుత్వ యంత్రాంగం గానీ పూర్తిగా భాగస్వాములు కావాల్సిన అవసరముంది.

ఉ.11.50

కాబట్టి, ప్రభుత్వ యంత్రాంగాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత కాంగ్రేస్‌పార్టీ పైన మంత్రి వర్గం పైనా ఉందని తెలియజేస్తున్నాను. సహాయ కార్యక్రమాల్లో మంత్రి వర్గ సహచరులు, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా భాగస్వాములు కావాల్సి ఉందని తెలియజేస్తున్నాను. అధికార పార్టీకి చెందిన కొంత మంది తమకు మంత్రి పదవులు రాలేదని, మంత్రి పదవులు వచ్చినా మంచి శాఖలు రాలేదని, శాఖలు వచ్చినా మంచి ఛేంబర్స్ రాలేదని, పేషీలు రాలేదని, అంతర్గత కుమ్ములాటల్లో ఈ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం ఉందే తప్ప, రాష్ట్రంలోని రైతాంగాన్ని ఆదుకొనే విషయంలో కాంగ్రేస్‌పార్టీ ప్రయత్నం చేయడం లేదు. కాంగ్రేస్ పార్టీ వారు గుండెపై చేయి వేసుకొని ఆలోచన చేయాలని కోరుతున్నాను.

డెల్టా ఆధునికీకరణ చేయాలి. అవనిగడ్డ, బందరు ప్రాంతాల ప్రక్కనే సముద్రం ఉంది. వరద నీరు సముద్రంలోకి పోవడానికి అవకాశం ఉంటుంది. కానీ ఇక్కడ కూడా నీరు పోవడం లేదు. వర్షం నీరు, వరద నీరు పొలాల్లోనే ఉండిపోతోంది. డెల్టాని ఆధునికీకరణ చేస్తే ఈ సమస్యలు రావు. యుద్ధ ప్రాతిపదికపై డెల్టాని ఆధునికీకరణ చేయాల్సిన అవసరం ఉంది. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు డెల్టా ఆధునికీకరణ పనులు చేస్తామని చెప్పారు. కానీ, ఆ పనులను ప్రారంభించలేదు. మురుగునీటి కాల్వల పూడికలను వెంటనే తీయించి, పంటపొలాల్లో పడ్డ వర్షపు నీటిని వెంటనే క్రిందకు పంపే విధంగా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. కానీ, ఆ రకంగా చేయడం లేదు. కోస్తా, తీర ప్రాంత జిల్లాలకు సంబంధించి టైమ్‌బౌన్డ్ ప్రోగ్రామ్ పెట్టి డెల్టా ఆధునికీకరణ చేసినప్పుడే రైతులను ఆదుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వర్షాలు, తుఫానులు వచ్చినప్పుడు బాధ పడుతున్నామే తప్ప కాంక్రీట్‌గా చర్యలను తీసుకోవడం లేదు. మురుగునీటి కాల్వల వ్యవస్థను మెరుగుపరచకపోతే, ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి వస్తుంది. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. పూడిక తీత పనులను కూడా వెంటనే ప్రారంభించాలి. సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, కేంద్ర ప్రభుత్వానికి పంపి, వారి సహాయం తీసుకొనే విధంగా ఆలోచించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం కూడా డెల్టా ఆధునికీకరణ కోసం, మురుగునీటి కాల్వలలోని మట్టిని తీయుటకు వెంటనే సహాయం అందించాలని కూడా కోరుతున్నాను.

నేడు కురిసిన అకాల వర్షాలను జాతీయ విపత్తుగా గుర్తించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ వర్షాల కారణంగా మొలకలెత్తి, ధాన్యం రంగు మారడం వల్ల రైతులు నష్ట పోతున్న విషయంలో కాంగ్రెస్‌పార్టీ దీన్ని జాతీయ విపత్తుగా గుర్తించాలని కోరుతున్నాను. 15 జిల్లాల్లోని రైతులు అప్పు తెచ్చి, వారి శ్రమనంతా పొలంలో పెట్టారు. కానీ వారి నోటి దగ్గరకు వచ్చిన పంట పూర్తిగా నష్టపోయిన సందర్భం నేడు ఉంది. ప్రభుత్వం రైతులను ఉదారంగా ఆదుకొనేందుకు ముందుకు వచ్చి వారికి ఆర్థిక సహాయం చేయాల్సిందిగా నేను మీకు మనవి చేస్తున్నాను. 2008వ సంవత్సరం నుండి నేటికి ఒక్క పైసా కూడా ఇన్‌పుట్ సబ్సిడీ పెంచలేదు. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న ఖర్చుని ఒకసారి ఆలోచించండి. విత్తనాలు, ఎరువులు క్రిమిసంహారక మందుల ధరలు ఏ విధంగా పెరిగాయో ఒక పర్యాయం ఆలోచించండి. వీటిని పరిగణనలోకి తీసుకొని ఇన్‌పుట్ సబ్సిడీని పెంచాలి. గతంలో మీరు చెప్పినట్లు 'వ్యాట్'ని కూడా రద్దు చేయాలని కోరుతున్నాను. ఋణాలను రీ షెడ్యూల్ చేయాలి. వడ్డీని పూర్తిగా రద్దు చేయాలి. అదే విధంగా సబ్సిడీని కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఎఫ్.సి.ఐ. నిబంధనలను సడలించాలని కోరుతున్నాను. ఎఫ్‌సిఐ రంగుమారిన ధాన్యాన్ని కొనడం లేదు, మాములు ధాన్యాన్ని కొనడం లేదు. రంగుమారిన ధాన్యాన్ని పంజాబ్‌లో ఎఫ్‌సిఐ. కొనుగోలు చేసింది. కానీ, మన రాష్ట్రంలో ఎందుకు వివక్షత చూపుతోందో అర్థం కావడం లేదు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. రంగుమారిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్‌గా మార్చవచ్చు. కాబట్టి రంగుమారిన ధాన్యాన్ని ఎఫ్.సి.ఐ. కొనుగోలు చేసి, దాన్ని బాయిల్డ్ రైస్‌గా మార్చి, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి అవకాశం ఉంటున్నందున, వారు వెంటనే సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రైతాంగాన్ని ఆదుకోవాలంటే, ధాన్యం రవాణా విషయంలో ఉన్న ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆంక్షలను ఎత్తివేయాలని కోరుతున్నాను. అదే మాదిరిగా ఇంటర్ స్టేట్ ధాన్యం రవాణా ఆంక్షలను కూడా ఎత్తివేయల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌తో సహా అన్ని గోడౌన్స్‌లో బాయిల్డ్ రైస్ నిల్వలు పేరుకుపోయాయి. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆయా జిల్లాలకు బాయిల్డ్ రైస్ పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బియ్యం అంతా ఆంధ్ర ప్రదేశ్ వేర్ హౌస్ లోనే ఎందుకుందని ఎఫ్.సి.ఐ. వారిని అడిగితే, రైల్వే వారు రేక్స్ ఇవ్వడం లేదని తెలిపారు. వెంటనే రైల్వే శాఖ మంత్రి గారితో మాట్లాడి మన గోడౌన్స్, వేర్ హౌస్‌లో ఉన్న ధాన్యాన్ని ఆయా రాష్ట్రాలకు పంపించడానికి రేక్స్‌ని ఏర్పాటు చేయించాలని తెలియజేస్తున్నాను. ఈ రేక్స్‌ని సిమెంట్ కంపెనీలకు ఇస్తున్నారు. ఎందుకుంటే వారి నుండి కమీషన్ వస్తుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : ముగిస్తున్నాను. ఈ రేక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో 'అగ్రీ ఎమర్జెన్సీ'ని పెట్టి ఈ రైతాంగాన్ని ఆదుకోవాలని తెలియజేస్తున్నాను. రైతులకు సంబంధించి ప్రభుత్వం ఏ రకమైన పట్టింపులకు పోకుండా, రాజకీయాలు చేయకుండా చిత్తశుద్ధితో అన్ని పార్టీల సహాయం తీసుకొని రైతులకు చేయూత నివ్వాల్సిందిగా మా భారతీయ జనతాపార్టీ తరపున కోరుతున్నాను. అన్నపూర్ణగా వాసికెక్కిన ఆంధ్ర ప్రదేశ్ రైతాంగం వెన్ను తట్టి, చేయూత నిచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు తన ప్రసంగంలో రైతులను ఏ విధంగా ఆదుకొంటారో సవివరంగా తెలియజేసి, రైతాంగానికి ధైర్యాన్ని ఇచ్చి, వారిని ఆదుకొనే విధంగా చేపడుతున్న చర్యల గురించి తెలియజేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, శాసనసభ సమావేశాల ఐదవ రోజైనా రైతాంగ సమస్యలపై మాట్లాడ్డానికి అవకాశం ఇచ్చినందుకు తమరిని అభినందిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎన్నడూ లేని విధంగా నష్టపోయి ఉన్న ఈ సమయంలో, రైతులను ఆదుకోడానికి కావాల్సిన పద్ధతిలో చర్చ జరుగుతున్న సందర్భంలో మన సభ పరిస్థితి ఏమిటి? ఇంత ముఖ్యమైన సమస్యపై చర్చ జరుగుతుంటే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉండరు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ మంత్రులు ఉండరు. మేము ఎవరికి చెప్పాలి అధ్యక్షా? మేము చెప్పే విషయాలను ఎవరు నోట్ చేసుకొంటున్నారు? ఏ సమస్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో దీన్ని బట్టే అర్థమౌతోంది. సభలో ఐదుగురు మంత్రులు ఉన్నారు. పది, పదిహేను మంది కంటే ఎక్కువ అధికార పార్టీ శాసనసభ్యులు సభలో లేరు. ఇది చాలా అన్యాయం సార్.

(అంతరాయం )

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థికశాఖామంత్రి);అధ్యక్షా, ఈ చర్చను ప్రారంభించినప్పుడే, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు వివరంగా చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు చర్చ సందర్భంగా వచ్చే విషయాలపై, అధికారులతో సమీక్ష చేస్తున్నారు. తదుపరి వారు వెంటనే సభకి రావడం జరుగుతుందని ఆయన చెప్పారు. మరో ప్రక్క కౌన్సిల్ సమావేశం జరుగుతోంది. అక్కడ ఇదే రైతుల విషయమై, తీవ్రమైన వర్ష ప్రభావంపై జరిగిన చర్చకు వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి అక్కడ సమాధానాలు చెపుతున్నారు.

మ.12.00

అక్కడ సమాధానం పూర్తయిన తరువాత శాసన సభకు రావటం జరుగుతుంది. శాసనసభ వ్యవహారాలకు సంబంధించి తమరిచ్చిన ఆదేశాల ప్రకారం గ్రూపుల క్రింద మంత్రులందరం అక్కడా ఇక్కడా ఉండాల్సిన పరిస్థితుల్లో ఆ మంత్రులు అక్కడున్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా నేను ప్రతి సభ్యుడు మాట్లాడే దానిని నోట్ చేసుకొని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి సమాధానమిప్పించే ఏర్పాటు చేయటం జరుగుతుంది.

(తెలుగుదేశం పక్ష సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ నుండి అంతరాయం)

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కేశవ్ గారు లేవనెత్తినవి సరియైనవి కావు. అవి అవాస్తవాలు. సభ్యులు లేవనెత్తిన అంశాలను నోట్ చేసుకొని సంబంధిత మంత్రిగారిచే సమాధానాలిప్పించే ఏర్పాటు తప్పకుండా జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ప్రత్యేకంగా నా ఆవేదన, విజ్ఞప్తి ఏమిటంటే రైతుల సమస్యల గురించి మాట్లాడేటప్పుడు కొంత మంది సభ్యులు పెద్దయెత్తున కేకలు వేసుకుంటూ వారి సమస్యల పట్ల తమకే ఎంతో ప్రాధాన్యమున్నట్లు మాట్లాడడం జరిగింది. ఇక్కడ ఎనభై శాతంపైన సభ్యులం రైతు కుటుంబాలనుంచి వచ్చినవారం. అన్నదాత పడే కష్టాలపైన అన్నదాత ప్రస్తుతం ప్రకృతి వైపరీత్యాలవలన అన్యాయానికి గురై చావుబతుకుల్లో ఉన్న పరిస్థితుల్లో వారిని ఆదుకోవలసిన బాధ్యత ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా మనందరిమీద ఉంది. అందుకు గాను మనం రైతులసమస్యల మీద సమగ్రంగా చర్చించి తీసుకోవలసిన చర్యలపై ఆలోచించవలసిన సమయం ఇది. రాష్ట్రంలో ఇంతకు ముందు ఎపుడూ లేని విధంగా

రైతులు నష్టపోయి ఉన్నారు. అంతకు ముందు కరవుతో నష్టపోయి ఉంటే, ఇపుడు కరవుకంటె ఇంకా భయంకరమైన నష్టంతో భారీ వర్షాలు, వరదలవల్ల రైతులు ఇబ్బందులకు గురయ్యారు. కరవు సంభవించినపుడు పెట్టుబడి పెట్టి ఉండరు కాబట్టి, పని ఉండదు కాబట్టి జరిగే నష్టం కంటె ఇపుడు తుపానులు, వర్షాలవల్ల కలిగే నష్టం అధికంగా ఉంటుంది. ఎందుకంటే, పంటలకోసం పెట్టుబడి పెట్టి, అప్పులు తెచ్చి పంటలు చేతికొచ్చే సమయానికి అధిక వర్షాలవల్ల కొన్ని వేల కోట్ల రూపాయల నష్టం రైతులకు సంభవించింది. తర్వాత అప్పులు తీర్చుకోవడానికి పంటలు పండలేదు కాబట్టి అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అన్నదాతలను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ఇక్కడున్న మంత్రుల్లో ఎంత మంది వరదలు, వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న ప్రాంతాలకు వెళ్లి రైతులను పరామర్శించారు? అదే విధంగా ముఖ్యమంత్రిగారు కూడా ఒక్క రోజు మాత్రమే వరద ప్రాంతాలకు వెళ్లి వచ్చారు. వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అందుకే రైతులందరూ ఇవాళ సహాయంకోసం ఆవేదనతో ఎదురుచూస్తున్నారు.

ఇంతకు ముందు మిత్రులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ మంత్రులు తమకు చిన్న శాఖ ఇచ్చారని, తమకు చిన్న ఛాంబర్ ఇచ్చారని ఇక్కడిక్కడే తిరుగుతున్నారని చెప్పారు. బాధితులను ఏవిధంగా ఆదుకోవాలనే ఆలోచన రైతు కుటుంబాలనుంచి వచ్చిన గౌరవ మంత్రివర్యులకు గానీ, ప్రభుత్వానికి గానీ లేకపోవడం చాలా అన్యాయం అన్నారు. ఇక్కడ రైతు సమస్యల గురించి చర్చ జరుగుతున్నప్పుడు సహాయ పునరావాస శాఖమంత్రి, వ్యవసాయ, రెవిన్యూ శాఖమంత్రులు ముగ్గురూ సభలో లేరు. ఇక్కడ సభ్యులు ప్రస్తావించే అంశాలను ఎవరు రాసుకుంటున్నారో మాకైతే తెలియదు. ఇంత ముఖ్యమైన చర్చ సభలో జరుగుతున్నప్పుడు వారు లేకపోవడం చాలా బాధాకరంగా ఉంది. కాబట్టి ఇప్పటికైనా తమరు దీనిపై ఆదేశించి గౌరవ మంత్రివర్యులను, ముఖ్యమంత్రిగారిని కూడా సభకు పిలిపించినట్లయితే ఇక్కడ గౌరవసభ్యులు ప్రస్తావిస్తున్న విషయాలను వారు కూడా వింటే ఏదో చేస్తారనే నమ్మకం, విశ్వాసం మాకు కూడా ఉంటుంది. అదే విధమైన నమ్మకం రైతులకు కూడా కలిగే అవకాశముంది. కాబట్టి తమరు వారిని పిలిపించడానికి కబురు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పటికే సుమారుగా 40 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగింది. వరి, పత్తి, వేరుశనగ, చెరకు ఇతర వాణిజ్య పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. అధిక వర్షాలవల్ల చేతికివచ్చిన పంట చేతికి అందక దెబ్బతిన్నది. కొన్ని చోట్ల పంటలు నాని మొలకలు వచ్చాయి, చీకిపోయాయి. మరికొన్ని చోట్ల భయంకరమైన తెగుళ్లు సోకి పంటలు నాశనమయ్యాయి. ఆ తెగుళ్ల నివారణకు ఎన్ని మందులు కొట్టినా నియంత్రించలేకపోతున్నారు. వర్షాలు, వరదలు, తుపానులవల్ల పంట పొలాలే గాక వర్షాలు, వరదలు, తుపానులు మొదలైనవాటి కారణంగా రైతాంగం విపరీతంగా నష్టపోయి ఉన్నారు. వరి, వేరుశనగ, చెరకు పంటలనుబట్టి ఒక్కొక్క పంటకు పది వేల నుంచి ముప్పై వేల రూపాయలవరకు పెట్టిన పెట్టుబడి అంతా పూర్తిగా నష్టపోయిన పరిస్థితుల్లో ఉన్నారు. కానీ, క్షేత్రస్థాయిలో రైతులు పెట్టుబడి పెట్టిన వివరాలను పరిశీలించే పరిస్థితులు కూడా లేకపోవడం చాలా బాధాకరం. ఇవాళ వ్యవసాయశాఖాధికారులు ఆ వివరాలను తెలుసుకోవడానికి ఇంతవరకు గ్రామాలకు వెళ్లలేదు. ప్రభుత్వం ఆదర్శ రైతులను నియమించామని చెబుతున్నా, ఆ ఆదర్శ రైతులు కొంతమంది వద్దకే వెళ్లి మిగతావారిని వదలివేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. అందుకనే ప్రభుత్వం ఇప్పటికైనా ఎక్కడెక్కడ పంట నష్టం జరిగిందో వారి దగ్గరకు వెళ్లి నష్టం మొత్తాన్ని పరిశీలించి నివేదించమని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయవలసిందిగా కోరుతున్నాను. ఇంత జరిగినా నష్టం

వివరాలను రాసుకోవడానికి వ్యవసాయాధికారులకు చేతగాకపోతే ఎట్లా? మేం నాలుగైదు రోజులపాటు స్వయంగా పత్తి, వరి పొలాలనన్నింటినీ పరిశీలించడానికి వెళ్లినపుడు దిక్కుతోచని రైతాంగం తమ గోడు చెప్పుకోవడానికి అధికారులు, ప్రజాప్రతినిధుల కాళ్ల మీద పడే పరిస్థితి వచ్చింది. కాబట్టి మీరు వ్యవసాయ మరియు రెవిన్యూ అధికారులతో సంయుక్త బృందాన్ని ఏర్పాటుచేసి వెంటనే అన్ని పొలాలను సందర్శించి పంట నష్టాల గురించి ప్రభుత్వానికి నివేదించే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. రైతులు పెట్టిన పెట్టుబడిలో వారికి కనీసం యాభై శాతం అయినా నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవలసిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేయకపోతే మాత్రం రైతు బతికే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితులు వచ్చినపుడు రాష్ట్ర ప్రభుత్వం ఏమి చెబుతున్నదంటే కేంద్ర బృందాలు వచ్చి అంచనాలు వేస్తాయని చెబుతున్నాయి. కానీ కేంద్ర బృందాలు రావడం చాలా ఆలస్యమవుతుంది. ఒకవేళ ఆలస్యంగా వచ్చినా వాళ్లు కేవలం పైపైనే పరిశీలిస్తారు. వారు నివేదిక ఇచ్చినదానిలో పరిహారంగా పదిశాతం కూడా ఇచ్చిన దాఖలాలు లేవు. గత ఆరు సంవత్సరాల కాలంలో రైతులు అప్పుల బాధ తాళలేక 5,000 మంది వరకు చనిపోయారు. మీకు కావాలంటే జిల్లాలవారీగా, గ్రామం వారీగా వారి పేర్లతో సహా ఒక లిస్టు పంపిస్తాను. అది వాస్తవమో, కాదో పరిశీలించండి. కేంద్ర బృందాలు కూడా నష్టం అంచనా కోసం రావడం ఏదో మొక్కుబడిగా చేస్తారు తప్ప నిజంగా రైతుల్ని ఆదుకొనే పద్ధతుల్లో ఆ సహాయం ఏమాత్రం అందడంలేదు.

మ.12.10

కేవలం మొక్కుబడిగా అంతో ఇంతో ఇచ్చి వదిలేయడం జరుగుతోంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వైపు ఆలోచించకుండా మనం ముందు రాష్ట్రప్రభుత్వం వైపు నుంచి మేము ఉన్నాం, మిమ్ములను ఆదుకుంటాం, మీకు సహాయం చేస్తాం, తిరిగి మీరు మళ్లీ వ్యవసాయం చేసుకోండి , పంటలు వేసుకోండని భరోసా ఇస్తూ ఆమేరకు బడ్జెటు కేటాయించి ఆ రైతులను ఆదుకోవడానికి కావలసిన చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది. రైతులు రుణాలు తీసుకున్నారు, ఆ రుణాలను ఏరకంగా చెల్లించాలి? వాళ్లు బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులను రద్దు చేయాలి. అదేవిధంగా రీషెడ్యూల్ చేస్తూ తిరిగి వాళ్లు వ్యవసాయం చేసుకోవడానికి కావలసిన పెట్టుబడులు అందించవలసిన అవసరం ఉంది.

పంటల బీమా పథకం ఉంది గానీ అదొక పెద్ద ఫార్స్ . పంటల బీమా పథకం పేరుతో లోన్లు తీసుకునేటప్పుడే రైతుల దగ్గర నుంచి బ్యాంకర్స్ వేల రూపాయలు కట్ చేసుకుని ఇస్తున్నారు. ముందుగానే కట్ చేసుకుని రుణాలు ఇస్తున్నారు. మాజిల్లాలో చూస్తే ఒక్క రైతుకు కూడా పంటల బీమా పథకం నుంచి ఇంతవరకు ఇన్సూరెన్స్ వచ్చిన దాఖలా లేదు. ఆ డబ్బంతా ఎందుకు వారికివ్వాలి సార్? ఆ డబ్బంతా బ్యాంకర్స్ దోచుకుంటున్నారు. పంటల బీమా పథకం ఎక్కడా అమలయ్యే పరిస్థితి లేదు. అశాస్త్రీయమైన నార్మ్స్ పెట్టి ఒక మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటారట, లేకపోతే ఒక పంటను యూనిట్‌గా తీసుకుంటారట, అది సాధ్యమవుతుందా? ఒక విలేజ్‌లో రైతువారీగా, పంట వారీగా ఎకరం వారీగా యూనిట్‌ను తీసుకోండి. ఆ రకంగా చేస్తే వాళ్లకు న్యాయం జరుగుతుంది తప్ప ఈ ఊర్లో 50శాతం పంట నష్టం జరిగితేనే, లేకపోతే ఈ మండలంలో 50 శాతం పంట నష్టపోతేనే ఇన్సూరెన్స్ కవర్ అవుతుందనంటే అది పూర్తిగా అశాస్త్రీయమవుతుంది తప్ప మరొకటి కాదు. అందుకే ఎకరాల వారీగా, పంట వారీగా రైతు వారీగా పంటల బీమా పథకం అమలైనట్లయితే రైతుకు న్యాయం జరుగుతుంది, ప్రభుత్వం మీద కూడా భారం పడే అవకాశం లేకుండా పోతుంది. దాన్ని ఎందుకు పరిశీలించడం లేదని అడుగుతున్నాం . దాన్ని మీరు

సీరియస్‌గా తీసుకుని, ఈ పంటల బీమా పథకం ద్వారా దోపిడీ చేయడం గాకుండా రైతులను ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

ఈరోజు కౌలు రైతులున్నారు. కౌలు రైతులు 60శాతానికి పైగా ఉన్నారు. ఆ కౌలు రైతులకు ఈ నష్టపరిహారం అందడం లేదు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఒక జీఓ తీసుకొచ్చారు. ఆ జీఓ ఏమైనా చూసుకుని మురవడానికి పనికి వస్తుందే తప్ప దాన్ని అమలు చేసిన పరిస్థితి మాత్రం లేదు. అందుకే ఈ కౌలు రైతులకు మీరు ఏదైతే గుర్తింపుకార్డులు ఇస్తామన్నారో ఆ కార్డులు ఇవ్వండి. పంటల నష్టపరిహారం కౌలు రైతులకు నేరుగా అందాలి. ఎందుకంటే వాళ్లు భూమిని కౌలుకు తీసుకుని, అప్పులు తీసుకొచ్చి, పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తున్నారు. ఈరోజు వ్యవసాయం చేసేది వాళ్లే కాబట్టి కౌలు రైతులకు ఇవ్వకుండా ఎవరికో ఇస్తే దానివల్ల ఉపయోగం లేదు. కాబట్టి కౌలు రైతులకు న్యాయం జరిగేలా, మీరు ఇచ్చిన జీఓ ప్రకారం వాళ్లకు గుర్తింపు కార్డులు ఇవ్వండి. మీరిచ్చే నష్టపరిహారం నేరుగా వారికే ఇవ్వడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

మాజిల్లాలో వరి పంట బాగా వుంది, తర్వాత ప్రత్తి పంట ఉంది, ఈరెండు మేజర్ పంటలు . మిగతా ప్రాంతాలలో వేరుశనగ, చెరకు కూడా ఉన్నాయి. వరి విషయానికి వస్తే, ప్రతి ఎకరానికి రూ.15వేలు పెట్టుబడి పెట్టుకున్నారు కాబట్టి, నష్టపోయిన రైతులకు కనీసం సగమైనా నష్టపరిహారం ఇచ్చి వరి రైతులను ఆదుకోవలసిన అవసరం వుంది. ఈరోజు రంగు మారిన ధాన్యం ఉంది. రంగు మారిన ధాన్యాన్ని కొనే పరిస్థితి లేదు. ఈరోజు మిర్యాలగూడ మార్కెట్‌కు పోతే క్వింటాలు ధాన్యం రూ.700లు, రూ.800లకు అడుగుతున్నారు. ఆ ధరకు ధాన్యాన్ని అమ్మితే అది కూలీ ఖర్చులకు కూడా సరిపోని పరిస్థితి వుంది. ఇప్పటికే పెట్టుబడులు పెరిగాయి. ఎరువుల ధరలు పెంచారు, డీజిల్ ధర పెరిగింది, కూలీ రేట్లు పెరిగాయి. వీటి మూలంగా రైతులకు వ్యవసాయం మీద పెట్టుబడులు పెరిగాయి. ఈ పెట్టుబడులు పెరగడం వల్ల పంట పూర్తి స్థాయిలో చేతికి వచ్చి మంచి ధరకు అమ్ముకుంటేనే తప్ప వారికి గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదు. క్వింటాలు రూ.700, 800లంటే వారికి ఏమీ మిగలకపోగా వారికి పూర్తిగా నష్టం వస్తుందే తప్ప మరొకటి కాదు. అందుకే రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వరంగ సంస్థల ద్వారా మీరు కొనుగోలు చేయించండి. ప్రభుత్వం పూనుకుని యఫ్‌సిఐ, సివిల్ సప్లైస్ వంటి ప్రభుత్వరంగ సంస్థల ద్వారా కనీస మద్దతుకు కొనే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ప్రక్క రాష్ట్రాలు మద్దతు ధరే గాకుండా క్వింటాలుకు రూ.200 ల చొప్పున ప్రభుత్వం ఇన్‌సెంటివ్‌గా ఇస్తున్నాయి. ఆవిధంగా మన ప్రభుత్వం ఎందుకు ఇవ్వదు? ప్రతి క్వింటాలుకు అదనంగా రూ.200లు ఇచ్చి ఆ రైతులను ఆదుకోవడానికి, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వరంగ సంస్థలతో కొనుగోలు చేయించడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. ఈరోజు ప్రైవేటు ట్రేడర్స్ ఉన్నారు, మిల్లర్స్ ఏమంటున్నారంటే మేము ధాన్యం కొనుగోలు చేయం, మేము మిల్లులు నడపం అనే పద్ధతిలో ఉన్నారు. వాళ్లెక్కడా ఖరీదు చేయడం లేదు. వాళ్లు రైతుల గురించి ఆలోచించే పరిస్థితుల్లో లేరు. ప్రభుత్వమే కదా మద్దతు ధర ప్రకటించింది, మద్దతు ధరకు ప్రైవేటు ట్రేడర్స్ కొనకపోతే ప్రభుత్వమే బాధ్యత తీసుకుని, ప్రభుత్వరం గ సంస్థలతో కొనుగోలు చేయించాలి. మన బాధ్యత అది. ఈ విషయంలో ఏమాత్రం రైతులకు నష్టం జరగకుండా రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనే విధంగా తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

ఇక ప్రత్తి విషయానికి వస్తే – ఏ రకానికైనా క్వింటాలుకు రూ.1500లు ఖర్చు అవుతోంది. అమ్మితే రూ.1200లు వస్తోంది. మా నియోజకవర్గంలో రెండు వేల లారీల పత్తి ఉంది. ఎక్కడికక్కడ ఇళ్లల్లో, మిద్దెల మీద ఆరబెట్టుకుని వున్నారు. చాలా ఇబ్బందికరంగా ఉంది. సిసిఐ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. ఎక్కడికక్కడ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర క్రింద క్వింటాలుకు రూ.4500లు ఇచ్చి, పత్తి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈ నష్టాలే గాకుండా పేద వాళ్లకు సంబంధించిన అనేక ఇళ్లు కూలిపోయాయి. వారందరికీ ఐఏవై క్రింద ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. మత్స్యకారులు కూడా నష్టపోయారు. చేతివృత్తిదారులు నష్టపోయారు. నష్టపోయిన వారందరికీ నెలకు యాభై కేజీల బియ్యం చొప్పున ఇచ్చి, వారికి పక్కా గృహాలు నిర్మాణం చేసిచ్చి వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. నీళ్లు బాగా వున్నాయి, కరెంటు కూడా బాగా ఉత్పత్తి అవుతోంది. మరోకారు పంట పండించుకోవాలంటే ఖచ్చితంగా ప్రభుత్వం 9గంటలపాటు కరెంటు సరఫరా చేయాలి. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు తన మొదటి సంతకం దానికి సంబంధించే చేశారు, ఎన్ని అడ్డంకులు ఎదురైనా నేను రైతాంగానికి 9గంటల కరెంటును సప్లై చేస్తానని ప్రకటించారు. ఇప్పటికే ఒకటిన్నర సంవత్సరమైనా దాన్ని అమలు చేయడం లేదు. ఇప్పటికైనా 9గంటల కరెంట్ సప్లై రైతాంగానికి అందజేయడానికి కావలసిన ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రంగారెడ్డిగారూ, త్వరగా ముగించండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం ఆలోచించడానికి కావలసిన ముఖ్యమైన సూచనలు చేస్తున్నాం . మేము వేరే సోది చెప్పడం లేదు. ఇంతకంటె ముఖ్యమైన సమస్య ఇంకొకటి లేదు. గంటలు గంటలు మనం కేకలు వేసుకుని, అరుపులు అరుచుకున్నపుడు సమయం పోయింది కదా సార్.

గోదాములు లేక చాలా ఇబ్బంది అవుతోంది. ఉన్నటువంటి ధాన్యాన్ని కాస్త నిలువ చేసుకోవడానికి కావలసిన గోదాముల నిర్మాణం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయండి, ఇబ్బందేమిటి? ఐదువేల జనాభా గల గ్రామంలో, రైతులున్న దగ్గర గోదాములు కట్టడానికి మీరు పర్మిషన్లు ఇచ్చినట్లయితే రైతుల ధాన్యానికి నష్టం లేకుండా, తడిసిపోకుండా కాపాడుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ గోదాముల నిర్మాణం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు జిల్లా స్థాయిల్లో జరిగినటువంటి పంట నష్టం ఎంత వుందో మొత్తం కరెక్టుగా సమగ్రంగా రిపోర్టులు తెప్పించుకుని వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలి. రైతాంగాన్ని కాపాడడానికి మా ప్రభుత్వం ఉన్నది, మీరు కష్టాలలో వున్నారు, ఖచ్చితంగా మిమ్ములను మేము కాపాడుకుంటాం, రక్షించుకుంటామనే భరోసా ఇచ్చి ఆదుకోకపోతే రాబోయే కాలంలో సమాజానికి చాలా ప్రమాదం వస్తుంది. వ్యవసాయ రంగం దెబ్బతింటే మన అసెంబ్లీ ఉండదు, పార్లమెంటు ఉండదు, ఈ సోకులుండవు. వ్యవసాయ రంగం మీదే అన్ని రంగాలు ఆధారపడి వున్నాయి. వ్యవసాయ రంగం బాగుంటేనే మనమందరమూ ఆరోగ్యంగా బతకడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే గ్రామాలలో రైతులు ఉండడం లేదు, ఇళ్లల్లో ముసలి వాళ్లు మాత్రమే ఉన్నారు. మనం పోయి చూస్తే వారు ఉండని పరిస్థితి. వ్యవసాయం దండగ, వ్యవసాయం చేస్తే ఏమీ గిట్టుబాటు కావడం లేదని అంతా ఎక్కడికెక్కడకో వెళ్లిపోతున్నారు. అందుకే గ్రామాలలో వ్యవసాయమన్నది చేయాలంటే, రైతులు వ్యవసాయ రంగంలో పని చేయాలంటే వారికి కావలసిన పద్ధతుల్లో మనం సహాయం చేసినప్పుడే వ్యవసాయం అభివృద్ధి అవుతుంది, రైతులు వ్యవసాయం చేయగలుగుతారు.

కాబట్టి రైతుల విషయంలో ఏ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా వారికి చాలా అన్యాయం చేసిన వాళ్లవుతారు. పొద్దున లేస్తే మాది రైతు ప్రభుత్వం అని చెబుతున్నారు. కాబట్టి వారిని ఆదుకోవాలి. కిరణ్ కుమార్‌గారి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా రైతాంగాన్ని ఆదుకుంటుందని , సహాయపడుతుందని, మేమున్నామనే భరోసా ఇవ్వాలని, ఆచరణలో వారిని ఆదుకోవడానికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. వారిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా, రైతులకు, మన రాష్ట్రానికి, సమాజానికి, అన్యాయం జరుగుతుంది. రాష్ట్ర అభివృద్ధి, వ్యవసాయం రంగం కుంటుపడుతుంది. మీరు మంచి హృ దయంతో ముందుకు వచ్చి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, 60 సంవత్సరాలపాటు నిర్లక్ష్యానికి గురై దగా పడ్డ రంగం గురించి చర్చిస్తున్నాము. నిన్నటి చర్చలో అధికారపక్షం నుండి వ్యవసాయం పండుగగా ఉందని చెబుతున్నారు. రాష్ట్రంలో మీ ఇష్టం వచ్చిన ప్రాంతానికి లేదా జిల్లాకి లేదా గ్రామానికి మీ ఇష్టం వచ్చిన పంట పండించే రైతు వద్దకు వెళ్లండి. ప్రతి రైతు కంట కన్నీరు, కంఠంలో జీర, గుండెలో వేదన ఉంది. వ్యవసాయం పండుగ అయితే అలా ఉండదు. వ్యవసాయం రంగంలో ఉన్నవారు ఎప్పుడెప్పుడు పారిపోదామా అని అనుకుంటున్నారని సర్వేలు చెబుతున్నాయి. నెలకు రూ.5వేలు వచ్చే ఏర్పాటు చేస్తే పట్టణాలకు పారిపోదామని అనుకుంటున్నారు. రైతు బిడ్డలు లక్షలాది మంది పొట్టచేతపట్టుకుని వలస వెళుతున్నారు. వ్యవసాయం పండుగ అనే ముత్యంరెడ్డిగారి లాంటి వాళ్లు ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే ఉన్నారు. మా పిల్లలు వ్యవసాయం చేస్తే బాగుండునని అనుకునే వారు శాసనసభలో ఎంతమంది ఉన్నారు? వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉంది. దానిని గుర్తించకపోతే తాత్కాలికంగా మాట్లు వేసే ప్రయత్నం చేస్తే ఈ పూటకు కాలం గడపవచ్చు అని అనుకుంటున్నారు. దేశంలో 65 శాతం జనాభాను పూర్తిగా దగా చేసిన వాళ్లమవుతాము.

వ్యవసాయ రంగంలో ఉన్న పాపానికి వ్యవసాయం మీద ఆధారపడ్డ రైతులు, కౌలుదారులు, గుత్తేదారులు, వ్యవసాయ కూలీలు మొదలైన వారి తలసరి ఆదాయం రూ.15 వేలు మాత్రమే. మిగిలిన రంగాలలో ఉన్న 35 శాతం మంది తలసరి ఆదాయం రూ.1.05 లక్షలుగా ఉంది. కావాలంటే లెక్కలు వేసుకోండి. వ్యవసాయ రంగంలో ఉన్న వారికంటే ఇతర రంగాలలో ఉన్న వారి ఆదాయం ఏడు రెట్లు ఎక్కువ ఉంది. పండుగ ఎక్కడ ఉంది? ఇదే పరిస్థితి గత పది నుండి ఇరవై సంవత్సరాలుగా ఉన్న పరిస్థితి ఈ రాష్ట్రంలో, దేశంలో కొనసాగితే 2020 నాటికి వ్యవసాయం రంగంలోని వారి తలసరి ఆదాయం ఈ రోజు ఉన్న రూపాయి విలువ ప్రకారం రూ.18వేలు మాత్రమే అవుతుంది. వ్యవసాయేతర రంగంలో ఉన్న వారికి రూ.2.50 లక్షలు అవుతుంది. అంటే సుమారు పధ్నాలుగు రెట్లు అవుతుంది. ఈ అసమానత ఇంకో పది సంవత్సరాలలో 14 రెట్లు అవుతుంది. ఈ దేశంలో సాంఘిక, సామాజిక సంక్షోభానికి రాజకీయ అస్థిరతకు ఆర్థిక మాంధ్యానికి గట్టి పునాది వేస్తున్నాము. ఈ మాట అంటే కొంతమందికి కోపం వస్తుంది. ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు పోరాటాలు చేపట్టినా దగాకోరు విధానాల వల్ల ఇలా జరుగుతుంది. అందుకే దృష్టాంతాలు చెబుతున్నాను. దానిలో అనుమానం లేదు. కోర్టులో మాదిరిగా నావద్ద అన్ని ఎగ్జిబిట్సు ఉన్నాయి. 1991 మే 4వ తేది ప్రపంచ ఎకనామిస్టు- భారతదేశంలో ప్రభుత్వాలు అన్నీ కూర్చుని వ్యవసాయ రంగాన్ని దగా చేద్దాము, నాశనం చేద్దామని కుట్ర పన్నితే ఏమి చేసే వారో, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అలాగే చేశారని, కుట్ర

పన్నకపోయినా, కుట్ర పన్నినట్లు ఫలితాలు అలాగే వచ్చాయని ఒక వ్యాఖ్య చేశారు. వ్యవసాయేతర రంగంలో ఆర్థిక సరళీకరణ వల్ల ప్రగతి సాధించింది. వ్యవసాయం 20 సంవత్సరాలలో భారతదేశం రెండు శాతం మాత్రమే అభివృద్ధి సాధించింది.

ప్రపంచం వాణిజ్య ఒప్పందం ద్వారా వ్యవసాయంలో రేటు ఎక్కడ వస్తే అక్కడ ఏర్పాటు చేస్తామని ఈ ప్రభుత్వంలో పార్లమెంట్‌లో నమ్మబలికాయి. రైతులకు వ్యవసాయం మీద ఆధారపడ్డ వారికి ప్రమాణం చేశాయి. పూర్తిగా దానిని ఉల్లంఘించి, ధరలను తగ్గించడం, వ్యవసాయంలో రైతుకు ఆదాయం లేకుండా చేయడం నా లక్ష్యమని బహిరంగంగా బస్తీమే సవాల్ అని ప్రకటిస్తున్నారు. వ్యవసాయేతర రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే వ్యవసాయం చాలా మందకొడిగా సాగుతుంది. పంట పండనప్పుడు, వర్షం వస్తే, పంట పండి ఎండిపోతే, పంట పండకపోయినా పంట నష్టం జరుగుతుంది. పండిన పంటకు ధర రాకుండా ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఆత్మహత్యల గురించి చాలా మాట్లాడుకుంటున్నాము. ధరలు పెరిగితే గగ్గోలు పెడుతున్నారు. రైతుకు ఒక రూపాయి వస్తే ఎన్నో సందర్భాలలో గగ్గోలు పెడుతున్నారు. వ్యవసాయంలో ఉత్పత్తులకు ధర పెరగడం వల్ల రైతుకు రేటు వస్తే భారతదేశంలో ఒక్క మనిషి కూడా ఆత్మహత్య చేసుకోలేదు. వ్యవసాయంలో ధరలు లేకపోవడం వల్ల, ఆదాయాలు లేకపోవడం వల్ల భారతదేశంలో గత పది సంవత్సరాలుగా మూడు లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వ్యవసాయరంగాన్ని దారుణంగా వంచించడం చేత తాత్కాలికమైన ఓట్ల వేటలో రైతుకు ఆదాయం రాకుండా మనమే క్రూరమైన విధానాలు చేపట్టడం వల్ల ఇలా జరిగింది. వ్యవసాయాన్ని ఒక పథకం ప్రకారం నాశనం చేయడం వల్ల అలా జరిగింది. ఈ రాష్ట్రంలో కోటీ ఇరవై లక్షల కమతాలు, పొలాల స్వంతదారులున్నారు. 60 లక్షల కుటుంబాలు ఈ రాష్ట్రంలో స్వంత పొలాలు లేకపోయినా నిరుపేదలందరూ కౌలుదారులుగా, గుత్తదారులుగా ఉంటూ కూలి చేసుకుని బ్రతుకుతున్నారు. ఉందని చెప్పుకోవడానికి నామోషీగా ఉండి కౌలుకు తీసుకున్న పొలంలో కూలి చేసుకుంటున్నాడు. కేవలం చేల గట్ల మీద కొంత పశుగ్రాసం వేసుకొని గేదెలను, దూడలను పెంచుకొని పాలు అమ్ముకుంటూ బ్రతుకుతున్నారు. పొలం పండిస్తున్నా కాని ఒక్క రూపాయి ఆదాయం కూడా రావడం లేదు.

మ.12.30

రాష్ట్రంలో ఒక కోటి ఎనభై లక్షల కుటుంబాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. కుటుంబానికి ఇద్దరు వేసుకున్నా, మూడు కోట్ల అరవై లక్షల మంది అడల్ట్ సిటిజన్స్ ఉన్నారు. వయోజన హక్కు ఉన్నటువంటి వారున్నారు. వారంతా చెట్టుకొకరు, పుట్టకొకరు ఉన్నారు. అందరూ ఒక్కటే కులం, ఒకటే ప్రాంతం రైతు ప్రాంతం, ఒకటే పంట రైతు పంట, ఒకటే పార్టీ రైతు పార్టీ అని ముందుకు వస్తే ఈ సభలో చర్చలు అక్కరలేదు. ఇరవై నాలుగు గంటల్లో ఈ రాష్ట్రంలో, దేశంలో వ్యవసాయ విధాలు మారతాయి. అప్పుడు రైతుకు నిజంగా పండుగ అవుతుంది.

అధ్యక్షా, ప్రభుత్వాలు కావాలని వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసి ఆదాయం రాకుండా అణచివేస్తుంది. ఇది మూలిగే నక్కపై తాటికాయ పడినట్లుగా ఉంది. తొలుత వర్షాలు బాగా పడ్డాయి, పంటలు బాగా పండుతాయని ఆశిస్తుండగా, ఈ సంవత్సరం వరుసగా పెను తుఫాను సంభవించింది. చివరకు ఇవన్నీ తట్టుకున్నా, డిసెంబర్ మాసంలో **5-8** వ తేదీ వరకూ వచ్చిన అధిక వర్షం వల్ల రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని వరి, మిరప, పత్తి, వేరుశెనగ, పొగాకు, పళ్లు, కూరగాయలు పంటలకు నష్టం వాటిల్లింది. తాత్కాలికంగా ఎప్పటికప్పుడు

రైతుల కంట కన్నీరు కారనిచ్చి "ఎప్పటికయ్యేది ప్రస్తుతంబు'' అని అనుకున్నట్లయితే ప్రతిరోజూ పరగడుపు అవుతుంది. ఇప్పుడు అదే జరుగుతుంది. వెంటనే చేపట్టే చర్యలున్నాయి. దానితో ఆపితే సరిపోదు. దానితోబాటు దీర్ఘకాలిక చర్యలున్నాయి.

అధ్యక్షా, నిర్దిష్టంగా డిమాండ్ దగ్గరకు వస్తున్నాను. 2003 సంవత్సరం నవంబర్, డిసెంబర్‌లలో తుఫాను, వర్షాల వల్ల పంట దెబ్బతింటే ఇక్కడున్న ప్రభుత్వం జాతీయ స్థాయిలో కూర్చొని ఆనాడు మంచి మెసేజ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. 20.01.2004 న దానిని అనుసరించి ..... ఇవ్వాళ కనీసం ముప్పై శాతం దెబ్బతిన్న ధాన్యాన్ని ధర తగ్గకుండా కొనుగోలు చేయడం సాధ్యం, మూడు శాతం బదులు, ఆరు శాతం ఉన్నా విధిగా దానిని సేకరించడం అసాధ్యం. ఆనాడు ఆ రకంగా సేకరిస్తే ఎఫ్.సి.ఐకి నష్టం జరగలేదు, చివరికి వేలం వేస్తే లాభం వచ్చింది. కాబట్టి నష్టపోవలసిన అవసరం లేదు. సంవత్సరానికి ఒకొక్క టన్ను మీద మూడు వేల ఏడు వందల రూపాయలు ఎఫ్.సి.ఐ కేవలం నిలవ ఉంచడం కోసం ఖర్చుపెడుతున్నప్పుడు, రైతును ఆదుకోవడం కోసం ఈ రాయితీలు ఇస్తే ఏ రకంగా ఎఫ్.సి.ఐ నష్టపోదు, కేంద్రప్రభుత్వం నష్టపోదు. వెంటనే ఆ ఏర్పాట్లు చేయించండి. ప్రొక్యూర్ చేయాలంటే ఇక్కడ నుండి సరుకులు కదలాలి. సరుకులు కదలాలంటే గోడౌన్స్ లేవని చెబుతున్నారు. తరువాత గోడౌన్స్ కడతామని చెబుతున్నారు. అది కూడా సభలో చర్చకు వచ్చింది. ఈ రాష్ట్రంలో పి.పి.పి ప్రాతిపదిక పై గోడౌన్స్ కట్టలేకపోతున్నారు. చాలా గట్టి ప్రయత్నం వ్యవసాయ రంగం నుండి, రైతుల నుండి ఒక ఉద్యమం వస్తే ప్రభుత్వం చాలా ఆలస్యంగా స్పందించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని రీతిలో కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రైతులు పండించిన ఉత్పత్తిని పక్క జిల్లాకో, పక్క రాష్ట్రానికో తీసుకెళ్లి అమ్ముకునే అవకాశం లేకుండా ఆంక్షలు పెట్టి రైతుకు రేటు రాకుండా నాశనం చేస్తున్నారని పోరాడితే ఎట్టకేలకు డిసెంబర్ 4 వతేదీన ఆదేశాలిచ్చారు. కాని, అదే రోజున దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వడం లేదు అన్నట్లు కమీషనర్ అఫ్ సివిల్ సప్లైస్ కూడా ఆదేశాలిచ్చారు. జీవో ఒక మాట చెబుతుంటే, దేశంలో ఎక్కడ రేటున్నా అమ్ముకునే ఏర్పాటు జరగాలి. సన్నా, ముతక అనే తేడా లేని ఆదేశాలుంటే, కేవలం లక్షన్నర టన్నులకు మాత్రమే ఇది వర్తిస్తుంది, డిసెంబర్ 31 లోగా మాత్రమే అని అంటున్నారు. కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేతితో తీసుకెళ్లారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని ఆంక్షలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టి రైతుల కడుపు కొడుతున్నారు?

అధ్యక్షా, ఏ నిబంధనలు లేకుండా మీకు కావలసింది మీరు ప్రొక్యూర్ చేసుకోండి. మీరు సేకరించండి. దేశంలో ఎక్కడా లేని విధంగా బియ్యాన్ని, వరిని ఇక్కడ సేకరిస్తున్నాము. ఆ పైన ఎంత ఉంటే అంత ఎక్కడ రేటు ఉంటే అక్కడ అమ్ముకునే ఏర్పాటు చేయండి. మీరే కొనాలని అనుకుంటే సరైన రేటుకు మీరు కొనుక్కోండి. కాని రైతును అన్యాయం చెయ్యకండి. అది చేసినా చాలు. పెద్దలంతా చెప్పారు. ఇప్పుడే సోదరీమణి చెబుతున్నారు. చెప్పిన మాటే పదే పదే చెబుతుంటే వినేవాళ్లకు బోర్ కొడుతుందని, కొత్త మాటలు చెప్పడం లేదని అంటున్నారు. నేను వారికి హామీ ఇచ్చాను. అమ్మా, నూటి కి తొంభై పాళ్లు చెప్పిన మాట చెప్పకుండా చెబుతాను, కాని పది శాతం మాత్రం తప్పదు అని. మేము కూడా కచ్చితంగా పోరాడుతున్నాము, ఈ విషయంలో మేము కలసి వస్తున్నామని చెప్పక తప్పదు. నష్టపరిహారం ఏర్పాటు చేయండి. హెక్టారుకి పది వేల రూపాయలకు తగ్గకుండా ఇన్‌పుట్ సబ్సిడీని ఏర్పాటు చేయండి. నేలలో చెమ్మ ఉంది కాబట్టి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో రబీ పంట పుష్కలంగా పండే అవకాశం ఉంది. దానిని ఉపయోగించండి. అనుకున్న అంచనాలకు తగ్గకుండా ధాన్యం పండుతుంది, ఇతర పంటలు పండుతాయి. కొన్ని ప్రాంతాలలో, కొన్ని పంటల విషయంలో మూడు నుండి అయిదు శాతం తేడా ఉంటే ఉండొచ్చు.

అధ్యక్షా, ఇవ్వాళ కౌలుదారి చట్టం గురించి ప్రస్తావన వచ్చింది. రైతు నలిగిపోతున్న దానికంటే కౌలుదారులు, గుత్తేదారులు ఎక్కువ నలిగిపోతున్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో నూటికి ఎనభై శాతం కమతాలు కౌలు కింద ఉన్నాయి. వాళ్లు పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస పోతుంటే గ్రామాలలో కౌలుకిస్తున్నారు. కౌలుదారుల పరిస్థితి బాగుపడాలంటే ప్రస్తుతం కౌలుదారుల చట్టం బాగా లేదని గుర్తించారు. ఎక్కడికో వెళ్లక్కర లేదు. దీని గురించి ఈ సభలో నిన్ననే ఒక చట్టం చేశారు. ఈ స్వయం సహాయక బృందాల కోసమని చెప్పి ఒక చట్టం చేశారు. ఆ చట్టం పనికి రాదని గుర్తించారు కాబట్టి ఇవ్వాళ ఒక ఉదారమైన చట్టం తెచ్చారు. అటు రైతుకు హక్కులు పోకుండా, ఇటు కౌలుదారులకు తాత్కాలిక హక్కులు సంక్రమించేటట్లుగా చేశారు. దారుణమైన చట్టం చేసారు. ఆ చట్టం అమలు అయినట్లయితే రైతులకు హక్కులు లేకుండా అవుతుంది. అలా జరుగుతుంది కాబట్టి ఒక్క కౌలుకు కూడా రిజిస్ట్రేషన్ కాకుండా చేసి, కౌలుదారులకు ఏ అవకాశం లేకుండా చేశారు. కౌలుదారులకు రుణాలు ముట్టాలన్నా, నష్టపరిహారం రావాలన్నా, క్రాప్ ఇన్సూరెన్స్ కావాలన్నా, ఇన్‌పుట్ సబ్సిడీ అందాలన్నా, నిన్న ఏదైతే చట్టం చేశారో, అలాంటి చట్టాన్ని మొత్తం కౌలుదారులకు వర్తించే విధంగా అయిదేళ్లకు పైన అని కాకుండా, ఎంత కాలం అయినా సరే సంవత్సరం కావొచ్చు, ఆరు నెలలు కావచ్చు, ఒక పంట కావచ్చు, పది పంటలు కావొచ్చు, కౌలు రైతుకి, మా పొలం పోతుందనే భయం లేకుండా కౌలుదారులకు నిజమైన భద్రత వచ్చే విధంగా ఆ చట్టాన్ని చేయండి. చాలా కీలక విషయం. ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టక్కరలేదు. అరవై లక్షల కుటుంబాల కళ్లల్లో మీరు ఆనందాన్ని నింపిన వారు అవుతారు.

అధ్యక్షా, క్రాప్ ఇన్సూరెన్స్ గురించి చెబుతాను. ఎన్నో గ్రామాలలో చూసాను. ఒక మండలం అన్నాము, గ్రామానికి వెళ్లాము. ఇప్పుడే రఘునాథరెడ్డి గారు నాకు చెప్పారు. అనంతపురం జిల్లాలో అందరికంటే ఎక్కువగా ఇన్సూరెన్స్ డబ్బు అందిందని చెప్పారు. కాని, అదే జిల్లాలో రెండున్నర లక్షల హెక్టార్ల వేరుశెనగ పంట దెబ్బతింటే, మూడు వందల గ్రామాలలో పది శాతం మాత్రమే దెబ్బతిందన్న కారణంగా నిజంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందే పరిస్థితి లేదు. ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. బలవంతంగా నాలుగున్నర శాతం నుండి ఎనిమిది శాతం వరకూ వసూలు చేస్తున్నారని అన్నారు. చెరుకు పంట వేస్తే ఎనిమిది వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. నిజంగా పంట నష్టపోతే, ఆ గ్రామం మొత్తం నష్టపోలేదు కాబట్టి ఆ పంట క్రాప్ ఇన్సూరెన్స్‌లో ఆ మండలానికి, ఆ జిల్లాకి వర్తించలేదు కాబట్టి వాళ్లకు డబ్బు రావడం లేదని అంటున్నారు. రెండు పనులు కచ్చితంగా జరగాలి. రైతునే యూనిట్‌గా తీసుకొని ఆ గ్రామం అంతా పోతే లేక ఆ మండలం అంతా పోతేనే ఇస్తామని అంటే చాలా విచిత్రం. నా కారుకు ఇన్సూరెన్స్ చేస్తే, నా కారు దొంగతనం అయితే నా కారుకు యాక్సిడెంట్ అయితే ఊళ్లో అన్ని కారులు బాగున్నాయి కాబట్టి ఇన్సూరెన్స్ ఇవ్వడం లేదని చెప్పి అనడం లేదే. లైఫ్ ఇన్సూరెన్స్ అయితే, మీరు ఒక్కరు చనిపోతే లాభం లేదు, ఊళ్లో అందరూ చావలేదు కాబట్టి మీకు ఇవ్వడం లేదని అనడం లేదే. అలాగే ఇళ్లు కాలితే ఇన్సూరెన్స్ పెట్టుకుంటే, ఊరంతా తగలబడిపోలేదు కాబట్టి మీకు ఇవ్వడం లేదని అనడం లేదే. కోటి ఇరవై లక్షల కమతాలున్నాయి. కోట్ల మంది వ్యక్తులకు ఇన్సూరెన్స్ ఇస్తుంటే కోట్ల కమతాలకు ఎందుకు ఇవ్వలేము. క్రాప్ లోన్ తీసుకుంటే మీకు ఇన్సూరెన్స్ డబ్బు అందకపోయినా మేము మాత్రం వసూలు చేస్తామని ఉన్న ఆ చట్టాన్ని మార్చండి. ఇవ్వాళ బ్యాంకులు ఇన్సూరెన్స్ మినహాయించుకొని, ఇన్సూరెన్స్ కంపెనీకి కట్టకపోవడం చేత, ఇన్సూరెన్స్‌కి అర్హత ఉన్నా అందనటువంటి కుటుంబాలున్నాయి. నేను మీకు వివరాలతో సహా ఇస్తాను. కాబట్టి ఈ రెండు పద్ధతులను మార్చండి.

అధ్యక్షా, ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ యాక్ట్. గతంలో ఆ శాఖను పట్టి వసంత్ కుమార్ గారు చూసే వారు. వారు, సునీతా లక్ష్మా రెడ్డి గారు చాలా గర్వంగా చెప్పుకుంటున్నారు. ఇవ్వాళ వ్యవసాయ రంగానికి ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను అమలుచేస్తున్న తీరు అశనిపాతమైనది. ఏ గ్రామానికైనా మీరు వెళ్లండి. మొట్టమొదటి డిమాండ్ అదే. అయ్యా, మాకు రేటు ఇవ్వండి అని రైతులు, కౌలుదారులు కోరుతున్నారు. రెండవది, ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ యాక్ట్ వ్యవసాయ పనులకు సంధానం చెయ్యండి అని అంటున్నారు.

మ. 12-40

ఏ గ్రామానికి అయినా మీరు వెళ్లి చూడండి. అధికారపక్షంవారు తప్పకుండా వెళ్లి చూడవలసిన అవసరముంది. ఎన్ఆర్ఈజిఎస్ నేషనల్ కౌన్సిల్‌లో నేను సభ్యుడిని. నేను ఆనాడే పరిశీలించమని చెప్పాను కానీ ఆ ప్రభుత్వం అప్పుడు మా మాట వినలేదు. అందుకు ఇపుడు మూల్యం చెల్లిస్తున్నాం.

(బెల్)

నేను చెప్పిన మాట మరలా చెప్పనని హామీ ఇచ్చాను. ఆ మాటను నేను నిలబెట్టుకుంటున్నాను. దయచేసి ఒక నిమిషం ఓపిక పట్టాలి.

MR.DEPUTY SPEAKER: We are also running of the time. Please restrain within the time limit.

డా.జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, మెదక్ జిల్లా కుట్నూరు మండలం నవాబ్‌పేట గ్రామంలో మల్లేశం అనే రైతుకు రెండెకరాల పొలం ఉంది. పొలంలో పంట బాగా పండింది, తుపాను వలన పంట నాశనం కాలేదు. ఆయన హార్వెస్టింగ్‌కు తీసుకెళ్లడానికి దారి లేదు. ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీంవల్ల ఏమి జరిగిందంటే ప్రతి గ్రామంలో హార్వెస్టింగ్ యంత్రాలు పంట కోయడానికి వచ్చాయి. కారణమేమంటే కోతకు కూలీలు దొరకడంలేదు. కానీ అక్కడ దారి లేకపోవడంచేత ఆయన హార్వెస్టింగ్‌కు తీసుకవెళ్లే అవకాశం లేకపోవడంతో పంటను తన చేతులతో తగలబెట్టాడు. పంట కోస్తే ఎంత ఆదాయం వస్తుందో తెలియదు. బస్తా వరి ధాన్యానికి కేవలం 650 రూపాయలు వస్తున్నందున, పంట కోసిన తర్వాత కూలీకి పంట అమ్మినా సరిపోదని, దానిలో సగమో, ముప్పాతికో పంట కోయడానికి వెచ్చించవలసివస్తుందని తన చేతులతో పంటను కాల్చుకున్నాడు. మీరు ఏ గ్రామానికి అయినా వెళ్లి చూడండి. ఇవాళ గ్రామాల్లో వ్యవసాయకూలీలు దొరకడం, వ్యవసాయ పనులు చేసేవారు దొరకడం అసాధ్యంగా ఉంది.

శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాదరావు(గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి)ః అధ్యక్షా, పెద్దలు జయప్రకాశ్ నారాయణ్‌గారు ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీం కింద పనులు వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరుతున్నారు. వారు నేషనల్ కౌన్సిల్‌లో సభ్యులు. దానివలన రైతులు డిస్ట్రెస్‌కు గురవుతున్నారని, అనుసంధానం చేయాలనే దాని మీద నేను కూడా అంగీకరిస్తున్నాను. కానీ కేవలం ఉపాధి హామీ పనులవలన రైతులు డిస్ట్రెస్‌కు గురవుతున్నారనే అభియోగం కరెక్ట్ కాదని నా అభిప్రాయం. రైతులు దెబ్బతినడానికి రకరకాల కారణాలున్నాయి. రసాయనిక ఎరువులు అతిగా వాడడం, నాసిరకం విత్తనాల వల్ల పంట దెబ్బతినడం లాంటివి ఉన్నాయి. ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకు అనుసంధానం చేయడం తప్పు

అనే అభిప్రాయం నాకు లేదు. దానివలన రైతులు దెబ్బతింటున్నారనే అభిప్రాయానికి రాకూడదు. ఉపాధి హామీ స్ఫూర్తికి అది విరుద్ధమని నేను భావిస్తున్నాను. కొంచెం దీనిని క్లారిఫై చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

డా.జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, చెప్పిన మాట మరలా చెప్పనని మీకు చెప్పాను. నేను కంక్లూడ్ చేస్తున్నాను. ఈ చట్టం తీసుకొచ్చిన జాతీయ సలహా మండలిలో నేను సభ్యుడిని. పేదల చేతుల్లో డబ్బు ఉండాలి. వారి కాళ్ల మీద వారు నిలబడాలి కానీ వ్యవసాయాన్ని నాశనం చేసి గ్రామాలను వల్లకాడులుగా చేసి పేదలు బాగుపడతారనుకొంటే కరెక్ట్ కాదు. ఆ డబ్బు చివరకు తాగుడుకు వెళుతుంది. వ్యవసాయాన్ని బాగుచేసి రైతుల చేతుల్లోని ఆదాయాన్ని తీసుకొచ్చి పేదల చేతుల్లో డబ్బులు పెట్టండి, వారికి పనులు కల్పించండి. తద్వారా వారి ఆదాయం కూడా పెరుగుతుంది. డిసెంబర్ 17 నుంచి ఉపాధి హామీ పనులు చేపడుతున్నామని ప్రభుత్వం ప్రకటించింది. రైతులు ఇంత దారుణమైన పరిస్థితుల్లో ఉంటే, వ్యవసాయ కూలీలు దొరక్క రైతులు ఇబ్బంది పడుతుంటే, దండిగా వ్యవసాయ కూలీలకు పని దొరకుతున్న తరుణంలో మీరు ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ పనులు పెడుతున్నారు.

శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాదరావుః ఉపాధి పనులు డిసెంబర్ 17 నుంచి కాదు, జనవరి 17 నుంచి ప్రారంభమవుతాయి.

డా.జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, దానిని మారిస్తే మంచిదే. ఉపాధి హామీ పనులను ఫిబ్రవరి వరకు ఆపండి. వ్యవసాయపనులకు దీనితో అనుసంధానం చేస్తే అటు పేదలకు న్యాయం చేస్తారు, ఇటు 60 లక్షల కౌలు రైతులకు కూడా న్యాయం చేసినట్లు అవుతుంది. రైతులు కౌలు రైతులు వేరు కాదు, కౌలు రైతులు వ్యవసాయ కూలీలు వేరు కాదు. వారిని వేరువేరుగా చేసి సమాజాన్ని కుళ్లబొడుస్తున్నారు. ధర విషయం చెప్పి ముగిస్తాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్కః వ్యవసాయ పనులకు అనుసంధానం చేస్తే బాగుంటుందని అన్నారు. అనుసంధానం అంటే ఏమిటో తెలుసుకుందామని అడుగుతున్నాను. I don't have any objection on that. ఏరకమైన అనుసంధానమో చెప్పాలని కోరుతున్నాను.

డా.జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, వ్యవసాయపనులలో పంటనుబట్టి వరి పంటకు 25 రోజుల పని దినాలు, చెరకుకు కూలీలు ఎక్కువ కావాలి కాబట్టి 50 రోజులు, మరో పంటకు అవసరమైతే 30 రోజులు ఇవ్వండి. ఉపాధి హామీ పనుల్లో కూలీ చేర్చి ఆ డబ్బును రైతుల ద్వారా పేదలకు ఖచ్చితంగా మినిమం వేజెస్ ప్రకారం అందేలా ఏర్పాటు చేయండి. రైతులకు ఇబ్బంది లేకుండా ఢిల్లీ నుంచి వచ్చే నిధులతో అందరికీ న్యాయం చేసినట్లు అవుతుంది. తద్వారా గ్రామీణరంగం బాగుపడుతుంది. అందుకోసం నిర్దిష్టమైన సూచనలున్నాయి.

ఇక ధాన్యం మీద పది శాతం పన్నును ఈ రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్నది. రూరల్ డెవలప్‌మెంట్‌కోసం 5 శాతం, వ్యాట్ కింద 4 శాతం, ధాన్యం మీద 1 శాతం, బియ్యంమీద 1 శాతం మార్కెట్ సెస్ ప్రభుత్వ విధించి వసూలు చేస్తున్నది. భారతదేశంలో మరెక్కడా ఈ విధంగా పన్నులు లేవు. కర్ణాటకలో మార్కెట్ సెస్ తప్ప ఈ

విధమైన పన్నులు లేవు. మీరు విధిస్తున్న పన్నులవలన రైతాంగం కన్నీరు కారుస్తున్నది. ధాన్యం సేకరణలోనే ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 1500 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. వరికి క్వింటాలుకు 200 రూపాయలు బోనస్ ఇవ్వండి. కర్ణాటకలో వరికి బోనస్‌గా వంద రూపాయలు ఇస్తున్నారు. మీరు రైతులకు సరైన రేటు ఇచ్చి వారికి ఆదాయం వచ్చేలా ఏర్పాటుచేయండి. రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా కనీస మద్దతు ధరగా 1680 రూపాయలు క్వింటాలుకు ఇవ్వాలని కమీషనర్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్‌కు సూచించింది. క్వింటాలు వరి ధాన్యం ఉత్పత్తికి 1290 రూపాయలు ఖర్చు అవుతుంది కాబట్టి కనీసం రూ.1680 క్వింటాలుకు ఇవ్వాలని కోరారు. సన్నబియ్యం ధాన్యానికి 1030 రూపాయలు ఇపుడు ఇస్తున్నారు. ఉత్పత్తి వ్యయానికి 500 రూ.లు కలిపి ఎమ్ఎస్‌పి పెంచాలని కోరుతున్నాను.

చెరకు ఉత్పత్తిలో మీరు పైసా ఖర్చు పెట్టడంలేదు. కనీసం టన్నుకు రెండు వేల రూపాయలకు తగ్గకుండా అడ్వైజరీ ప్రైస్ ఇచ్చినట్లయితే 50 లక్షల టన్నుల పంచదారను విదేశాలనుంచి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం రాకపోయేది. అటు పంచదార పరిశ్రమ, ఇటు చెరకు రైతు బాగుపడతారు.

మీరు రైతులను బలవంతంచేసి పామాయిల్ తోటలు వేయించారు. అవి వేసి ఇప్పటికి పది, పదిహేను సంవత్సరాలు పెంచారు. భూమి విలువ కాకుండా లక్షన్నర విలువ గల చెట్లు ఉన్నాయి. రైతులు దుఃఖాన్ని ఆపుకుంటూ ఆ చెట్లను నరకడంకోసం ఎకరాకు 25 వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఆ చెట్లు సుమారు టన్నుల కొలది బరువు ఉండడంతో వాటిని బయటికి తరలించడానికి మరో పదిహేను వేలు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. సభ్యులు ఆయా ప్రాంతాలకు వస్తే స్వయంగా చూపించగలను. ఒక్కొక్క చెట్టు టన్నుకు పైగా బరువు ఉంటుంది. చెట్లను నరకడానికి రైతులు విపరీతంగా కన్నీరు కారుస్తున్నారు. వారి పరిస్థితి దారుణంగా ఉంది. కారణమేమంటే, విదేశాలనుంచి విపరీతంగా పామాయిల్ దిగువతి చేసుకుంటూ రైతుకు సరైన ధర రాకుండా చేశారు. వచ్చే దిగుబడికి కూడా సరైన రేటు లేకుండా చేశారు. సభలోని సభ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రిగారు అందరూ నేను చెపుతున్నది జాగ్రత్తగా వినాలి. ఏ పంట అమ్మినా వ్యాట్ కట్టడంలేదు. ఒకవేళ కట్టినా కొన్నవాడు కట్టుకుంటున్నాడు. కానీ పామాయిల్ విషయంలో పంటను కొన్నవాడు కాకుండా, ప్రాసెసింగ్ యూనిట్ కాకుండా కేవలం పంట పండించి అమ్మిన రైతు నుంచి నాలుగు శాతం వ్యాట్ వసూలు చేస్తున్నారు. ఆ విధంగా వసూలు చేసిన మొత్తం 60 కోట్ల రూపాయలు ఉంది. గతంలో రాజశేఖరరెడ్డిగారు అధికారంలో ఉన్న కాలంనుంచి మార్చి 31 వరకు 26 కోట్ల రూపాయలు పామాయిల్ రైతులకు ఎరియర్స్ ఉన్నాయి. మార్చి 31 తర్వాత మరలా 30 కోట్ల రూపాయల ఎరియర్స్ వచ్చాయి. మొత్తం కలిపి 60 కోట్ల రూపాయలు రైతులకు ఇవ్వవలసిన డబ్బు ప్రభుత్వం వద్ద ఉంది. ఆ డబ్బు ఇవ్వమని రైతులు కన్నీరు కారుస్తున్నారు. చట్టపరంగా వారికి ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ఎమ్ఐఎస్ స్కీంలో ప్రభుత్వం ఇవ్వవలసి ఉంది.

MR.DEPUTY SPEAKER: Please conclude.

డా.జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, ప్రపంచ వాణిజ్య ఒప్పందంలో సంతకం పెట్టినపుడు ఈ దేశ ప్రజలకు, వ్యవసాయ రంగానికి, రైతులకు హామీలు ఇచ్చిన ప్రభుత్వం దానిని ఉల్లంఘించి ఓట్ల వేటలో వ్యవసాయాన్ని నాశనం చేస్తున్నది. బిపిటిలు ప్రపంచ మార్కెట్‌లో 1000 డాలర్లు, 900 డాలర్లకు తక్కువ గాకుండా పలుకుతున్నది.

ఇబ్బడిముబ్బడిగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ కర్నాటక రాష్ట్రాలలో బీపీటీ ఉంటే, మూడేళ్ల కాలం నుంచి ఎక్స్‌పోర్ట్ లేకుండా, రైతుకి ధరలు లేకుండా చేశారు. వెంటనే విధిగా దానిని ఎగుమతి చేసే ఏర్పాట్లు చేయాలి. ఎందుకంటే, ఈ వర్షాల వల్ల పంట నష్టం జరిగినప్పటికీ పది లక్షల టన్నుల కంటే ఉత్పత్తి తగ్గదు. రబీలో ఇంకా ఉత్పత్తి పెరగబోతోంది. ఉప్పుడు బియ్యం అధ్యక్షా, మంత్రివర్యులు దయచేసి గమనించండి, 20 లక్షల టన్నుల పై చిలుకు మార్కెట్‌లేక, కొనేవారు లేక మూడేళ్ల నుంచి గోడౌన్లలో మూలుగుతున్నాయి. తడిసిన ధాన్యాన్ని, చెడిపోయిన ధాన్యాన్ని కేవలం ఉప్పుడు బియ్యం రూపంలో మాత్రమే మనం బయటకు పంపించగలం. మరో ఇరవై ముప్పై లక్షల టన్నుల ధాన్యం కనీసం ఉప్పుడు బియ్యం రూపంలో రావాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ఉప్పుడు ధాన్యాని ఎగుమతి చేస్తే బాగుంటుంది. ఇది కీలకమైన అంశం. వెస్ట్ ఆఫ్రికాలో, దక్షిణాఫ్రికాలో, బంగ్లాదేశ్ వంటి ప్రాంతాలలో వీటికి చాలా డిమాండ్ ఉన్నది. ఒకప్పుడు 50 లక్షల టన్నుల డిమాండు ఉంటే, మన దేశమే 20 లక్షల టన్నులను సరఫరా చేసేది. మనం కావాలని, ఎక్స్‌పోర్ట్ మార్కెట్ లేకుండా నిషేధించి రైతుల్ని నాశనం చేశాం. మార్కెట్ కోల్పోయాం. ఈ రోజు మళ్లీ ఆ డిమాండ్ మనం తీసుకోవాలి. థాయ్‌లాండ్, పాకిస్థాన్, వియత్నాం, ఈ మూడు దేశాలు మన నుంచి మార్కెట్‌ను కొట్టుకుపోతున్నాయి. కాబట్టి, వెంటనే ఉప్పుడు బియ్యాన్ని ఎగుమతి చేసే ఏర్పాట్లు చేయండి. ఆ కారణంగా, పెద్దఎత్తున ఉప్పుడు బియ్యాన్ని సేకరించండి. ఇవ్వాళ, మీరు ఎక్స్‌పోర్ట్ మార్కెట్‌ను ఎలా చేసినట్లయితే, కాకినాడ పోర్టులో ఎఫ్ఓబీ రేటు అయిదు వందల డాలర్లు పడుతుంది. తద్వారా ఖచ్చితంగా రైతుకి చెడిపోయిన ధాన్యానికి మార్కెట్ రేటు ఇవ్వవచ్చు. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా ఈ దేశానికి విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించవచ్చు. ఇక ప్రత్తి విషయం అధ్యక్షా.

MR.DEPUTY SPEAKER: Jaya Prakash Narayan garu, you have already taken sufficient time.

డా.జయప్రకాశ్ నారాయణ్ : అయిపోయింది అధ్యక్షా, ఒక్క నిమిషం. తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి గారు ఆయనకు ఉన్నటువంటి పలుకుబడినంతా ఉపయోగించి, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తూ ఉత్తరం రాసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రత్తి ఎగుమతుల్ని ఆపేసేయాలి. అంతేకాదు, ప్రత్తి ధరల్ని గణనీయంగా తగ్గించాలని అధికారికంగా లేఖ రాసారు. అంతేకాదు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు బాగా ప్రత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రాలు. తమిళనాడు అవసరాలను ఆయన కాపాడుకుంటున్నాడు. మన రాష్ట్రం నుండి 42 మంది ఎంపీలు ఉన్నారు. ఈ నాలుగు రాష్ట్రాల నుంచి కలిపితే, బహుశా 130 మంది నుండి 140 మంది వరకు ఎంపీలు ఉన్నారు.

అధ్యక్షా, ఒక రాష్ట్రంలో ఆయన తన రాజకీయ ప్రయోజనం కోసం ఇంత గట్టిగా ప్రయత్నం చేస్తుంటే, మనమంతా కూడా ప్రభుత్వం, పార్టీలు అనే తేడా లేకుండా కలిసికట్టుగా పోరాడి, విధిగా ప్రత్తి ఎగుమతి చేయాలి. అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.8 వేలు రేటు ఉంటే, ఆ రేటును ఇక్కడ ఇచ్చేయండి. అప్పుడు ఎగుమతి చెయ్యం. అంతేకాకుండా మీరు రైతులకు రేటు ఇవ్వకుండా రైతుని చంపేసి ప్రత్తిని చంపేసి, లక్షలాది ఎకరాల రైతులు ప్రత్తి విషయంలో ఈ దేశంలోగానీ, రాష్ట్రంలోగానీ, అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకున్నారు. అందువల్ల ఎగుమతుల్ని ఖచ్చితంగా ప్రోత్సహించాలి, లేదా ఎగుమతి రేటన్నా వచ్చేలా ఏర్పాటు చేయాలి. ఇంకా పామోలిన్ ఆయిల్ ఎగుమతుల మీద ఇంపోర్ట్ డ్యూటీ వేయండి. కోటి టన్నులు దిగుమతి చేస్తుంటే, బియ్యం

మీద 10 శాతం పన్ను విధిస్తున్న ప్రభుత్వం పామోలిన్  ఆయిల్ మీద ఒక్క రూపాయి కూడా దిగుమతి సుంకం లేకుండా చేసి, దాని మీద టన్నుకు రూ.16 వేల సబ్సిడీ ఇచ్చి, ఇక్కడి వేరు శనగగానీ, నూనె గింజలు గానీ, పామోలిన్  గానీ ఉత్పత్తి చేస్తున్న వాళ్ల కళ్లల్లో కారం కొడుతున్నాం. కాబట్టి, ఇంపోర్ట్ డ్యూటీ 10 శాతం వేయండి. ఆ విధంగా వేసి – ఇదిగోనయ్యా, ఇబ్బడిముబ్బడిగా పండించండి, దిగుమతి లేకుండా చేసుకుందాం, మీకు ఎంతైనా రేటు ఇస్తామని ప్రోత్సహించండి. మీరు 10 శాతం గనుక ఇంపోర్ట్ డ్యూటీ వేసినట్లయితే, కొన్ని వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.  చేపల అంశం అధ్యక్షా. చేపల పెంపకానికి సంబంధించి..

MR.DEPUTY SPEAKER: You need to conclude Jaya Prakash Narayan garu.

డా.జయప్రకాశ్ నారాయణ్ : చివరి అంశం అధ్యక్షా. బంగెసెస్ చేప అని ఒకటి ఉంటుంది. నాలుగు నెలల క్రితం మన రాష్ట్రంలో దాని ధర కిలో రూ.60 పలికింది. ఈవేళ రూ.30 కూడా లేదు. వియత్నాం, బంగ్లాదేశ్ నుంచి ఒక్క రూపాయి కూడా సుంకం లేకుండా విరివిగా దిగుమతి చేసుకుంటున్నారు. మన ప్రభుత్వం ఉన్నది, వియత్నాం రైతుల కోసం, బంగ్లాదేశ్ రైతుల కోసమా? లేక భారతదేశంలోని రైతుల కోసమా అధ్యక్షా? ఇంపోర్ట్ డ్యూటీ వేయండి, ఈ రైతులను కాపాడండి. బయట మార్కెట్ ఉంటే అమ్మనివ్వరు. ఇక్కడ మార్కెట్ తక్కువ ఉన్నట్లయితే మాకు ధర వస్తుంటే, ఇంపోర్ట్ డ్యూటీ లేకుండా చేసి, బయట వారి నుండి పోటీ తీసుకువచ్చి ఇక్కడి రైతును చంపేస్తున్నారు. ఇంతకంటే దారుణం మరొకటి లేదు. ఈ నేపథ్యంలో అధ్యక్షా, చివరి అంశం.

MR.DEPUTY SPEAKER: I think you have already said it.

డా.జయప్రకాశ్ నారాయణ్: చివరి అంశం అధ్యక్షా.  నిరుడు అక్టోబర్ ఒకటవ తారీకున 25 లక్షల క్యూసెక్కుల ప్రవాహం కృష్ణా నదిలో వచ్చింది. చరిత్రలో ఎప్పుడూ విననంత వచ్చింది. దానికి ప్రభుత్వాన్ని నిందించాము. నేను బహిరంగంగానే ప్రభుత్వాన్ని సమర్థించాను. ఎందుకంటే, అశనిపాతంలాగా, అసాధారణమైన ప్రకృతి వైపరిత్యాలు వస్తే ప్రభుత్వాన్ని తిట్టడం వల్ల ఉపయోగం లేదు.  కానీ, ఈ సంవత్సరం 25 లక్షల క్యూసెక్కులు కావచ్చు. వచ్చే ఏడు రావచ్చు, ఆ తరువాత ఏడు రావచ్చు. ఏ విజ్ఞత గల ప్రభుత్వమైనా చేయాల్సిందేమంటే, ఈసారి గనుక 25 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చినట్లయితే, ఇదిగో మీకు కరకట్టలు తెగకుండా కాపాడుకుంటామని, ఖచ్చితంగా ఏర్పాట్లు చేయాలి. లేకపోతే ప్రభుత్వం ఉనికికి అర్థం లేదు. నేను ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే, ప్రధానమంత్రిగారు నాలుగు పేజీల సుదీర్ఘమైన లేఖ నాకు వ్రాశారు. మీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలతో వస్తే, మేము డబ్బులివ్వడానికి సిద్దంగా ఉన్నాము, మరి ప్రతిపాదనలేవని అధికారికమైన లేఖలో వారు అడిగారు. ముఖ్యమంత్రిగారికి కూడా నేను ఆగష్టులో కేంద్ర నుంచి వచ్చిన ఈ లేఖతోబాటుగా లేఖ వ్రాశాను, వారిని కలిసి  కూడా చెప్పాను. అయినప్పటికీ ఇంత వరకు అతీగతీ లేదు.  25 లక్షల క్యూసెక్కుల వరదొస్తే, 15 లక్షల క్యూసెక్కులకి మేము ఏదన్నా చేస్తామని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఎంత హాస్యాస్పదం అధ్యక్షా. నిరుడు అదృష్టవశాత్తు మొదట్లో నాగార్జున సాగర్‌గానీ, శ్రీశైలం ప్రాజెక్టుగానీ నిండలేదు కాబట్టి, అవి నిండేంత వరకు తట్టుకున్నాయి కాబట్టి, ఆ తరువాత వర్షం ఆగిపోయింది కాబట్టి, తట్టుకున్నాయి.  ప్రభుత్వం గొప్పతనం వల్ల కాదు, ప్రకృతి మనల్ని కరుణించింది.  ఈ ఏడాది గనుక అదే రిజర్వాయర్లు నిండి, 25 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినట్లయితే ఇక కృష్ణా, గుంటూరు నల్గొండ, అక్కడ పైన ఉన్నటువంటి కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలను ఇక మనం పట్టలేము. ఇక ఆ జిల్లాలను రక్షించుకోలేము.

లక్షల మంది రైతులు నాశనమైపోతున్నారు. వందలాది గ్రామాలు జలమయమై పోతాయి. దయచేసి ఇప్పటికైనా మేల్కోండి. కేంద్రం డబ్బులిస్తామంటోంది. ఈ పథకాలను చేపట్టండి. పనికిరాని పథకాలకు ఒక్క చుక్క నీళ్లు రాకుండా, దోసెడు నీళ్లు రాకుండా, కొద్దిపాటి మట్టిగానీ, తట్టెడు మట్టైనా తీయకుండా, ఒక్క ఎకరానికి నీళ్లు రాకుండా వెయ్యి కోట్ల రూపాయలు అలవోకగా మీరు మెబిలైజేషన్ కోసం ఇచ్చేస్తున్నారే, డిజైన్ల కోసం ఇచ్చేస్తున్నారే.. అదే అయిదు జిల్లాల్లో పదుల, లక్షల కుటుంబాలను ఆదుకోవడానికి, వేలాది మంది ప్రాణాలను కాపాడటానికి, పదుల, లక్షల ఎకరాల భూమిని రక్షించుకోవడానికి ఢిల్లీ డబ్బులిస్తామని చెబుతుంటే, ఎందుకు ఈ తాత్సారం?

ఈ సభలోనే గతంలో సభా నాయకుడిగా ఉన్నటువంటి డా.మర్రి చెన్నారెడ్డిగారు 20 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తి అయినా, కోస్తాంధ్రా ప్రాంతంలో డ్రైనేజీ సమస్యను గుర్తించారు. పాకిస్తానీయుడు ఒకాయన వరల్డ్ బ్యాంకుకి ఆనాడు వైస్ ప్రెసిడెంట్‌గా ఉంటే ఆయనను ఒప్పించి, ఆయనే స్వయంగా నాకు చెప్పారు. మొయినుద్దీన్ అబీన్ కురేషీ అని వరల్డ్ బ్యాంకుకు వైస్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. తరువాత పాకిస్థాన్‌కి ప్రధాన మంత్రిగా కూడా పని చేశారు. ఆయనను ఒప్పించి, కృష్ణా గోదావరి డెల్టాలలో ఇరిగేషన్ డ్రైనేజీకి పూర్తిగా పునర్వ్యవస్థీకరణ కోసం ఏర్పాట్లు చేశారు. ఇప్పటికి 20 ఏళ్లు అయ్యింది. ఇవేళ నిజంగా అధ్యక్షా, డిసెంబర్‌లో ఇంత వర్షం పడితే, డ్రైనేజీ సిస్టం సరిగ్గా ఉంటే ఇన్ని ఎకరాలు నాశనం కానక్కరలేదే! ఇక్కడేమి గాలి రాలేదే.. ఈ సంవత్సరం తుఫానులు ఎన్ని వచ్చినా గాలి రాలేదే! ఇందాక పెద్దలు కిషన్ రెడ్డిగారు చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా ఉంటే, ఆనాడు పంజాబ్‌లో ప్రతాప్ సింగ్ ఖైరాన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్ చౌతూరామ్ వ్యవసాయశాఖా మంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు డ్రైనేజీ చేపట్టారు. ఈనాడు డ్రైనేజీ సరిగ్గా ఉంటే, తక్కువ ఖర్చుతో వందల కోట్ల, వేల కోట్ల పంటలను రక్షించే వాళ్లము. ఇప్పటికైనా అలస్యమైనా కూడా 20 ఏళ్లు అయ్యింది, మళ్లీ ఇంకొకసారి పునర్ వ్యవస్థీకరణ పనులు చేపట్టండి. ఉత్పాదకతను పెంచడానికి కొన్ని అంశాలు ఉన్నాయి. దాని జోలికి నేను వెళ్లను. మీరు కొంచెం ఓపికలేకుండా ఉన్నారు కాబట్టి, తెలంగాణా ప్రాంతంలో మార్కెట్లను మీరు చూసినట్లయితే పది రోజుల పాటు నిరుపేద మహిళలు అక్కడ.. నేను ముత్యం రెడ్డిగారి నియోజకవర్గంలో దుబ్బాక మార్కెట్‌ను చూశాను. ఇతర ప్రాంతాలలోని మార్కెట్లను చూశాను. పది రోజుల పాటు నిరుపేద మహిళలు, ప్రభుత్వం ధాన్యానికి ఏ రేటు ఇస్తే, ఆ రేటుకి అమ్ముకోవడానికి వచ్చిన వాళ్లు పది రోజుల పాటు అక్కడ ఉంటుంటే, ఏ రక్షణా లేకుండా, పంది కొక్కులు, పందులు కొన్ని చోట్ల గాడిదలు.. వారికి ఏ రకమైన బాత్రూములు లేవు. ఇందాక హరీష్‌రావుగారు చెప్పినట్లు డ్రయ్యర్స్ లేవు. చెమ్మ ఉంటే ఎలక్ట్రికల్ డ్రయ్యర్స్ లేకపోవడం ఏమిటి? ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషిన్స్ లేవు. వెంటనే ప్రతి మార్కెట్ యార్డులో ఈ పని చేయండి. ప్రజల డబ్బుతోనే, మార్కెట్ సెస్సు క్రింద రైతులు డబ్బిస్తున్నారు. వందల కోట్ల రూపాయలు మూలుగుతోంది. ఆ పనులకు ఏర్పాటు చేయండి. దయచేసి వ్యవసాయ రంగంలో, గ్రామీణ రంగంలో సంక్షోభాన్ని వెంటనే ఎదుర్కోండి. ఎదుర్కోకపోయినట్లయితే అధ్యక్షా, నేను వేరే విధంగా మాట్లాడటం లేదు. నిజంగా అత్యంత తీవ్రమైన, దయనీయమైన స్థితిగతులు దీర్ఘకాలంగా ఉన్నాయి. రాజకీయమైన అస్థిరత తప్పదు. సామాజిక అశాంతి తప్పదు. ఆర్థిక సంక్షోభం తప్పదు. కాబట్టి రైతుల కోసం కౌలు దారుల కోసం కాదు, ఆ గ్రామాల నుంచి పొట్టచేతబట్టుకొని తరలిపోతున్న లక్షలాది మంది యువత కోసం కాదు. మన భవిష్యత్తు కోసం, మన దేశం కోసం, మన రాష్ట్రం కోసం, మన ఆర్థిక వ్యవస్థ బ్రతడం కోసం, ఈ దేశం సగర్వంగా నిలబడటం కోసం, ఈ వేళ వ్యవసాయాన్ని ఆదుకోకపోతే దీర్ఘకాలిక చర్యలు, స్వల్పకాలిక చర్యలు కలిసి తీసుకోకపోయినట్లయితే, ఈ మాటలుగానే మిగులుతాయిగాని, చేతలుండవు. తాత్కాలికంగా కన్నీళ్లు తుడిచే ప్రయత్నమే తప్ప, దీర్ఘకాలిక చర్యలుండవు, ఎప్పటికీ పరగడుపే అవుతుంది. ఆ

పరిస్థితి కాకుండా, ఇప్పటికైనా మేలుకొని అందరం కలిసి ఆ చర్యలు తీసుకుంటామని ఆశిస్తూ, ఈ అవకాశమిచ్చిన మీకు నమస్కరిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: Tea break for 10 minutes.

Then the House was adjourned for tea for 10 minutes at 12-51 pm.

మ.1.10

**(విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 1.17 గం.లకు ప్రారంభమైయ్యింది)**

**(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

## లఘు చర్చ

## ఇటీవలి వరదలు, భారీ వర్షాల మూలంగా రైతులు ఎదుర్కొన్న సమస్యల గురించి

**( కొనసాగింపు)**

MR.DEPUTY SPEAKER: Now, let us take up the Short Discussion on the Problems faced by farmers due to recent floods and heavy rains in the State. Smt. Bandaru Usha Rani Garu, kindly speak.

శ్రీమతి బంగారు ఉషారాణి(పాలకొల్లు) : అధ్యక్షా, ఈ రోజు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్న రైతులను గురించి, వారి కష్టాలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా తీసుకోబోయే చర్యలు గురించి మాట్లాడే అవకాశం సభలో నాకు కలిగించినందుకు మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. అలాగే ఆంధ్ర రాష్ట్రం అన్నపూర్ణ, దేశానికి వెన్నెముక రైతు అని పిలువబడే మన రాష్ట్రంలో 1983 నుంచి కూడా రైతన్న మీద ప్రకృతి కన్నెర్ర చేసి దెబ్బమీదదెబ్బ తగులుతూ, మూడు పంటలు వరుసగా నష్టపోయి రైతు కళ్ల వెంట నీరు బదులు రక్తం కారుతున్న రోజులివి అధ్యక్షా. ఇది ఒక జాతీయ విపత్తు, గత నలభై సంవత్సరాలలో ఎప్పుడూ కూడా ఇటువంటి దారుణ విపత్కర పరిస్థితి కూడా రావడం జరగలేదు. రైతుల గురించి ఒక నానుడి ఉంది. ప్రతి గ్రామంలో కూడా ఎవరి ఇంటికైనా ఒక బంధువు వచ్చినప్పుడు కడుపు నిండా అన్నం పెట్టి రాత్రికి బసచేసి ఇక్కడే నిద్రించి ఉదయం వెళ్లమని ఆప్యాయంగా చెప్పేవాడు రైతు. కాని, ఈరోజుల్లో అటువంటి పరిస్థితి కరువైపోయింది. ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాలైతేనేమి, వరదలైతేనేమి ఆగష్టు, అక్టోబరు, డిసెంబరు మాసాల్లో ఈ ప్రకృతి వైపరిత్యాల వల్ల కోలుకోనంతగా రైతులు నష్టపోయారు. పశువులకి పశుగ్రాసం కొరత కూడా ఏర్పడింది. పశువులన్నీ కూడా మేత లేక అల్లాడిపోతున్నాయి. అలాగే కోస్తా జిల్లాల్లోని రైతులు కేవలం వరి పంట మీదే ఆధారపడి జీవించడం జరుగుతోంది. వారికి నల్ల రేగడి నేలల వల్ల భూమి సహకరించక, మరో పంట వేసుకునే అవకాశం కూడా చాలా తక్కువగా ఉంటుంది. రైతులు రెండవ పంటను పండించుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, లక్షలాది ఎకరాలలో ఈ పంట నష్టం జరిగి వరదల వల్లనైతేనేమి అధిక వర్షాల వల్లనైతేనేమి, రైతులు నష్టపోవడం జరిగింది.

మ.1.20

ఈ రైతులందరికీ కూడా ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ అలాగే ప్రతి రైతుకు కూడా ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయడం, సబ్సిడీ మీద విత్తనాలు ఏర్పాటు చేయడం, అలాగే చిన్న రైతులకు మాత్రమే ఇచ్చే సబ్సిడీలు, విత్తనాలు పెద్ద రైతులు అనగా అయిదు ఎకరాలలో వ్యవసాయం చేసుకునే వారికి కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి గారి నాయకత్వంలో రైతుల గురించి మంచి నిర్ణయాలు తీసుకునే పద్ధతిలో ప్రభుత్వం నడుస్తున్నది. అలాగే స్వంత వ్యవసాయం చేసుకునే రైతులతోపాటు కౌలుదారులు కూడా ఎకరానికి పదిహేను వేల రూపాయల నుంచి ఇరవై వేల రూపాయల వరకు స్వంత రైతులకు ముందుగానే చెల్లించాల్సి వస్తున్నది. పంట పండించడానికి కౌలుకు తీసుకునేటప్పుడే ఇరవై వేల రూపాయల వరకు చెల్లించాల్సి వస్తున్నది కాబట్టి కౌలు రైతులకు కూడా ప్రత్యేకంగా ఇన్‌పుట్ సబ్సిడీని వారికి కూడా ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. స్వంతదారులైన రైతులకు కొన్ని భయాలున్నాయి, అవి ఏమిటంటే దున్నే వాడిదే భూమి అంటున్నారు కనుక వారికి ఎక్కడ నష్టం కలుగుతుందోనని రైతులు భయపడుతున్నారు. చాలా మంది రైతులు కౌలుదారులకు సహకారం చేయడం లేదు. మన గ్రామాలలో తిరుగుతున్నప్పుడు చాలా మంది కౌలు రైతులు ఈ విషయాన్ని మనందరి దృష్టికి కూడా తీసుకురావడం జరుగుతున్నది. అందుకని ప్రత్యేకంగా కౌలుదారుల మీద కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్వంతదారులకు ఒక అగ్రిమెంట్ ఏదైనా రాసుకుని కౌలుదారులకు కూడా ఇచ్చే పద్ధతిని ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే రైతులు స్వంతదారులకంటే కూడా కౌలు వ్యవసాయం చేసుకునే వారు ఎక్కువగా ఉన్నారు. అలాగే రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం నుంచి FCI ద్వారా కొనుగోలు చేసే ఏర్పాటు కలిగించాలి.

అంతే కాకుండా, రైతులకు గిట్టుబాటు ధర ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ఈరోజున్న మిల్లర్లకుండే అభ్యంతరాలు, వారికుండే వ్యాపార పరిస్థితులు కూడా అనుకూలించకపోవడం వల్ల మిల్లర్లు ఈరోజు ధాన్యం కొంటారో లేదో కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి. ఒకవేళ ధాన్యాన్ని కొన్నా కూడా వాటిని నిల్వ చేసుకోవడానికి గిడ్డంగులు లేక వారు నిల్వ చేసుకునే పద్ధతిలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల గిడ్డంగులు కూడా ఎక్కువగా కట్టించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతే కాకుండా, రంగు మారిన ధాన్యానికి నిబంధనలు సడలించి FCI ద్వారా కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాల్సిందిగా కోరుకుంటున్నాము. అలాగే , సబ్సిడీ మీద ఎరువులు గానీ, విత్తనాలు గానీ సప్లై చేసేటప్పుడు విత్తనాలు కాకుండా చెక్కుల రూపంలో డబ్బులు వారికి అందజేస్తే వారికి కావలసిన చోట మేలు రకమైన విత్తనాలు వారు కొనుక్కునే అవకాశం కలుగుతుందని చాలా మంది రైతులు తెలియజేయడం జరిగింది.

అలాగే, చెరకు, అరటి, తమలపాకులు వంటివి పాలకొల్లు నియోజక వర్గంలో వస్తే అయిదు వందల హెక్టార్ల వరకు పండించడం జరుగుతున్నది. వారు అందరికంటే ఎక్కువగా డెబ్భై, యనభై వేల రూపాయల ఖర్చు ముందుగానే వాళ్లు పెట్టుకుని చేయాల్సి వస్తున్నది కనుక వారికి కూడా రైతులందరితోబాటు నష్టపరిహారాన్ని ఏర్పాటు చేయాలి, రైతులకు మేలు చేయాలంటే అన్ని వాణిజ్య పంటలకు కూడా నష్టపరిహారాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

పశ్చిమ గోదావరి జిల్లాలో నిడదవోలు మెయిన్ కెనాల్ మధ్యలో రాళ్లమడుగు అనే ఒక కొండ వాగు ఉన్నది. ఇది బంగాళాఖాతంలో తుఫాను ఏర్పడినప్పుడు గానీ అధిక వర్షాలు, వరదలు వచ్చినప్పుడు కూడా సుమారు అయిదు వేల క్యూసెక్కుల నీరు డెల్టాలోని కాల్వలకు చేరి పొలాలన్ని కూడా మునిగిపోయి రైతులకు నష్టం జరుగుతున్నది. ఈ కెనాల్స్‌ను కూడా దారి మళ్లించే ఏర్పాటు చేయాలి. అలాగే మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇరవై సంవత్సరాల క్రితమే అయిదు వేల కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు తీసుకొచ్చి డెల్టా మోడ్రనైజేషన్ చేసినప్పుడు మేజర్ డ్రెయిన్స్ అన్నింటిని త్రవ్వి ప్రజలకు మేలు చేయడం జరిగింది. అలాగే ఇప్పుడు కూడా వెస్ట్ గోదావరికి వస్తే ఉంగుటూరు, దగ్గేశ్వరం, మొగల్తూరు, నక్కలకానుగ, ఖాజ వంటి డ్రెయిన్ అన్నీ కూడా పూడుకుపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క చినుకు పడినా సరస్సులాగా మారిపోయి ఆ చుట్టూ ఉన్న పొలాలన్నీ ముంపుకు గురవ్వడం వల్ల కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లుతున్నది. మన ప్రభుత్వం కూడా అయిదు నుంచి పది కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం నష్టపరిహారం రూపంలో ప్రజలకు చెల్లించాల్సి వస్తున్నది. అందువల్ల మోడ్రనైజేషన్ డ్రైన్స్ తొందరగా తవ్విస్తే రైతులకు మేలు చేసినవారమవుతాము.

అంతే కాకుండా కాలువలు కట్టేటప్పుడు మీరు కలెక్టర్‌కి ప్రత్యేకమైన ఆదేశాలనిచ్చి ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తారీఖునే కాలువలు కట్టేసి మే నెల పదిహేనవ తారీఖుకల్లా కాలువలు వదిలితే కనుక రైతులు కొంచెం తుఫాను బారినుంచి తేరుకునే అవకాశం ఉంటుంది. అలాగే రైతు రాజ్యంగా పిలవబడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే దిశగా పరిపాలన చేయడమన్నది చాలా సంతోషం, అభినందనీయం . దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు వారి మొదటి సంతకం ఉచిత విద్యుత్తు మీద పెట్టడం, అలాగే ఋణ మాఫీలు, అలాగే ఋణ మాఫీలు వర్తించని రైతులకు ప్రయోజనకరంగా అయిదు వేల రూపాయలు ఇవ్వడం కూడా చాలా అభినందనీయం . ఆరోజు నాగార్జునసాగర్ ప్రాజెక్టు గానీ ఈరోజు పోలవరం ప్రాజెక్టు గానీ

నిర్మించడానికి, మనం రైతుకు ప్రోత్సాహం ఇచ్చింది, పెద్ద పీఠ వేసింది  కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలియజేస్తున్నాను.

అలాగే గత పరిపాలనా కాలంలో మేజర్ డ్రైన్స్ గురించి గానీ మురుగు కాల్వల గురించి గానీ పట్టని ప్రభుత్వాలు టి.డి.పి గానీ ఇంకెవరైనా గానీ వారికి చిత్తశుద్ధి ఉంటే గనుక ఈ సభ ఆపేసి పనిచేసే విధంగా కాకుండా వారు మంచి సలహాలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి, రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కిరణ్ కుమార్‌రెడ్డి గారి నాయకత్వంలో కూడా తప్పనిసరిగా రైతులను ఆదుకోవడానికి మంచి సత్ఫలితాలతో కూడిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య(సత్తుపల్లి)ః  అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రంలో కనీ వినీ ఎరుగని రీతిలో రైతాంగం ఇక్కట్లపాలు కావడం జరిగింది. ప్రకృతి యొక్క శాపం, ప్రభుత్వం యొక్క వైఫల్యం వెరసి ఈ రాష్ట్రంలోని రైతాంగం ఇక్కట్లపాలవుతున్నారు. లైలా తుఫాను మొదలు ఖమ్మం జిల్లాలో అయిదు రకాలుగాచెరువులు, బావులు కుంటల కింద వేసిన వ్యవసాయం జల్ తుఫానుతో దెబ్బ తిన్నది. అంతకు ముందు లైలా తుఫానుతో దెబ్బ తిన్నది. మొన్న బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల నాలుగు లక్షల ఎకరాలలో వరి, మూడు లక్షల ఎకరాలలో పత్తి ఖమ్మం జిల్లాలో దెబ్బ తిన్నది. దీనికి సంబంధించిన సర్వే మాత్రం చాలా నామ మాత్రంగా జరుగుతున్నది. సర్వం కోల్పోయిన రైతాంగానికి ఈరోజు సర్వే మాత్రం అంతంత మాత్రంగా జరుగుతున్నది. అందుకనే అక్కడ వాస్తవంగా ఎంత పంట సాగులోకి వచ్చిందో వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర లెక్కలున్నాయి. అందుకనే వాస్తవానికి ఆధారంగా సర్వే చేయాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఎన్యూమరేషన్‌లో కూడా మీరు ఆదర్శ రైతులను పెట్టారు. దానివల్ల చాలా అన్యాయం జరుగుతున్నది. రాజకీయ జోక్యం పెరిగిపోతున్నది. అందుకనే గ్రామాలలో అఖిలపక్ష పార్టీలతో ఒక కమిటీని ఏర్పాటు చేసి విఆర్‌ఓ గానీ ఎమ్మార్వోని వ్యవసాయ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా ఆ గ్రామంలో వాస్తవంగా పంట దెబ్బతిన్న నష్టాన్ని సర్వే చేసేందుకు ముందుకు రావాలని కోరుతున్నాను. ఉదాహరణకు మా జిల్లాలో మామిడి పంటకు అయిదు కోట్ల రూపాయలు నష్టపోతే మూడు కోట్ల రూపాయలు కేవలం ఆదర్శ రైతులు వారి కుటుంబాల పేర్ల మీద రాసుకున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖమంత్రి రఘువీరారెడ్డి గార్కి కూడా చెప్పాము. జిల్లా కలెక్టర్ గారు కూడా సర్వే చేస్తే మూడు కోట్ల రూపాయలను ఆదర్శ రైతులు వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద రాసుకున్నారని లెక్కలు తేలాయి. కాబట్టి ఈరోజు అదే ఆదర్శ రైతులను మనం ఉపయోగిస్తే వాస్తవంగా పంట నష్టం సర్వే రాదు. అందువల్ల గ్రామంలో అఖిలపక్షం కమిటీని వేయండి. ఎమ్మార్వోలు, వీఆర్‌ఓ ల ద్వారా సర్వే చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 1.30

అదే విధంగా క్రాప్ ఇన్సూరెన్స్ పథకం కూడా పెద్ద అవినీతిమయమైపోయింది. రెవెన్యూ మంత్రిగారు ఈ విషయాన్ని వినాలి. మా ఖమ్మం జిల్లాలో కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ద్వారా 1,08,200 మంది రైతులు 6,25,00,000 రూపాయలను క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద కట్టారు. 250 కోట్ల రూపాయల నష్టం జరిగిందని, కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అన్ని బ్రాంచ్‌ల ద్వారా క్రాప్ ఇన్సూరెన్స్ అధికారులకిచ్చారు. 2009-10వ సంవత్సరానికి సంబంధించి ఈరోజు వరకు కూడా రైతులకు నయా పైసా అందలేదు. ప్రీమియం ఇన్‌టైమ్‌లో

సెంట్రల్ బ్యాంక్ నుంచి చెల్లించలేదో, లేదా చెల్లించిన ఆ మొత్తాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలేమైనా కాజేసాయనే విషయం కూడా ఇంతవరకు బయటకు రాలేదు. కేవలం కొన్ని జిల్లాలకు మాత్రమే ఈయొక్క క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తిస్తోంది. ఇది ఒక పెద్ద బోగస్ స్కీమ్‌గా మారిపోయింది. అందుకనే దీనిపై కూడా దృష్టి సారించాలని నేను ఈ సందర్భంగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకనే వాస్తవమైన పంట నష్టం సర్వే క్రాప్ ఇన్సూరెన్స్ రావాలంటే సర్వే నెంబర్ ఆధారంగా ఈరోజున క్రాప్ ఇన్సూరెన్స్ వచ్చినప్పుడే రాష్ట్రంలోని రైతాంగానికి సరైన న్యాయం జరుగుతుంది తప్ప, ఈ రోజున కమర్షియల్ బ్యాంకులు కానివ్వండి, కో ఆపరేటివ్ బ్యాంకులు కానివ్వండి, ఋణం ఇచ్చినప్పుడే లబ్ధిదారులు చెల్లించాల్సిన ప్రీమియమ్‌ను డిడక్ట్ చేస్తున్నారు. కానీ, సర్వే ప్రకారం క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించేటప్పుడు నామమాత్రంగా కూడా రావడం లేదు. దీనిపై కూడా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ప్రభుత్వానికి వుందని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి, మూడు లక్షల ఎకరాల్లో ప్రత్తి దెబ్బతిన్నది, ఈరోజున పొయ్యి వెలిగించే పంట చెరుకు చింత కర్ర రెండు వేల రూపాయలుంది, అదే విధంగా చెరుకు కూడా రెండు వేల రూపాయలే వుంది. ఎంత దారుణమో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరముంది. పంట చెరుకుకు వున్న ధర కూడా చెరుకు పండించే రైతులకు లేదంటే ఈ ప్రభుత్వానికి ప్రేమ లేదో, దయ లేదో అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది. దేశానికి అన్నం పెట్టే రైతుకు మనం బిక్షం ఇవ్వడం లేదు. మనం ఆ విధంగా రైతులను తయారు చేయడం లేదు. అందుకనే ఉదారంగా ప్రభుత్వం ముందుకు రావాలి. ఈరోజున రైతు సుడిగుండంలో వున్నాడు. అందుకనే సుడి గుండంలో వున్న రైతు కన్నీళ్లు తుడవడం కోసం ఉదారంగా ప్రభుత్వం రాకపోతే రైతు కన్నీరులో మీ ప్రభుత్వం కొట్టుకుపోవడం మాత్రం ఖాయం. అందుకనే వాస్తవమైన సర్వే ఆధారంగానే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పి, ఈ సందర్భంగా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి భూమా శోభా నాగి రెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఈరోజు వరదల్లో నష్టపోయినటువంటి రైతాంగాన్ని ఆదుకోవడంలో కానివ్వండి, వారికి మనోధైర్యం కల్పించడంలోకానివ్వండి, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వానికి పరిపాలన కంటే ఇతర విషయాల మీద దృష్టి పెట్టడం వల్ల ప్రభుత్వంలో వున్నటువంటి అధికారులకు ఒక దశ, దిశ నిర్దేశించేటటువంటి పరిస్థితుల్లో ఈరోజున రాష్ట్ర ప్రభుత్వం లేదనే విషయాన్ని కూడా నేను సభాముఖంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వానికి రైతాంగం పట్ల ఎంత చిత్త శుద్ధి వున్నదో ఈరోజు ఇక్కడ జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో ఎంత మంది మంత్రులున్నారో, ఎంత సిన్సియర్‌గా దీన్ని ఫాలో అవుతున్నారో కూడా మనకు చూస్తునే అర్థమౌతోంది అధ్యక్షా.

అసెంబ్లీలో రైతుల గురించిన విషయాలు చర్చకు రావాలంటే కూడా ఐదు రోజుల పోరాటాల మధ్య, దర్నాల మధ్య, వాకౌట్‌ల మధ్యన, ఎట్టకేలకు డిస్కషన్‌కు రావడానికి కూడా ఇన్ని పోరాటాలు చేయాల్సినటువంటి పరిస్థితి రావడం చాలా బాధాకరం. ఈరోజు వేల రూపాయల పెట్టుబడిని భూమిపై పెట్టి, పంట చేతికి వచ్చే సమయంలో, నోటి దగ్గరకు వచ్చిన కూడును గద్దలు తన్నుకుపోయినట్టుగా తుఫాన్ రూపంలో రైతులు వేల రూపాయల ఖర్చు పెట్టినప్పటికి ఇంటికి పంట వస్తుందనే ఆశ నిరాశ అయినటువంటి ఈ పరిస్థితుల్లో, అటువంటి రైతులందరూ కూడా ఇక్కడ జరుగుతున్న సమావేశాల వైపున చూస్తున్నారు. ప్రభుత్వం వైపు ఆశగా రైతాంగం ఆదుకుంటుందేమోనని ఎదురుచూస్తోంది. ఆ రైతాంగం ఆశ నిరాశ కాకుండా, అటు ప్రభుత్వం కానివ్వండి, ఇటు ప్రతిపక్షాలు కానివ్వండి అందరం కూడా రాజకీయాలకు అతీతంగా

రైతాంగాన్ని ఆదుకోవాల్సినటువంటి బాధ్యత ప్రజాప్రతినిధులుగా మన అందరిపైన కూడా వుందని చెప్పి నేను మీద్వారా అందరికి తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈరోజు ప్రభుత్వం మూడు విషయాలపై దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరముంది. ఒకటి మొన్న రాష్ట్రంలో సంభవించిన లైలా తుఫాన్ కానివ్వండి, జల్ తుఫాన్ కానివ్వండి లేదా ఈ మధ్యే వచ్చిన సైక్లోన్ కానివ్వండి వీటన్నింటి వల్ల ఖరీఫ్‌లో నష్టపోయినటువంటి రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకోవాలనేటటువంటి విషయం ఒకవైపైతే, పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర లేక రైతులు స్వచ్ఛందంగా వస్తున్నారు తప్ప ఈరోజున ఏ రాజకీయ పార్టీ నాయకులు తీసుకువస్తేనే రోడ్లెక్కడం లేదు అధ్యక్షా. రైతు సంఘాలు, రైతు నాయకులే స్వచ్ఛందంగా రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారొకోలు చేస్తున్నారు. అటువంటి రైతాంగంపై నాన్‌బైలబుల్ కేసులు పెట్టి జైళ్లల్లో పెడుతున్నారు. ఇది చాలా శోచనీయమైనటువంటి విషయం.

అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని నంద్యాల పట్టణానికి దగ్గర్లో వున్న ఐయలూరు మెట్ట దగ్గర రైతు సంఘం నాయకులందరు కూడా పంటకు గిట్టుబాటు ధర లేక, పంట నష్ట పరిహారం కొరకు రోడ్లెక్కితే వాళ్లందరిని జైళ్లో పెట్టి వారిపై నాన్‌బైలబుల్ కేసులు పెట్టినటువంటి ఘనత కూడా ఈ ప్రభుత్వానికి దక్కింది. ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని మీద్వారా కోరేదేమిటంటే, మీరేదైతే కేసులు పెట్టారో, వెంటనే ఆ కేసులనన్నింటిని కూడా విత్‌డ్రా చేయాలని రైతాంగం తరఫున కోరుతున్నాను.

అదేవిధంగా ఇంకో విషయమేమిటంటే, ఒకవైపు పంట నష్టంతో మరో వైపున పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతాంగం ఇబ్బందులు పడుతుంటే, రైతు మరల రబీ పంట వేసేందుకు ఏ విధంగా సమాయత్తమౌతున్నాడో కూడా అర్థం కావడం లేదు. ఈరోజున రైతులు విత్తనాలు కూడా కొనలేనటువంటి దుస్థితిలో ఉన్నారు. ఆ విధంగా వుండి నష్టపోయినటువంటి రైతాంగానికి రబీకి కావల్సినటువంటి సహకారాన్ని అందించాల్సిన అవసరం కూడా ప్రభుత్వానికి వుందనే విషయాన్ని నేను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈరోజున రాష్ట్రంలో రాష్ట్ర వ్యాప్తంగా అటు తెలంగాణ కానివ్వండి, రాయలసీమ కానివ్వండి, ఆంధ్ర ప్రాంతం రైతాంగం కానివ్వండి అన్ని ప్రాంతాల్లో రైతాంగం నష్టపోయారు. వేసిన పంటలు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ముఫై శాతం పంట నష్టపోయారు, వేల కోట్ల రూపాయల నష్టం ఈరోజున రైతాంగానికి వాటిల్లింది. ఇన్ని వేల కోట్ల రూపాయల నష్టం ఈ రాష్ట్ర రైతాంగానికి వస్తే, ఈరోజున రాష్ట్ర ప్రభుత్వం కానివ్వండి, కేంద్ర ప్రభుత్వం కానివ్వండి, మీరు ఎన్ని కోట్ల రూపాయల నిధులను రైతాంగానికి మంజూరు చేశారని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మొన్నొచ్చినటువంటి లైలా తుఫాన్ వల్ల సంభవించిన నష్టాన్ని లెక్కించేందుకు కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చి అన్ని ప్రాంతాలను చూసి వెళ్లింది. దాదాపుగా ఐదు వేల కోట్ల రూపాయల మేరకు రాష్ట్ర రైతాంగానికి నష్టం ఆ కారణంగా వాటిల్లితే ఇప్పటిదాక ఒక రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం రాష్ట్రానికి రాలేదంటే, కేంద్రానికి రాష్ట్రం పట్ల ఎంత చిత్తశుద్ధి వుందో మనమంతా అర్థం చేసుకోవాల్సినటువంటి అవసరముంది. అదేవిధంగా ఇప్పటికి దాదాపు ఈ ఆరు సంవత్సరాల కాలంలో ముఫై వేల కోట్ల రూపాయల మేరకు అంచనాలను వేసి కేంద్రానికి పంపిస్తుంటే, వందల కోట్ల రూపాయలను కూడా మనం కేంద్రం నుంచి తెప్పించుకోలేక పోతున్నామంటే ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క చేతగాని తనమనుకోవాలా, లేకపోతే ఈ రాష్ట్ర ఎంపీలు కేంద్ర ప్రభుత్వం మీద తగిన వత్తిడి తీసుకురావడంలో వైఫల్యం చెందుతున్నారనే విషయాన్ని ఒకసారి ఆలోచన చేసుకోవాల్సినటువంటి అవసరముంది. ఎంతసేపటికి కూడా శ్రీమతి సోనియాగాంధీ గారికి మంచిగా వుండాలనేటటువంటి ఆలోచనే గానీ, ఈ రాష్ట్ర రైతాంగానికి మేలు చేయాలనేటటువంటి చిత్తశుద్ధి ఇక్కడ వున్నటువంటి నాయకుల్లో కనిపించడం లేదనే విషయాన్ని కూడా నేను మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

దానితోపాటు ఈరోజున నష్టపోయినటువంటి రైతాంగంలో ముఖ్యంగా కౌలుదారులు. దాదాపుగా ఇప్పుడు పంట వేసినటువంటి పంటలో అరవై శాతం కౌలుదారులున్నారు. అటువంటి కౌలుదారులు ప్రతిసారి కూడా ప్రకృతి వైపరీత్యాల వల్ల విపరీతమైనటువంటి నష్టానికి గురౌతున్నారు. ప్రభుత్వం కౌలు దారులకు గుర్తింపు కార్డులిస్తామని మొన్న ప్రకటించింది. అంతకు ముందు శ్రీ రోశయ్య గారు కూడా కౌలుదారులకు గుర్తింపు కార్డులిస్తామని చెప్పారు. అంతకు ముందు కూడా అదే మాటను శ్రీ కోనేరు రంగారావు గారు కూడా చెప్పారు. కానీ, వాటిని ఏ విధంగా ఇస్తారు, ఏ విధమైన పద్ధతి ద్వారా ఇస్తామనే విషయాన్ని మాత్రం, స్పష్టతను మాత్రం ప్రభుత్వం ఇప్పటిదాక రైతాంగానికి తెలియజేయలేదు. ఇందాక డా.జయప్రకాష్‌నారాయణ్‌గారు చెప్పినట్టుగా ఇప్పుడున్నటువంటి చట్టం ప్రకారం కౌలుదారులకు గుర్తింపు కార్డులివ్వడానికి పోయినప్పుడు తప్పకుండా రైతులు ప్రభుత్వానికి ఎదురుతిరిగేటటువంటి పరిస్థితి రాష్ట్రంలో వుంది. రైతుల్లో అభద్రతా భావం వుంది కాబట్టి మీరు చట్ట సవరణ చేసి, ఏదైతే నిన్న మహిళా సంఘాలకు గుర్తింపు కార్డులిచ్చేందుకు చట్ట సవరణ చేశారో, దాని ప్రకారంగా కౌలుదారులకు గుర్తింపుకార్డులైనా ఇవ్వండి, లేకపోయినట్లైతే గ్రామ సభల ద్వారా నైనా రైతులను ఐడెంటిఫై చేసి గుర్తింపు కార్డులను వారికిచ్చి వెంటనే కౌలుదారులను ఆదుకోవాల్సినటువంటి పరిస్థితి కూడా వుందని నేను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదేకాకుండా ఈరోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు డెబ్బయ్ వేల ఇళ్లు కూడా ప్రకృతి వైపరీత్యాల వల్ల నేలమట్టమైనాయి. వెంటనే ఆ బాధితులను కూడా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని నేను మీద్వారా కోరుతున్నాను.

మ.1.40

గత సంవత్సరం పంట నష్టం వచ్చినప్పుడు ఎకరానికి రూ.1800ల చొప్పున ఇచ్చారు. కానీ ఇప్పుడు ఎకరానికి పది వేల రూపాయలైనా ఇవ్వక పోతే వారు అన్యాయమౌతారు. ఎందుకంటే వారు ఏదో పంట వేసి నష్టపోలేదు. పంటకు పెట్టాల్సిన పెట్టుబడి అంతా పెట్టి నష్టపోయారు. కాబట్టి, ఖచ్చితంగా ఎకరానికి పది వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. రంగుమారిన ధాన్యాన్ని ఎఫ్.సి.ఐ.చే కొనుగోలు చేయించాలని కోరుతున్నాను. మద్దతు ధరకు కూడా రెండు వందల రూపాయలు బోనస్ పెంచాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ఆదాయంలో ఆరు వేల కోట్లు రైతాంగం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్నప్పుడు, వారు ఇచ్చిన దాంట్లోనే రెండు వందల రూపాయల బోనస్ ఇస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేమీ లేదని, తప్పకుండా బోనస్ ఇచ్చే విధంగా ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను.

2008వ సంవత్సరంలో ఎగుమతులను ప్రభుత్వం ఆపేయడం వల్ల రైతాంగం తీవ్రమైన నష్టానికి గురైంది. ప్రక్క జిల్లాల్లో కూడా ధాన్యాన్ని అమ్ముకోలేని పరిస్థితి కల్పించడం వల్ల రైతాంగం నష్ట పోయింది. నేడు ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు బియ్యం పంపించుకోవచ్చని జి.ఓ. జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి ఇతర దేశాలకు కూడా బియ్యం ఎగుమతి చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పంటల బీమా పథకం ద్వారా రూ.800 కోట్లు వచ్చిందని గత శాసనసభలో చెప్పారు. కానీ, ఎవరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉంటే, వారి జిల్లాకే దాన్ని తీసుకు వెళుతున్నారు. ఏదో ఒకటి, రెండు జిల్లాకు మాత్రమే ఇది ఉపయోగపడేట్లు కాకుండా, రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఈ పంటల బీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్నాను. జిల్లాలో ప్రయారిటీని బట్టి ఈ పథకం ఉండాలి. రాయలసీమ అంటే అంతా వేరుశనగ పంట తీసుకొన్నారు. మా కర్నూలు జిల్లాలో కె.సి. కెనాల్ క్రింద వేరుశనగ పంట చాలా తక్కువ వేశారు. చాలా వరకు వరిని వేశారు. ఈ రోజు రైతులకు ప్రయారిటీ ఇవ్వాలి. పంటల బీమా పథకంలో ఏ

పంటకు బీమా కావాలి, అనేది రైతుకి స్వాతంత్ర్యం ఇవ్వాలని కోరుతున్నాను. మనం ఇక్కడ కూర్చొని, రాయలసీమంతా వేరుశెనగ వేస్తారు, కాబట్టి, రాయలసీమ కంతా వేరుశనగే అంటే అది సబబు కాదు. ఈ పథకం క్రింద మా జిల్లాలో ఏ ఒక్క రైతూ కవర్ కాలేదని తెలియజేస్తున్నాను. జిల్లాలు, ప్రాంతాలు ప్రాతిపదికగా రైతులకు స్వతంత్రత కల్పించాలని కోరుతున్నాను.

రబీ పంటవేసి నష్టపోయిన రైతాంగానికి పూర్తి సబ్సిడీతో విత్తనాలను ఇచ్చి, లోన్స్ రీ షెడ్యూల్ చేసి, కొత్త లోన్స్ ఇచ్చే విధంగా ప్రభుత్వం బ్యాంకులను వెంటనే ప్రోత్సహించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి ముగించండమ్మా.

శ్రీమతి బి. శోభ నాగిరెడ్డి : నేను తక్కువ సమయాన్నే తీసుకొన్నాను. ఉదార స్వభావంతో రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. రైతు ప్రభుత్వం అని గొప్ప చెప్పుకోవడం కాదు, అది చేతల ద్వారా చూపించమని చెప్పి ఈ విపత్తుని జాతీయ విపత్తుగా ప్రకటించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సోమారపు సత్యనారాయణ(రామగుండం) : అధ్యక్షా, అధిక వర్షాలతో చాలా మంది రైతులకు నష్టం జరిగింది. ఈ విపత్తు సంభవించిన వెంటనే ఎమ్.పి.లు యూ.పి.ఏ. ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గార్ని కలవడం జరిగింది. ఆమె వెంటనే తగిన సహాయం చేయాలని ఆదేశించడం జరిగింది. అలాగే ప్రధాన మంత్రి గారు కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పాడం జరిగింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వారి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ ప్రభుత్వం మొదటి రోజే ఈ విషయమై చర్చకు నిర్ణయించినా, మూడు రోజుల పాటు చర్చ జరుగ కుండా సమయం వృధా కావడం జరిగింది. రైతుల విషయంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. గిట్టుబాటు ధరను ఇస్తున్నాము. సన్న బియ్యానికి ఎక్కువ ఖర్చు ఔతున్నందున, ఎక్కువ గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరుతున్నాను. ఐ.కె.పి. నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నా 20% రావడం లేదు. దళారుల చేతుల్లోకి వెళుతోంది. వారికి బ్యాంకు లింకేజీ డాక్యుమెంట్ చేయాలన్నది కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంది. కౌలు రైతులకు న్యాయం చేయాలని మనం బ్యాంకుల ద్వారా వెళుతుంటే, వారు అడ్డు పడుతున్నారు. పంట నష్టం వారికి వచ్చే విధంగా, బ్యాంకుల నుండి అప్పులను ఎట్లా ఇప్పించాలా అన్నది కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంది. అయితే పూర్తిగా ఎప్పటికప్పుడు కాంపెన్సేషన్ ఇచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు వెంటనే డబ్బు పంపిణీ చేసిన దాఖలాలు లేవు. అది సాధ్యం కూడా కాదు. వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం తప్పకుండా స్టడీ చేయాల్సిన అవసరం ఉంది. అది త్వరలోనే వస్తుంది. దాని ప్రకారం ప్రభుత్వం నడవాలి.

ఈ ప్రభుత్వానికి రైతుల అప్పులను పూర్తిగా మాఫీ చేసిన చరిత్ర ఉంది. 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా దేశంలో ఎటువంటి అభివృద్ధి జరగ లేదని, ప్రజలు దారిద్ర్య రేఖకు క్రింద ఉన్నారని అంటుంటారు. కానీ మీరు పరిశీలిస్తే దేశంలో చాలా మార్పు వచ్చింది. లక్ష రూపాయల కంటే తక్కువ ఆదాయం ఉన్న వారిని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారని, అది మనకు సూచనను ఇస్తోంది. మొన్ననే అమెరికా ప్రెసిడెంట్ భారతదేశానికి వచ్చారు. భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా వారు అభివర్ణించారు. అలాగే చైనా నుండి నాలుగు వందల మంది పారిశ్రామిక వేత్తలు మన దేశానికి వస్తున్నారు. అంటే ఈ దేశంలో

అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అనడానికి ఇండికేటర్స్ ఇటువంటివే అని తెలియజేస్తున్నాను. ప్రతిపక్షాల వారు మాట్లాడుతున్న విధానాన్ని చూస్తుంటే పూర్తిగా ధైర్యం కోల్పోయే విధంగా ఉంది. 2020వ సంవత్సరం నాటికి భారతదేశం ఒక అగ్రగామి దేశంగా తయారవ్వాలని మనం అనుకొంటున్నాం. అగ్రగామి దేశం కావాలంటే మన విచారణా శైలిలో మార్పు రావాలి. ప్రభుత్వోద్యోగుల వ్యవహార శైలిలో మార్పు రావాలి, అలాగే రాజకీయ నాయకుల శైలిలో మార్పు రావాలి. ఎప్పటికప్పుడు ప్రజలు ప్రభుత్వాలను మంచి పనులు చేస్తారనే ఎన్నుకొంటారు. ఈ రోజు ఇండిపెండెంట్ సభ్యునిగా నన్ను ఎన్నుకోడం వల్ల ఇక్కడకు వచ్చాను. ప్రజలకు ఏదో చేద్దామని వస్తే, ఇక్కడ గొడవలు తప్ప మరేం జరగడం లేదు. సభని సక్రమంగా నడపడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. అదే విధంగా ప్రతిపక్షాలు మంచి సూచనలను చేయాలి. సభ నడవకుండా ఉండడానికే మనం చేస్తే అది సరైన పద్ధతి కాదు. ఇ.జి.ఎస్. స్కీమ్ చాలా బాగుంది. సంవత్సరాలుగా బీడు ఉన్న భూములు ఉన్నాయి. నేను ఇవన్ని ప్రభుత్వ భూములని అనుకొన్నాను. ఇ.జి.ఎస్. స్కీమ్ ద్వారా చేయడం వల్ల వారికి సంవత్సరానికి డబ్బు మిగులుతుంది, సొంతంగా వ్యవసాయం చేసుకొనే స్థితికి వారు ఎదిగారని నేను స్పష్టంగా చెపుతున్నాను. ఈ రోజు గోదాములు కట్టనివ్వడం లేదని అంటున్నారు. గోదాములు కట్టనివ్వడానికని ి ఎవరూ అనడం లేదు, కానీ ప్రభుత్వం నుండి ఏడు సంవత్సరాల పాటు రెంటు తీసుకొంటున్నారన్న అస్యూరెన్స్ ఇవ్వడానికి వారు క్యాలుక్లేట్ చేయాల్సిన అవసరం ఉంది. గతంలో గ్రామాల నుండి పట్టణాలకు వచ్చే వారు, కానీ నేడు అది రివర్స్ అయింది. మహిళలు పనిచేయడానికి పట్టణాల నుండి గ్రామాలకు వెళుతున్నారు. ఈ రకంగా గ్రామాల్లో వ్యవస్థ పెరిగింది. సగటు ఆదాయం పెరిగింది. సైంటిఫిక్‌గా అగ్రికల్చర్ డెవలప్‌చేయడానికి ప్రభుత్వం పూర్తిగా ప్రయత్నం చేస్తోంది. ఈ దేశాన్ని మనం ముందుకు తీసుకువెళ్లాలంటే, రాజకీయ నాయకులు అందరూ కలిసి పనిచేయాలి. ఈరోజు, ఈ సభ చేయు మంచి సూచనలను పరిగణలోకి తీసుకొని మంచి నిర్ణయాలు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

గిట్టుబాటు ధరలను నిర్ణయం చేసేప్పుడు, ఎక్స్‌పోర్టు పాలసీ నిర్ణయం చేసేప్పుడు మనం చూస్తున్నాం. ధాన్యాన్ని ఎగుమతి చేస్తామని ప్రభుత్వం అన్నప్పుడు ధరలు పెరుగుతాయని చాలా వ్యతిరేకత వచ్చింది. కానీ, ఎక్స్‌పోర్టు పర్మిషన్ కొంత వరకు ఇచ్చి టెస్ట్ చేద్దామన్నప్పుడు కొంత వరకే చేసి ఎందుకు ఆపారని క్రిటిసిజం వచ్చింది. ఇది స్టడీ చేసి బ్యాలెన్స్ చేయాలని కోరుతున్నాను.

మ.1-50

ఈరకంగా ప్రభుత్వం చాలా ముందుకు వెళుతోంది. ఈ ప్రభుత్వాన్ని రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్నారు. పది సంవత్సరాల క్రితం రైతు స్థితి ఏమిటి, ప్రస్తుత స్థితి ఎలా ఉందని మనం ఎవరమైనా గ్రామాలకు వెళితే తెలుస్తుంది. ఇపుడు రైతుల పరిస్థితి బాగా మెరుగుపడింది. అయినా ఇంకా మెరుగుపడాల్సిన అవసరముందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొండ్రు మురళీమోహన్(రాజాం): అధ్యక్షా, భారీ వర్షాలు, వరదల మూలంగా మన రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే చర్చలో పాల్గొనడానికి నాకు అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. దెబ్బతిన్న రైతుల సహాయంకోసం భవిష్యత్తు పట్ల వారు భయభ్రాంతులై రేపటి గురించి తీవ్రమైన అభద్రతా భావంతో రైతాంగం ఉన్నారు. ఈ దశలో సభలో జరుగుతున్న చర్చల్లో వారి సమస్యల పట్ల పరిష్కారం విషయంలో మంచి చర్చ జరగాలని, ప్రతిపక్షాలనుంచి మంచి సూచనలు కూడా ఆహ్వానిస్తున్నాం. ఈ చర్చలద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఒక మంచి పరిష్కారం దొరుకుతుందని రైతాంగం ఎంతో ఆతృతతో

ఎదురుచూస్తున్నారు. కుదేలైన రైతులకు వీలైనంత ఎక్కువ ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం కృషిచేస్తున్నది. ముఖ్యమంత్రిగారు ప్రత్యక్షంగా క్షేత్ర పరిశీలనకు వెళ్లివచ్చారు. అక్కడ నీటమునిగిన పంటపొలాలను గమనించి రైతులతో మాట్లాడి వారి బాధలు తెలుసుకొని వారిని అన్ని విధాలా ఆదుకుంటామని అక్కడే ప్రకటించి రావడం జరిగింది. ఇది గమనించి రాష్ట్రంలోని రైతులందరూ ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 5 పెద్ద పెద్ద విపత్తులు రావడం, అధిక వర్షాలు, తుపానులు, వరదలతో రాష్ట్ర రైతులు ఇబ్బందులు పడడంవలన వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవడం జరిగింది. మొదట జల్ తుపాను 14 జిల్లాల్లో ప్రభావం చూపితే దానికోసం ప్రభుత్వం 500 కోట్లు ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో భారీ వర్షాలు రావడం జరిగింది. వర్షాలు, వరదలలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి 2300 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రిగారు విడుదల చేయడం జరిగింది. ముందు విడుదల చేసిన 500 కోట్ల రూపాయలు అందులో భాగంగానే ఖర్చుచేయడం జరిగింది. ఈ తుపాన్ల కారణంగా కోస్తాలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాల్లోని చాలా మంది రైతులు తాము పండించిన పంటను ఇంటికి తీసుకువెళ్లే దశలో ప్రకృతి సహకరించనందున శాపంగా మారిపోయి వరిపంట 25 లక్షల ఎకరాల్లో దెబ్బతింది. అందులో ముఖ్యంగా 18 లక్షల ఎకరాల్లో పంట మొత్తం వర్షంలో పూర్తిగా ఉండడంవలన రైతులు పడిన బాధ వర్ణనాతీతం. వెంటనే ముఖ్యమంత్రిగారు రంగంలోకి దిగి పంట నష్టాలకు సంబంధించిన అంచనాలకోసం ఆదేశించడం జరిగింది. ఆ గణాంకాలు అందిన వెంటనే నష్టపరిహారానికి సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ తదితర గణాంకాలు ఖరారవుతాయి. తద్వారా రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుంది. అదే విధంగా ఈ విషయమై జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యుల నుంచి రైతు సమస్యల పరిష్కారంకోసం సరైన సూచనలు ఉంటాయని ఆశించాను. కానీ ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ స్టాండ్ నిరాశపరిచింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

వర్షం, వరద బీభత్సం గురించి మాట్లాడుకుంటే, చంద్రబాబు నాయుడుగారు మలేసియాలో వ్యవసాయం గురించి మాట్లాడారు. అక్కడ పామాయిల్ సాగు అడవుల్లో చేస్తారని చెబుతున్నారు. ఇక్కడ చేస్తున్న సాగువల్ల రైతులకు నష్టం జరుగుతుందని చర్చకు రావడం గమనించాం. పంటనష్టం గురించి చర్చించేటపుడు మలేసియాలో సాగు గురించి ప్రస్తావించడం అవసరమా? ఎగుమతి, దిగుమతి పాలసీల గురించి, అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధర గురించి, ముడి చమురు గురించి మాట్లాడడం, ముడి చమురు ధరల ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ పంట నష్టానికి దారితీసిందని మాట్లాడడం సమస్యను పక్కదోవ పట్టించడం, ప్రజలను అయోమయంలోకి నెట్టడం, రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ప్రయత్నం తప్ప మరేమి కాదని ఖచ్చితంగా చెప్పగలను. చంద్రబాబునాయుడుగారు నిన్న రైతుల గురించి మాట్లాడినపుడు వారిలో పరివర్తన వచ్చిందని, మంచి మార్పు వచ్చిందని అనుకున్నాను. కానీ చివరకు వారు మాట్లాడిన మాటలవల్ల వారు గతంలో వ్యవసాయమే దండగ అన్న మాటలు గుర్తుకొచ్చి వారికి వ్యవసాయం మీద, వ్యవసాయదారులమీద ఏ అభిప్రాయముందో అదే అభిప్రాయం ఇంకా మారలేదని కనిపించింది. వారు ముఖ్యమంత్రిగా ఉన్న తొమ్మిదేళ్ల కాలంలో వ్యవసాయం దండగ అనేవారు కానీ ఈ రాష్ట్రంలో 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు వ్యవసాయం పండగ అనే విధంగా చర్యలు తీసుకొన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి తన మొట్టమొదటి సంతకాన్ని రైతులకు సంబంధించి అంశంపై చేయడం జరిగింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

ఆనాడు రైతుల విద్యుత్ బకాయిలు 1250 కోట్ల రూపాయలున్న పరిస్థితుల్లో వాటిని మాఫీ చేయడం జరిగింది. ఇది దేశంలో ఏ రాష్ట్రంలో కూడా తీసుకోని చర్య ఆనాడు తీసుకొని రైతుల మన్ననలను పొందారు. ఆనాడు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తే ఉచిత విద్యుత్ ఇస్తే రాష్ట్రం అథోగతి పాలవుతుందని చంద్రబాబునాయుడుగారు చెప్పినా రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2004 నుంచి 2009 వరకు రైతులకు ఏడు గంటలపాటు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది. అదే విధంగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో 2009 నుంచి 2014 వరకు ఉచితవిద్యుత్‌ను రైతులకు అందించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. గతంలో రైతులు రూపాయి, రూపాయిన్నర వడ్డీకి అప్పులు తెచ్చుకొనే పరిస్థితి ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత పావలా వడ్డీకే రైతులకు రుణాలు అందించి రైతులకు వ్యవసాయాన్ని పండగగా మార్చారు. అట్లాగే ఆదర్శ రైతుల వ్యవస్థనుపెట్టిన ఘనత కూడా మా కాంగ్రెస్ పార్టీదే అని తెలియజేస్తున్నాను. ఆదర్శ రైతుల వ్యవస్థవల్ల రైతులు ఏ పంట పండించాలి, ఎప్పుడు పండించాలి, గిట్టుబాటు ధరల గురించి కూడా రైతులకు అవగాహన కల్పిస్తారు. అట్లాగే రైతుమిత్ర గ్రూపులద్వారా రైతులలో చైతన్యం తీసుకువచ్చి వారిని అన్నివిధాలా సాంకేతిక పరిజ్ఞానం విషయంలో చైతన్యం తీసుకువస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతులకు అవసరమైన చర్యలన్నీ తీసుకొని వారిని అన్ని విధాలా ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయడం జరిగింది. అంతకు ముందు చంద్రబాబు నాయడుగారి తొమ్మిది సంవత్సరాల పరిపాలనా కాలంలో ఏ ఒక్క ప్రాజెక్ట్ అయినా నిర్మించి ఒక్క ఎకరాకు అయినా నీరందించారా అనేది గుండెలమీద చేయి వేసుకొని చెప్పాలని అడుగుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోటి ఎకరాలకు నీరివ్వాలని కృషి చేయడం చాలా సంతోషాన్ని కలిగించింది. ముఖ్యంగా వెనుకబడిన మా శ్రీకాకుళం జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా ఇప్పటికే లక్షన్నర ఎకరాలకు నీరందించడం జరిగిందని తెలియజేస్తూ ఇంకొక రెండు, మూడు సంవత్సరాల్లో కిరణ్‌కుమార్‌రెడ్డిగారి నాయకత్వంలోని ప్రభుత్వం మిగిలిన రెండు లక్షల ఎకరాలకు నీరందించడానికి చర్యలు తీసుకొంటుందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

మ. 2.00

ఒకవైపు పంటలు పోగొట్టుకుని రైతులు ఇబ్బందులు పడుతుంటే, రైతులు విలపిస్తుంటే ఇదే అవకాశంగా తీసుకుని చంద్రబాబునాయుడుగారు విలువైన సభాసమయాన్ని, కాలాన్ని తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం జరిగింది. ఇదంతా చూస్తున్న ప్రజలకు ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం పోయే పరిస్థితిని తెలుగుదేశం పార్టీవాళ్లు కల్పిస్తున్నారని సూటిగా తెలియజేస్తున్నాను. తన రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై ఆరోపణలు చేయడమే ఒక పెద్ద పనిగా పెట్టుకోవడమే గాకుండా సిసిఐ, యఫ్‌సిఐ, మార్క్‌ఫెడ్ లను వ్యాపార సంస్థలుగా తయారుచేశారని చంద్రబాబు నాయుడుగారు అన్నారు. ఆయన హయాంలో ఒకటి, రెండు కాదు, షుగర్ ఫ్యాక్టరీలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ, ఆయనకు కావలసిన దగ్గరి వారికి ఇవ్వడం జరిగింది. నిన్న ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నంలో ఎమ్మెల్యేలు ఏదో కష్టపడిపోయారు, ఈ షుగర్ ఫ్యాక్టరీలన్నింటినీ మేమే ముందుకు తీసుకెళ్లామని చెప్పిన మాట చాలా అబద్ధం, పచ్చి మోసం, ఒట్టి దగా అని మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస లోని షుగర్‌ఫ్యాక్టరీని కాపాడుకోవడం కోసం మేము కోర్టులకు వెళ్లాం, కానీ రక్షించుకోలేకపోయాం . ఈరాష్ట్రంలో ఇదొక్కటే కాదు, డెయిరీస్‌ను తీసుకుందాం . డెయిరీలను కూడా తన సొంత మనుష్యులను అడ్డం పెట్టుకుని, మ్యాక్స్ అనే చట్టాన్ని అడ్డం పెట్టుకుని, సొంత

వ్యాపార సంస్థల్లాగా, ప్రైవేటు సంస్థల్లాగా చేసుకున్న వ్యక్తి తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు గారని తెలియజేస్తున్నాను. ఇలాంటి కుతంత్రాలు చాలా చేశారు. అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు ఎంత అన్యాయంగా మాట్లాడారంటే,2004 వరకు తెలుగుదేశం పార్టీయే రాష్ట్రాన్ని పాలించింది. అనేకసార్లు కరవుకాటకాలు, వరదలు వచ్చాయి, ఏరోజైనా ఇన్‌పుట్ సబ్సిడీ పెంచాలనే ఆలోచన మీకు వచ్చిందా అని అడుగుతున్నాను. మేము అధికారంలోకి వచ్చినపుడు అది రూ.600లు మాత్రమే ఉంది . రాజశేఖర్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని రూ.750లు చేశాం, తర్వాత మళ్లీ అడిగిన వెంటనే దాన్ని రూ.900లు చేశాం . ఈరోజు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.1800లకు పెంచిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని సవినయంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఏది మాట్లాడినా ఇతర రాష్ట్రాలతో పోలుస్తుంటారు చంద్రబాబు నాయుడుగారు. ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా అర్హులైన వారందరికీ నెలకు రూ.200ల పెన్షన్ ఇచ్చే బాధ్యతను ఆ ప్రభుత్వాలు తీసుకున్నాయా? మీరు అధికారంలో ఉన్నపుడు పెన్షన్స్‌కు రూ.130కోట్లు ఖర్చు పెడితే ఈరోజు మేము గర్వంగా చెప్పగలం, రూ.2300కోట్లు ఖర్చు పెడుతున్నాం . మీరు ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఎవరైతే పచ్చచొక్కాలు తొడిగారో వారికే ఇళ్లు ఇచ్చే పరిస్థితి ఉండేది మీ హయాంలో . ఈరోజు కాంగ్రెస్ పార్టీ 70 లక్షల ఇళ్లు కట్టాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగానే 50లక్షల ఇళ్లు కట్టిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మనవి చేస్తున్నాను. చంద్రబాబునాయుడు గారు, తెలుగుదేశం వాళ్లు వ్యవసాయదారుల గురించి, రైతుల గురించి కన్నీళ్లు కారిస్తే ప్రజలు హర్షిస్తారా? వ్యవసాయమే దండగన్న మీరు ఈరోజు రైతుల కోసం కన్నీళ్లు కారుస్తున్నారంటే చాలా చాలా విచిత్రంగా ఉంది, హాస్యాస్పదంగా వుంది . ప్రజలు మిమ్మల్ని నమ్మరు, రైతులు మిమ్మల్ని నమ్మరు. మీరు ఎన్ని నాటకాలు వేసినా, ఎన్ని డ్రామాలు ఆడినా, రైతులు మాత్రం కాంగ్రెస్ పక్షాన్నే ఉంటారు. ఈ ప్రభుత్వంలోనే సాధించుకుంటారు. ఈ ప్రభుత్వం పట్ల నమ్మకంగా ఉంటారని ఇంకొకసారి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వాళ్ల మీద రైతులకు ఏనాడూ నమ్మకం లేదు. ఏమి చేసినా ఈ కాంగ్రెస్ పార్టీయే చేస్తుందని వారికి నమ్మకం . ఆనమ్మకంతోటే మమ్ములను 2009లో గెలిపించారు. ఈ ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రంలో రైతులు చాలా ఆనందంగా ఉన్నారు. దురదృష్టం, ఈ సంవత్సరం ఐదుసార్లు భారీ వర్షాలు, తుఫానుల తాకిడి వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకోవడానికి ఢిల్లీలో మా యంపీలు, మా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారు. అనుకున్న విధంగా రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. ఆవిధంగా చేకూరడానికి కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను. 2004కు ముందు విపత్తులు వచ్చినపుడు కేంద్ర సహాయం రూ.1600కోట్లు కాగా, యుపిఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు రూ. 3876కోట్లు తెచ్చుకున్న ఘనత ఈ కాంగ్రెస్ పార్టీదని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, రైతు వ్యవసాయాన్ని నమ్ముకున్నాడు. మనకు అన్నం పెడుతున్నాడు, ఆ అన్నదాతకు కష్టం కలిగితే తీర్చడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. పట్టణాలలో మనం చాలామందిమి ఉంటున్నాం, బాగా చదువుకుంటున్నాం, వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకుంటున్నాం, ఏదో ఒకటి చేసుకుని పట్టణాలలో బతుకుతున్నాం . కాని గ్రామసీమల్లో ఉండే రైతులు వ్యవసాయం తప్ప మరొకటి చేయలేరు అధ్యక్షా! అనేక రకాలుగా మనం ఇన్‌సెంటివ్స్ తీసుకుంటున్నాం . రైతుకు స్టాండర్డ్‌గా ఏదో ఒకటి కల్పించాలని మాముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. రైతు కష్టాన్ని అర్థం చేసుకుని శాశ్వత ప్రాతిపదికన రైతు కోసం ఎంతో చేయాలని, డాక్టర్ వై.యస్.రాజశేఖర్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో ఇప్పటికే కొంతవరకు

చేయడం జరిగింది. ఇప్పటికే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చాం, వ్యవసాయ రుణాలు మాఫీ చేశాం, పావలా వడ్డీకి రుణాలు, పంటల బీమా పథకం అమలు చేశాం . చంద్రబాబు నాయుడుగారు పంటల బీమా పథకం గురించి ఎప్పుడు మాట్లాడినా ప్రతి గ్రామానికి ఇన్సూరెన్స్ ఇవ్వాలని చెప్పారు. కానీ 2004 వరకు ఇది అమలు కాలేదు. 2004 తర్వాత, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని రైతులకు ఇన్సూరెన్స్ ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదేనని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిన్న చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతూ ఒక సజెషన్ ఇచ్చారు. 2జి స్పెక్ట్రం కుంభకోణంలో లక్షల కోట్ల రూపాయలు, లేకపోతే కామన్‌వెల్త్ క్రీడల్లో ఏదో దుర్వినియోగం జరిగిందని చెబుతూ, ఆ డబ్బులు రైతులకు ఇస్తే సరిపోతుందని మాట్లాడుతున్నారంటే, ఇది సీరియస్ ఇష్యూనో లేక నాన్–సీరియస్ ఇష్యూనో చెప్పండి. 2జి స్పెక్ట్రంలో, లేకపోతే కామన్‌వెల్త్ గేమ్స్‌కు సంబంధించి ఏవైనా కామెంట్స్ వస్తే, ఆ డబ్బులను రైతులకు ఇవ్వండనంటే, చంద్రబాబునాయుడుగారు రైతుల సమస్యల మీద సీరియస్‌గా మాట్లాడుతున్నట్లా? ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు, రాని డబ్బులను రైతులకు ఇవ్వండని చెప్పడం దురదృష్టకరం. యుపిఏ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీగారు, ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్‌సింగ్‌గారి ఆధ్వర్యంలో రైతులకు చాలా చేయాలని, వాళ్లు ఆపదలో వున్నారని ఈ రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత కరెంటు ఇవ్వడం జరిగింది, రాబోయే రోజుల్లో ఆహార భద్రత లాంటి విషయాలపై బిల్లులు పెట్టడం జరుగుతుంది. ఏవిధంగా చూసినా కూడా ఈ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడంలో ముందుంది. అందులో భాగంగానే మేము ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాం . రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రుణాలు రీషెడ్యూల్ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, సిసిఐ ద్వారా కొనుగోలు చేసి పత్తి రైతులకు సాయం చేయమని, మిర్చి రైతులకు సంబంధించి టైము అయిపోయినా టైము పొడిగించి వారికి వాతావరణ బీమా సదుపాయం కల్పించాలని, చేనేతవారికి సహాయం చేయాలని, ఫిషర్‌మెన్‌కు న్యాయం చేయాలని కోరుకుంటూ – ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.2.10

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః విప్‌గారి చేత మొత్తం చదివించారు. రైతుల సమస్యల గురించి, వారి బాధల గురించి ఒక్క పాయింట్ కూడా చెప్పలేదు. చంద్రబాబుగారిని విమర్శించడానికి సమయం కేటాయించారు . రైతులకు సంబంధించిన బాధలు చెప్పడం లేదంటే ఈ ప్రభుత్వం నాన్ సీరియస్ అని చెప్పడానికి నిదర్శనం . ఆయన విప్ క్యాబినెట్ ర్యాంక్‌లో ఉండే వ్యక్తి , ప్రభుత్వం నుండి రైతుకు మేలు చేసే విధంగా మాట్లాడతాడని మేము ఆశించాము. చంద్రబాబుగారిని విమర్శించడానికి చాలా ప్లాట్‌ఫార్మ్స్ ఉన్నాయి. రాజకీయ పార్టీ మీటింగ్ పెట్టి మాట్లాడవచ్చు. చంద్రబాబుగారు చాలా రెక్వెస్టింగ్‌గా చెప్పారు. ఫ్రీ కరెంట్ ఇచ్చామని అన్నారు. రాజశేఖర్ రెడ్డిగారు రైతు బాంధవుడని అన్నారు. 2004 మే 16 వ తేది ప్రమాణస్వీకారం చేసినప్పుడు తన ప్రభుత్వ హయాంలో ఇంకెవరూ ఆత్మహత్యలు చేసుకోరని అన్నారు. 6009 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అంటే ఆత్మహత్యలు తగ్గాయా? పావలా వడ్డీ ఇచ్చామని అన్నారు. రు.70 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. పావలా వడ్డీకి రు.60 కోట్లు బడ్జెట్‌లో పెట్టి, రు.30 కోట్లు విడుదల చేశారు. దాదాపు రెండు వేల కోట్ల మంది పావలా వడ్డీకి ఇచ్చారు. రీఇంబర్స్‌మెంట్ ఎక్కడిచ్చారు? 9గంటల కరెంట్‌కు 2009లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు సంతకం పెట్టారు. రైతులకు మేలు

చేయాలని జీఓలు ఇచ్చారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 2009లో కరువు వచ్చిందని చెప్పి రోశయ్యగారు 1022 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేశారు. రూ.9500 కోట్లు కేంద్రప్రభుత్వం సహాయం కోరారు. అక్టోబర్‌లో వచ్చిన వరదలకు రూ.1475కోట్లు , లైలా తుఫానుకు రూ.1250 కోట్లు జూన్ నెల నుండి అక్టోబర్‌కు విపత్తుకు రూ.4500 కోట్లు అడిగారు. ఇవన్నీ కలిపి రు.40 వేల కోట్లు అడిగితే , రు.700కోట్లు మాత్రమే కేంద్రం ఇచ్చింది. మీ ప్రభుత్వమే కేంద్రంలో ఉంది. 33మంది ఎమ్‌పిలున్నారు. మీరు వాటిని ఉపయోగించుకుని తెచ్చుకున్నది ఎంత? రైతుకు మేలు చేస్తామంటున్నారు. కాని రైతులెందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు?

MR.DEPUTY SPEAKER: Muddukrishnama Naidu Garu, this is not proper. You wanted to clarify on a point that he has made. Now, you are making a speech.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః చంద్రబాబుగారి టైమ్‌లో రెండు వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటే సోనియాగాంధీని పిలిపించారు..................

(అంతరాయం)

6900 మంది ఆత్మహత్యలు చేసుకుంటే ఏమి చేశారు? రైతులకు మేలు చేసే ప్రభుత్వమని అంటున్నారు.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః గాలి ముద్దుకృష్ణమ నాయుడుగారు 2004 నుండి 2009వరకు కాంగ్రెస్ పార్టీలో ఎమ్ఎల్ఏగా ఉన్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట వరంలాగా వచ్చిందని, వై.ఎస్.గారు రైతు బాంధవుడని , కాంగ్రెస్ పార్టీ రైతులకు మేలు చేస్తుందని అన్నారు. చంద్రబాబుగారి వల్ల రైతులు అన్యాయం అయ్యారు, నాశనం అయ్యారు, రైతులకు గిట్టుబాటు ధరలేదని మాతో ఎన్నోసార్లు చెప్పారు. ఇప్పుడు పార్టీ మారి ఇలా మాట్లాడడం న్యాయంగా ఉందా?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా...........

MR.DEPUTY SPEAKER: I have given you an opportunity to clarify. మరల డిబేట్‌లోకి వెళుతున్నారు. చంద్రబాబుగారి గురించి చేసిన వ్యాఖ్యల గురించి మాట్లాడతానని అన్నారు. Your party has exhausted the time allotted to you. I have also given a chance to clarify. ఇందాక మీకు అవకాశం ఇచ్చాను.

శ్రీ మర్రి శశిధర్ రెడ్డిః ఈ రోజు చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నిన్న శాసనసభ ఆమోదించిన అమెండ్‌మెంట్ బిల్‌కు సంబంధించి మీ ద్వారా సభకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ముద్దుకృష్ణమనాయుడుగారూ కూర్చోండి. When you requested me, I have given you an opportunity to speak. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడలేదు. డిబేట్‌లోకి వెళుతున్నారు. క్లారిఫై చేయడానికి అవకాశం ఇచ్చాను.

(అంతరాయం)

శ్రీ మర్రి శశిధర్ రెడ్డి(సనత్‌నగర్)ః మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు దీనిపైన మాట్లాడతారు. అప్పుడు క్లారిఫికేషన్ అడగవచ్చని గౌరవ ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. దయచేసి చర్చను కొనసాగిద్దాము.

MR.DEPUTY SPEAKER: Please sit down. What is this?

శ్రీ మర్రి శశిధర్ రెడ్డిః 2010 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి వైపరీత్యాల వల్ల చాలా నష్టం జరిగిందని మనవి చేస్తున్నాను. తుఫానుల వల్ల, వరదల వల్ల, లైలా నుండి జల్ వరకు వచ్చిన తుఫాన్‌ల వల్ల డిసెంబర్‌లో వచ్చిన వరదల వల్ల .............

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః షుగర్ ఫ్యాక్టరీ మూసి వేశారని చెప్పారు. దాని మీద హౌస్ కమిటీ వేశారు. హౌస్ కమిటీలో తప్పు ఏమి జరగలేదని, నష్టాల ఊబిలో ఉన్నాయని అన్నారు. మీరు వచ్చిన తరువాత వాటిని ఎందుకు తీసుకోలేదు? మీరే హౌస్ కమిటీ వేశారు. దానిలో తప్పులున్నాయని అన్నారు. మేఘమధనంలో డబ్బులు తిన్నారు. మొత్తం రైతులను ముంచివేశారు. రాజకీయ సునామీలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదవుల కోసం సోనియాగాంధీ చుట్టూ తిరుగుతున్నారు.

శ్రీ మర్రి శశిధర్ రెడ్డిః ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొన్న యుపిఎ ప్రభుత్వం, 2005లో అధికారంలోకి వచ్చిన తరువాత యుపిఎ అధ్యక్షురాలు సోనియాగాంధీగారు దీర్ఘకాలిక మెజర్స్ తీసుకోవాలని ఎన్‌డిఎ అనే వ్యవస్థను ఏర్పాటు చేశారు. మనకు వర్షాలు వరదలు వచ్చినప్పుడు, విపత్తులు వచ్చినప్పుడు తీసుకునే చర్యలు, ముందుగానే కావలసిన చర్యలు సంసిద్ధం చేసుకోవడానికి దీనిపై దృష్టి సారించాలని ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. 2005వ సంవత్సరంలో ఇక్కడ శాలరీస్ పెన్షన్ యాక్ట్‌ను అమెండ్ చేయడం వల్ల నేను ఎన్‌డిఎలో సభ్యునిగా ఎన్నికై, పదవీబాధ్యతను స్వీకరించి ఐదు సంవత్సరాల కాలం అయింది. తరువాత యాక్ట్‌ను అమెండ్ చేస్తూ వైస్‌ఛైర్మన్‌గా రేపు ప్రమాణస్వీకారం చేసి, పదవీబాధ్యతలు చేపట్టడానికి అవకాశం కల్పించినందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: We are all proud and we congratulate you for being the Vice Chairman of the National Disaster Management Authority.

మ.2.20

శ్రీ మర్రి శశిధర్ రెడ్డి : అధ్యక్షా, జయప్రకాశ్ నారాయణ్ గారు, ఉషారాణి గారు మాట్లాడినప్పుడు, 1990 లో కోస్తా తీర ప్రాంతాలకు సంబంధించినటువంటి తుఫాను గురించి ప్రస్తావించారు. ఆరోజు నాన్న గారు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో సైక్లోన్ ఎమర్జెన్సీ రీ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టును 380 డాలర్లతో చేపట్టారు. సర్ ఆర్థర్ కాటన్ కృష్ణా, గోదావరి ఇరిగేషన్ సిస్టమ్‌ను డెవలప్ చేసారు. కోస్తా తీర ప్రాంతాలలో ఉన్నటువంటి రైతులు చాలా నష్టానికి గురైన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ రోజు సమగ్రమైన ప్రణాళికను తయారు చేసి ఆ కార్యక్రమాన్ని అమలుచేయడం జరిగింది. తద్వారా రైతులకు ఎంత భారీ వర్షం వచ్చినా

కూడా దాని నుండి తట్టుకోగలిగిన డ్రైనేజ్ వ్యవస్థ బాగు పడిన తరువాత, అయిదు నుండి ఏడు బస్తాల ఉత్పత్తి పెరిగిందనే విషయం గమనించాలి. ఈ ఇరవై సంవత్సరాలను ఒకసారి తిరిగి చూసుకోవాలి. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగవలసిన అవసరం ఉంది. నిర్మించిన ప్రాజెక్టులకు గాను తీసుకున్న పనులకు కావలసిన మెయింటెనెన్స్ సరిగ్గా చేస్తున్నామా లేదా అని ఇలాంటి పరిస్థితుల్లో సరిగ్గా ఆలోచించాలి. రెండు, మూడు సంవత్సరాల క్రితం కృష్ణా జిల్లాలో విస్తృతంగా పర్యటించిన సమయంలో అక్కడ ఉన్నటువంటి డ్రెయిన్స్, కెనాల్స్‌కి సంబంధించి మెయింటెనెన్స్ లేదని గమనించాము. జిల్లాకు ఒకటి, రెండు కోట్ల రూపాయలు ఖర్చుపెడితే మెయింటెనెన్స్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. నేను మీ ద్వారా ఇక్కడున్న ప్రజాప్రతినిధులను కోరుతున్నాను. దానిపైన ప్రత్యేక దృష్టి సారించండి. మెయింటెనెన్స్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు జరిగినటువంటి ఈ విపత్తు చూస్తే, ఒకటి తరువాత ఒకటి. అటు లైలా ఇటు జల్ తుఫాను, మధ్యలో వచ్చిన వరదలు, ఈ డిసెంబర్ మాసంలో కురిసిన వర్షాలు ఇవన్నీ హృదయవిదారకం. వాటి వల్ల రైతు నష్టపోయిన మాట వాస్తవం. దానికి ఏ రకమైన సహాయ కార్యక్రమాలు తీసుకోవాలని అనే విషయం పై గౌరవ ముఖ్యమంత్రి గారైన కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఒక మాటను మనవి చేసారు. వారు కేంద్రంతో మాట్లాడినప్పుడు కేంద్రం బాగా స్పందించిందని చెప్పడం జరిగింది. రేపు ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర నాయకులందరినీ కలిసినప్పుడు దీని పై మాట్లాడతారు. పంట బీమా పథకం గురించి ఆలోచించాలి. దీనిని విస్తృతంగా పెంచవలసిన అవసరం ఉంది. మేము ఎన్.డి.ఏ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నాము. అదే విధంగా మనకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ని తయారుచేసుకోవాలి. ఒక మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటే సరిపోదు. వీటిని మనం ఎంత కింది స్థాయి నుండి తీసుకోగలిగితే అంత బాగుంటుంది. దీని పైన కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, దీర్ఘకాలిక సంసిద్ధతకు సంబంధించిన మిటిగేషన్ ప్రాజెక్టు గురించి మన రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాలు ఆలోచిస్తున్నాయి. ఒక వైపు రెస్క్యూ అండ్ రిలీఫ్ విషయంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ నెం. 1 గా ఉన్నాము. దేశంలో ఉన్నటువంటి రాష్ట్రాల నాయకులతో మాట్లాడినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన స్థానాన్ని ఇస్తారు. గత సంవత్సరం మనం చూస్తే, కృష్ణా నదికి సంబంధించిన వరదలు, దానిని ఎదుర్కోడానికి తీసుకున్న చర్యల వల్ల, వందలోపుగా మనం ప్రాణ నష్టాలను రిస్ట్రిక్ట్ చేసుకోగలిగాము. అయిదు లక్షల యాభై వేల మందిని మనం సురక్షిత ప్రాంతాలకు తరలించగలిగినందుకు మన రాష్ట్రాన్ని అభినందిస్తున్నాను.

అధ్యక్షా, 1990 సంవత్సరంలో మనకు తుఫాను వచ్చినప్పుడు ఆరు లక్షల యాభై ఒక్క వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. ప్రపంచంలోనే రికార్డ్ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ యంత్రాంగం చేసిన తీరుకు ఇది దర్పణం అని తెలుపుతున్నాను. దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి. నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్ట్ ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు 650 కోట్ల రూపాయలతో కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. 2003 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ఆలోచన చేసినప్పటికీ రాష్ట్రాల నుండి వచ్చిన రెస్పాన్స్ ఏ విధంగా ఉందంటే, మిటిగేషన్ గురించి ఆలోచన చేసినప్పుడు సరైన విధంగా రాష్ట్రాలు ముందుకు రాలేదు. ఈ ప్రాజెక్టు చేపట్టడం వల్ల మన రాష్ట్రప్రభుత్వం సరైన సమయంలో అన్ని వివరాలతో నివేదిక ఇవ్వడం వల్ల ఊహించినట్లుగా 172 కోట్ల రూపాయలు కాకుండా, మన రాష్ట్రానికి 650 కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కేంద్రప్రభుత్వం వచ్చే వారంలో దీనికి ఫైనల్‌గా అప్రూవల్ తెలుపుతుంది.

సెంట్రల్ క్యాబినెట్‌లో అప్రూవల్ అవుతుంది. వచ్చే నెల వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ ఢిల్లీకి వచ్చినప్పుడు, వారు, కేంద్రహోం మినిస్టర్ గారైన చిదంబరం గారి సమక్షంలో ఈ అగ్రిమెంట్ జరుగుతుంది. దాని తరువాత నేషనల్ లాంచ్ ఆంధ్రప్రదేశ్ నుండి మొదలుపెడతామని నేను మనవి చేస్తున్నాను. నేను తీర ప్రాంతాలను పర్యటించినప్పుడు చిన్న గ్రామాలు 400 ఉన్నాయని గమనించడం జరిగింది. వాటికి 229 కోట్ల రూపాయలతో రోడ్లు వేయాలని నేను పట్టుబట్టి రాష్ట్రప్రభుత్వానికి సూచించడం జరిగింది. మనకు నష్టం వాటిల్లినప్పుడు కోస్తా తీర ప్రాంతంలో, కృష్ణా జిల్లాను ఉదాహరణకు తీసుకుంటే కారు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా ఉండే రోడ్లు ఉన్నాయి. ఒక వైపు పంటలు బాగా పండే ప్రాంతాలు కొన్ని కృష్ణ జిల్లాలో ఉంటే కొన్ని ప్రాంతాలలో సరైన రోడ్లు కూడా లేవు. వైపరీత్యాల వల్ల బాగా నష్టపోయిన రోడ్లను బాగుపరచడం కోసం మనకున్నటువంటి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద, రాష్ట్ర ప్రభుత్వ రిసోర్సెస్‌తో మనకు ఉన్నటువంటి ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎక్కువ మందికి సర్వ్ చేయాలనే ఎకనామిక్ ప్రిన్సిపుల్‌ని ఫాలో చేసినప్పటికీ, వైపరీత్యాల వల్ల ప్రజలు నష్టపోయారు. ఈ కుగ్రామాలలో, చిన్న గ్రామాలలో ఉండేటువంటి వారని ప్రత్యేకంగా ఆలోచించి ఈ కార్యక్రమాన్ని పొందుపరచడం జరిగింది. ఈ విధంగా నేను ఇటీవల అధికారులతో మాట్లాడాను. ఒక వైపు వరల్డ్ బ్యాంకు అధికారులు వచ్చారు. అంతర్జాతీయ సంస్థల వారు కూడా వస్తుంటారు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అనే అంశం పై అదే విధంగా మిటిగేషన్ ప్రాజెక్టుల పై చాలా శ్రద్ధ చూపుతూ ముందుకు వస్తున్నారు. విస్తృత స్థాయిలో మనకు కావలసిన మిటిగేషన్ ప్రాజెక్టులను అన్నింటినీ కూడా అంచనా వేస్తూ, వాటికి కావలసిన వనరులను సమకూర్చడంలో మనకు ఇబ్బందులు ఉండవు. అంతర్జాతీయ సంస్థలు, కేంద్రప్రభుత్వం ముందుకు వస్తాయనే విశ్వాసం నాకు ఉంది. ఆ రకంగా ఈ కార్యక్రమాలను అమలుజరపడానికి కేవలం తక్షణ, రక్షణ సహాయ కార్యక్రమాల పైనే కాకుండా దీర్ఘకాలిక అవసరాల పట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని మీ ద్వారా రెవెన్యూ మంత్రి గారిని, గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం. మన రాష్ట్రంలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు గురించి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ద్వారా ప్రధాన మంత్రి గారికి లెటర్ రాయించాను. బీహార్ తోబాటు మన రాష్ట్రంలో కూడా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వం శాంక్షన్ ఇచ్చింది. యాభై ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఇంకా ఇరవై అయిదు ఎకరాలు కలిపి ఇస్తే 75 ఎకరాలతో గుంటూరు సమీపంలోని మంగళగిరి వద్ద దీనిని ఏర్పాటు చేయడం జరుగుతోంది. మార్చి లోపల వెయ్యి మందిని, అన్ని విధాలా ట్రైనింగ్ పొందిన వారిని అక్కడ ఎస్టాబ్లిష్ చేసుకుంటే ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోడానికి ఉపయోగపడుతుంది. మన రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేకంగా నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ బెటాలియన్ ఫోర్స్‌ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీని ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే ఏర్పాటు చేసాయి. కేంద్రంలోని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్‌లో దానిని పొందుపరచడం జరిగింది. పూర్తి స్థాయిలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీస్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన జిల్లాలలోకూడా ఉంది. జిల్లా కలెక్టర్‌తోబాటు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వ్యక్తిని కో ఛైర్మన్‌గా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. వీటిని తొందరలో ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫోర్స్ ని ఏర్పాటు చేసుకునే విషయాన్ని యాక్ట్‌లో పొందుపరచడం జరిగింది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ తరపున అన్ని విధాలా సహకరిస్తాము. ట్రైనింగ్, కమ్యూనిటీ బేస్ట్ డజాస్టర్ రెస్పాన్స్‌ను ప్రధాన అంశాలుగా తీసుకొని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ.2.30

ఇంకొక విషయం ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి ఇచ్చే రెప్రజెంటేషన్స్ ఏవైతే ఉంటాయో వాటిని అక్కడున్న ఇంటర్-మినిస్టీరియల్ గ్రూప్ పరిశీలిస్తుంది. ఆ ఇంటర్-మినిస్టీరియల్ గ్రూపులో వైస్-ఛైర్మన్ హోదాలో నేను కూడా ఇన్వైటీగా ఉంటాను. రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలు పరిరక్షించడానికి, ఇంకా ఎక్కువగా రాష్ట్రానికి వనరులు అందేటట్లుగా కృషి చేస్తానని మనవిచేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: Now, the House is adjourned to meet tomorrow at 9-00 A.M**.**

(**The House then adjourned at 2.31 P.M. to meet again at 9.00 A.M. on Thursday, the 16th December, 2010)**